

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

శుక్రవారం 21 ఏప్రిల్ 2023

గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి ఆర్ఎంపీ మృతి

నవతెలంగాణ-గణపురం



గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో మండలంలోని బుద్ధారం గ్రామానికి చెందిన ఆర్ఎంపి ఎండి కమలుద్దీన్ (52) మృతిచెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. బుధవారం కమలుద్దీన్ తన ద్విచక్ర వాహనంపై గణపురం వైపు వెళుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది. తీవ్ర గాయాలైన కమరుద్దీన్ ను స్థానికులు గుర్తించి ఆయనను ఎంజిఎం ఆస్పత్రికి తరలించారు. అప్పటికే స్పృహ కోల్పోయిన కమలుద్దీన్ తలకు తీవ్రమైన గాయం కావడంతో చికిత్స పొందుతూ ఎంజీఎం ఆసుపత్రిలో గురువారం మృతిచెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అభినవ్ తెలిపారు.

ఆర్ఎంపీల పరామర్శ

బుద్ధారం గ్రామానికి చెందిన ఆర్ఎంపి కమలుద్దీన్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా విషయం తెలుసుకున్న ఆర్ఎంపీలు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ జిల్లా అధ్యక్షుడు చాగర్తి లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షుడు కూతురు రమణ, ప్రధాన కార్యదర్శి రాములు, కర్రు రఘుపతి, దౌడు రమేష్, ధనంజయ. శశిధర్. సంధ్య. నగేష్. శ్రీధర్. అన్వర్. సంతోష్ కుమార్, శంకర్, శివ, అంజి. సాంబశివుడు, విద్యాసాగర్ శ్రీనివాస్, తదితరులు పరామర్శించారు

కేటీకే-6 లో చోరీ...

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఏరియా కేటికే- 6 వ గనిలో మంగళవారం సెకండ్ షిఫ్ట్ లో చోరీ జరిగింది. కార్మికులు విధులకు హాజరయ్యే క్రమంలో తమ విలువైన వస్తువులు సెల్ ఫోన్లు, నగదును వారికి కేటాయించిన షెడ్లలో ఎటువంటి భద్రత లేని చెక్క పెట్టెలలో పెట్టుకోవడం పరిపాటి. ఆ క్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి సమయంలో కార్మికులకు సంబంధించిన 10-15 విలువైన సెల్ ఫోన్లు, నగదు చోరీకి గురైనట్లు పలువురు కార్మికులు నవతెలంగాణకు తెలిప విచారం వ్యక్తం చేశారు. సింగరేణి అధికారులు హెల్మెట్లపై పెట్టిన శ్రద్ధ కార్మికులకు సంబంధించిన వస్తువులు భద్రపరచుకొనే లాకర్స్ పై పెట్టకపోవడం శోచనీయమని, గనులపై రక్షణ కొరవడిందని పలువురు కార్మికులు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యమే చోరీలకు కారణంగా కార్మికులు భావిస్తున్నారు. ఇకనైనా అధికారులు దృష్టి సారించి చోరీలు అరికట్టాలని, లాకర్స్ ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నారు.



రైతుల రుణాలను మాఫీ చేయాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గఫూర్

నవతెలంగాణ - ములుగు

రైతుల రుణాలను వెంటనే మాఫీ చెయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గఫూర్ డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కమిటీ సమావేశం ములుగు జిల్లా కేంద్రంలో ప్రజాసంఘాల కార్యాలయంలో గురువారం నిర్వహించారు. గఫూర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందాయని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంభిస్తూ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. ఎరువులపై సబ్సిడీ లను ఎత్తివేయడం, విద్యుత్ సవరణ బిల్లును తీసుకురావడం ఢిల్లీ రైతాంగ పోరాటంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు పరచకపోవడం, వ్యవసాయ రంగం పైన దేశ రైతుల పైన ఏ మాత్రం చిత్తశుద్ధి లేదనిఅన్నారు. రైతులకు సరైన గిట్టుబాటు ధరలు రాక ఆందోళన చెందుతున్నారని అన్నారు. కరోనా సంక్షోభ కాలంలో లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్ల రుణాలను రద్దు చేసిన మోడీ ప్రభుత్వం పైసా కూడా రైతులకు ఇవ్వకుండా రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని ఉపన్యాసాలకే పరిమితమయ్యారన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల ముందు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి నేటికీ అమలు కాలేదని, రుణాలు కట్టనిదే కొత్త రుణాలు ఇచ్చేది లేదని బ్యాంకులు మొండికేశాయని అన్నారు. గత్యంతరం లేక అధిక వడ్డీలతో ప్రైవేటు అప్పులతో మోయలేని భారాన్ని రైతులు భరిస్తున్నారన్నారు. ధరణితో భూ సమస్య మొత్తం పరిష్కారం అయితదని రైతులకు భూ సమస్య రాదని చెప్పిన కేసీఆర్ ప్రభుత్వం ధరణితో కొత్త సమస్యలు వచ్చాయని, రైతులకు ఇంకా భూమి హక్కు పత్రాలు రాక అమ్ముకుందామంటే ఎవరు కొనుగోలు చేయక అనేక ఇబ్బందులు పడుతున్న రైతులను పట్టించుకోవడం లేదన్నారు.పోడు భూములకు పట్టాలిస్తానని ఇప్పటివరకు ఇవ్వలేదని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం రైతులందరూ కలిసి కట్టుగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సామ చంద్రారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు, గుండు రామస్వామి, కంపెల్లి సురేష్, వర్కాపురం సారయ్య, తదితరులు పాల్గొన్నారు.



హమాలీ కూలి రేట్లు పెంచాలి : సీఐటీయూ

నవతెలంగాణ - ములుగు

ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు అయినా ఐకేపీ, పిఏసిఎస్, జీసిసి కేంద్రాల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికుల కూలి రేట్లు పెంచాలని, తాడు కట్టు మాములు ఇవ్వాలని సీఐటీయూ ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం అదనపు కలెక్టర్ వైవి గణేష్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పని చేస్తున్న హమాలీ కూలి రేట్లు రెండు సంవత్సరాల క్రితం డిఆర్ఓ సమక్షంలో అగ్రిమెంట్ జరిగిందన్నారు. ఏప్రిల్ 19 2023 తో ఆ అగ్రిమెంట్ కాల పరిమితి ముగిసిందని తక్షణమే జీవో 396 ప్రకారం జిల్లా అడిషనల్ కలెక్టర్ చైర్మన్‌గా ఉన్న అడ్వైజర్ కమిటీ హమాలీ కార్మికులతో జాయింట్ సమావేశం జరిపి కూలి రేట్లు పెంచాలన్నారు. ఇప్పటి వరకు లారీ లోడ్ చేసినాక తాడు కట్టు మాములు ఇవ్వకుండా లారీ యజమానులు శ్రమ దోపిడీ చేస్తున్నారన్నారు. బస్తాకు 3 రూపాయలు తాడు కట్టు మాములు ఇవ్వాలని అన్నారు. హమాలీ కార్మికులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తాగు నీరుతోపాటు ఇతర కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. పని చేస్తున్నప్పుడు ప్రమాదం జరిగితే కార్మికుల ను ఎవరు పట్టించు కోవడం లేదని అన్నారు. ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు బొమ్మ రవీందర్, ఉరపెద్ది స్వామి, బైరబోయిన విష్ణు, రంజిత్, సతీష్, చింపెల్లి నర్సయ్య ఇంజపెల్లి అనిల్, రాజయ్య, ప్రశాంత్, పిట్టల సాంబయ్య, ఎట్టి రామ్మూర్తి, శేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ తాసిల్దార్‌గా మాధవి

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ తాసిల్దార్‌గా పాలకుర్తి మాధవి గురువారం తాసిల్దార్ కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన శంకర్‌ను కలెక్టరేట్ కు బదిలీ చేశారు. మహా ముత్తారం తాసిల్దార్‌గా పనిచేస్తున్న మాధవిని మహదేవపూర్ బదిలీ చేశారు. అతికొద్ది కాలంలోనే తాసిల్దార్ బదిలీ కావడం రాజకీయ కారణాలని పలువురు చర్చించుకుంటున్నారు.

లారీలతో పరేషాన్....

- అసలే అంగడి.. జనాలతో రద్దీ...
- భారీ వాహనాలతో పబ్లిక్ పరేషాన్
- మద్యం మత్తులో వాహనాలు నడిపి యాక్సిడెంట్ చేస్తున్న లారీ డ్రైవర్లు
- లారీలపై నిఘా కరువు





నవతెలంగాణ- కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం నిత్యం లారీలతో భారీ వాహనాలతో రద్దీగా ఉండే ప్రాంతం. గురువారం సుభాష్ కాలనీ ఏరియాలో జరిగే అంగడి కారణంగా అంబేద్కర్ సెంటర్ నుండి జంగేడు వెళ్లే రహదారి వాహనదారులతో, పాదచారులతో, సింగరేణి బొగ్గు తరలించే లారీలతో కిటకిటలాడుతుంది. పైగా రోడ్డు కిరువైపులా వ్యాపారులతో, వాహనాల పార్కింగ్‌తో రోడ్డు ఇరుకుగా మారుతోంది. కూరగాయలు కొనడానికి వచ్చే వారితో బహు రద్దీగా మారుతుంది. సాధారణంగానే భారీ వాహనాలు తిరుగుతుండడంతో సుభాష్ కాలనీవాసులు, రోడ్లపై తిరిగే వాహనదారులు దుమ్ము, ధూళితో పాటు లారీల స్పీడుకు బెంబేలెత్తుతున్నారు. తాజాగా గురువారం జరిగిన యాక్సిడెంట్ ఘటన దీనికి నిలువెత్తు నిదర్శనం. గురువారం అంగడి కావడంతో రోడ్డు వ్యాపారులతో, కొనుగోలుదారులతో, వాహనాలతో రద్దీగా ఉన్న సమయంలో లారీ డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడుపుతూ రోడ్డు పక్కన గల ఆటోను ఢీ కొట్టి పలువురిని గాయపరిచింది. లారీ రోడ్డు మీదనే నిలిచిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. లారీ డ్రైవర్ చంద్రశేఖర్ మత్తులో జోగుతూ వాహనం నడపడమే కాక ఇష్టారీతిన వ్యవహరించిన తీరు పలువురిని విస్మయపరిచింది. హుటాహుటిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని లారీ డ్రైవర్ ని అదుపులోకి తీసుకొని లారీని, డ్రైవర్ ను స్టేషన్ కు తరలించారు. లారీలను సుభాష్ కాలనీ మీదుగా కాకుండా ఇతర మార్గాలలో నడిపించే విధంగా సింగరేణి అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని ప్రజల ప్రాణాలు కాపాడాలని స్థానికులు కోరుకుంటున్నారు.

పేదల కష్టాలు తెలిసిన నాయకుడు సీఎం కేసీఆర్

- మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-మహబూబాద్



పేదల కష్టం తెలిసిన నాయకుడు సీఎం కేసీఆర్ అని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గురువారం మహబూబాబాద్‌లో ఆర్తి గార్డెన్స్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి సత్యవతి మాట్లాడారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని అన్నారు. సొంత జాగా ఉన్న ప్రతి పేదవాడికి ఇంటి నిర్మాణం కోసం సీఎం కేసీఆర్ త్వరలో రూ.3,00,000 కేటాయించనున్నట్లు తెలిపారు. మనుకోటను నలువైపులా అభివృద్ధి చేసుకున్నాం అని, ఇంకో పార్టీ పోటీ చేయాలంటే భయపడే విధంగా ఉండాలని అన్నారు. ఈ ప్రాంతంలో ఇతర పార్టీలకు డిపాజిట్ దక్కే అవకాశం లేదు అని అన్నారు. జిల్లా పరిధిలోని ఒక్కోగురుకులం అభివృద్ధికి రూ.5 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త పైన ఉందని అన్నారు. 75 ఏండ్లలో జరుగని అభివృద్ధి తొమ్మిదేండ్లలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు సీఎం ప్రవేశపెట్టారని తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు యావత్ దేవానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పాదయాత్రల పేరుతో గ్రామాలు తిరిగినా ప్రయోజనం లేదన్నారు. గిరిజన రిజర్వేషన్ 6 నుండి 10శాతం పెంచిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా చేసి, ఒక్కో నూతన గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షల చొప్పున ఇచ్చారు అని అన్నారు. ఇవన్నీ బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పేద ల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలు అమలు చేస్తున్న కేసీఆర్‌కు ప్రతి ఒక్కరు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, ఎమ్మెల్యే శంకర్ నాయక్, ఎంపీ కవిత, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఫరీద్, స్థానిక కౌన్సిలర్లు, మార్నేని వెంకన్న, రఘు, కిరణ్ పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతిక రంజాన్...

- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-రేగొండ



మత సామరస్యానికి ప్రతిక రంజాన్ పర్వదినం అని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మజీద్ వద్ద మండల ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే గండ్ర హాజరై ముస్లింసోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని బట్టలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ పర్వదినం సందర్భంగా 30 రోజులుగా కఠోర ఉపవాస దీక్షలు ప్రత్యేక ప్రార్థనలు చేసిరంజాన్ పర్వదినాన్ని జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మతాలకు సమానత్వం కల్పిస్తున్నారని అన్నారు. ప్రతి మజీద్ ఇమామ్ లకు గౌరవ వేతనం కింద ప్రతి నెలకు పదివేల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి రవి జెడ్పిటిసి విజయముత్యం రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ మహేందర్ జిల్లా సర్పంచ్ నిషిద్ధారెడ్డి, ఎంపీటీసీ సుమలత, బీఆర్ఎస్ రేగొండ గోరుకొత్తపల్లి మండల అధ్యక్షులు రాజేందర్ సంతోష్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రహీం. మండల కో ఆప్షన్ సభ్యులు రియాజ్ పాషా, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు బిక్షపతి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాపిరెడ్డి, నాయకులు ఉమేష్ గౌడ్ మైస బిక్షపతి, మజీద్ సదర్, ఎండి అక్బర్ పాషా, కమిటీ సభ్యులు రహీం పాషా, ఉమర్ తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్
- వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో సంతకాల సేకరణ

నవతెలంగాణ-హనుమకొండ



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులందరికీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమకొండ పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టిడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో గురువారం హనుమకొండ జిల్లా అధ్యక్షులు టీవీ.రాజుగౌడ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దయాసాగర్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో చాలామంది జర్నలిస్టులు ఇండ్లు లేక, అద్దె భవనాల్లో ఉంటూ కాలం వెల్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వాలని పెండింగ్‌లో ఉన్న అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల రక్షణకై ప్రత్యేక చట్టం తీసుకురావాలన్నారు. జర్నలిస్టుల ఇంటి స్థలాల కోసం రాబోయే రోజుల్లో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. హనుమకొండ జిల్లా అధ్యక్షుడు టివి.రాజుగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ సూచన మేరకు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కోసం దశలవారిగా ఉద్యమ కార్యచరణ రూపొందించామని ఈనెల 25,26 తేదీల్లో నియోజకవర్గాల వారీగా మంత్రులకు, ఎమ్మెల్యేలకు వినతిపత్రం ఇవ్వాలని మే 2,3 తేదీల్లో రిలే నిరాహారదీక్షలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్, 'నవతెలంగాణ' మేనేజర్ దేవేందర్ రావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు అశోక్, ఉపాధ్యక్షులు సురేందర్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, కోశాధికారి తిలక్‌బాబు, ఈసీ మెంబర్ మంద రాజేష్, వెంకటేష్, రాజేందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



పండుగలా బీఆర్ఎస్

జెండావిష్కరణ జరగాలి

- జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్

నవతెలంగాణ - ములుగు

పండుగ వాతావరణంలో నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ జరుగాలని ములుగు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలో ఆయన నియోజక వర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, ఇంచార్జీలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులతో విడి విడిగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ మేరకు పార్టీ పటిష్టతకు సంబంధించి ఈ నెల 25 న ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించబడిన ప్రతినిధుల సభకు సంబంధించి చర్చించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25 న జెండా పండుగ సందర్భంగా గ్రామంలో ఆయన గ్రామ శాఖ అధ్యక్షుడు విధుగా పార్టీ జెండా ఎగురవేయాలని, ఆ రోజు జరిగే ప్రతినిధుల సభకు ఆయా మండలాల ఇంచార్జీలు, మండల అధ్యక్షులతో స్థానిక పార్టీ శ్రేణులు సమన్వయం చేసుకుని జిల్లా కేంద్రంలో లీలా గార్డెన్ లో జరిగే ఈ సభకు 11 గంటలకు ఖచ్చితంగా హాజరు కావాలని అన్నారు. గ్రామాల్లో జెండా పండుగ ఉద్దేశ్యం ప్రతి కార్యకర్తకు పార్టీ శ్రేణులు తెలియచెప్పాలని అన్నారు. త్వరలో నామినెటెడ్ పదవులు భర్తీ చేయడం జరుగుతుందని, పదవులలో ముఖ్యంగా రాష్ట్ర స్థాయి డైరెక్టర్లు, ములుగు మార్కెట్ కమిటీ , గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వంటివి అత్యధిక సంఖ్యలో ములుగు జిల్లాకు అందనున్నాయని అన్నారు. మండలాల వారిగా మొదటి నుండి పార్టీలో పనిచేసే కార్యకర్తలను గుర్తించి వారి జాబితాను మండల పార్టీలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి , గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్, ఓడిసిఎంఎస్ వైస్ చైర్మన్ దేసి డి శ్రీనివాస్ రెడ్డి, రైతు బందు సమితి జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య,బిఆర్ఎస్ ములుగు పట్టణం అద్యక్షులు చెన్న.విజయ్ ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు విజయ్ రాం నాయక్,జిల్లా నాయకులు,మల్క రమేష్ తాహేర్ పాషా,సురేందర్, మల్లారెడ్డి, కోగిల మహేష్, రామిడి రాజేందర్, ఖాజా పాషా, ముదతనపెల్లి.మోహన్, పిన్నింటి మధుసుధన్ రెడ్డి, మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్, రమణారెడ్డి, సాయి కుమార్ , సునీల్ కుమార్, దుబ్బుల సమ్మయ్య, కుడుముల లక్ష్మీ నారాయణ, వేణు యాదవ్, ఎంపిపి, జడ్పీటిసిలు , తదితరులు పాల్గొన్నారు.



కేటీపీపీలో జాతీయ అగ్ని మాపక దినోత్సవం

నవతెలంగాణ-గణపురం

కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో గురువారం జాతీయ అగ్నిమాపక దినోత్సవ చివరి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ ఇంజనీర్ సిద్దయ్య హాజరై మాట్లాడారు. అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా ప్రమాదం సంభవిస్తే వాటిని ఎదుర్కోవాలన్నారు .ఈ వేడుకలు 14 నుండి 20వ తేదీ వరకు జరిగినట్లు ఆయన తెలిపారు. ఒక్కొక్క అగ్నిమాపక పరికరాలు ఏ విధంగా పనిచేస్తాయో అధికారులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజు. ఇంజనీరింగ్ అధికారులు మురళీమోహన్. రామకష్ణ.. తదితరులు పాల్గొన్నారు.

'సొసైటీ సభ్యుల హస్తం లేదు'

- గిరిజన మహిళా సొసైటీ సభ్యులు

నవతెలంగాణ-వాజేడు

మా భూమి పత్రిక లో ప్రచురించిన కొరకల్ ఇసుక ర్యాంపు లో భారీ అక్రమాలు,అనే కథనం లో గిరిజన మహిళా సొసైటీ హస్తం ఉన్నట్లు రాసిన కథనం లో ముమ్మాటికీ వాస్తవం లేదని,కొంత మంది కావాలనే తమ పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని గిరిజన మహిళా సొసైటీ సభ్యులు అన్నారు. చింతూరు గ్రామ పంచాయతీ లో గురువారం ఏర్పాటు చేసిన గిరిజన మహిళా సొసైటీ సభ్యులు అత్యవసర సమావేశం లో వారు తెలిపారు. కొరకల్ ఇసుక ర్యాంప్ వద్ద మహిళా సొసైటీ సభ్యుల చేత ర్యాంప్ వద్దకు పరిశీలనకు వెళ్లే వారిపై విలేకర్లని అడ్డుపడుతూ అక్రమ కేసులు పెడతామని బెదిరిస్తున్నట్లు తెలిపారు. లారీలలో అదనపు బకెట్లలో తమ హస్తం ఉందని కొంతమంది తప్పుడు సమాచారాన్ని చేరవేస్తూ బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. టిఎస్ ఎండిసి, సొసైటీ వారు బాధ్యత యుతంగా పని చేస్తున్నారని తెలిపారు. మా పై ఆరో పణలు చేసేవారు పునరాలోసించుకోవాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో నిజానిజాలు తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సరోజని, కిషోర్, ప్రసాద్,ముత్తయ్య, నాగేశ్వరావు, మోహన్ రావు, మాణిక్యం, నర్సింహా రావు పాల్గొన్నారు.

భూపాలపల్లి మున్సిపాలిటీ అంతా అవినీతిమయం : గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి



భూపాలపల్లి మున్సిపాలిటీ మొత్తం కూడా అవినీతిమయంగా మారిందని టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణ రావు ఆరోపించారు. గురు వారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో మొత్తం అవినీతిమయం అయిందని, అధికార పార్టీకి చెందిన 20 మంది కౌన్సిలర్లు మున్సిపల్ ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్ లపై అవిశ్వాస తీర్మానం పెట్టడమే నిదర్శనమని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి అభివద్ధి పనులు జరిగినా, మొత్తం కూడా చైర్మన్ వెంకట రాణి, వైస్ చైర్మన్ హరిబాబు ల దక్కేలా చూస్తు న్నారని, ప్రోటోకాల్ పాటించడం లేదని 20 మంది బిఆర్ ఎస్ కౌన్సిలర్లు ఆరోపించినట్లు గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్ళ కేటాయింపులో కౌన్సిలర్ల తీర్మానం లేకుండానే చైర్మన్ వెంకటరాణి, వైస్ చై ర్మన్‌లకు, వారి అనుచరులకే కేటాయింపులు చేయ డం సిగ్గు చేటన్నారు. మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడు తుందని గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, ముఖ్య నాయకులు అంబాల శ్రీనివాస్, గణపురం వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, నాయకులు పిప్పాల రాజేందర్, నాను, రవి, శ్రీనివాస్, రంజిత్, రజినీకాంత్, విజయ్, పథ్వీ, వెంకన్న, అనిల్, సాగర్, బాపురావు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే ముస్లింల అభివద్ధి



టేకుమట్ల : కాంగ్రెస్‌తోటే రాష్ట్రంలోని ముస్లింల అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనా రాయణరావు అన్నారు. గురువారం మండలంలోని ముస్లిం సోదరులందరికీ మండల కేంద్రంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. సత్యనారాయణ రావు హాజరై ముందుగా ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు. అనంతరం స్థానిక మసీదులో ముస్లిం సోదరులతో నమాజ్ ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం ఓట్లతో గద్దెనెక్కిన బీఆర్ఎస్ 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని చెప్పి ముస్లిం మైనార్టీలను మోసం చేయడం జరిగిందన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వ మేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మైనార్టీ కార్పొరేషన్ ద్వారా నిరుపేద ముస్లిం లందరికీ రుణాలను అందించి ఆర్థికంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామన్నారు. కొందరు మతాల పేరుతో రాజకీయం చేస్తున్నారని అన్ని మతాలు చెప్పేది ఒకటేనని మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వై నాల రవీందర్, ఎండి అన్వర్, యశ్వంత్, సంపత్,దయాకర్, రమేష్ దాసరపు సదానందం, ఆడెపు సంపత్, ముస్లిం సోదరులు ఎస్కే గని, సర్వర్, రఫీ,రంజాన్, మదర్ సాబ్, షరీఫుద్దీన్,రహీం పాషా. కాంగ్రెస్ పార్టీ నాయకులు, అన్ని గ్రామాల ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు .





మొబైల్ ఫోన్ రికవరీ... బాధితులకు అప్పగింత

• జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

నవతెలంగాణ - ములుగు

పడిపోయిన లేదా దొంగలించబడిన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సీఈఐఆర్ వెబ్ సైట్ లో సంబంధిత వివరాలను నమోదు చేస్తే దొంగిలించబడిన, పోగొట్టుకున్న చరవాణి సమాచారం కనుక్కునే ఆస్కారం ఉందని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం పేర్కొన్నారు. ములుగు జిల్లాలోని వాజేడు మండలం పెద్ద గంగారం గ్రామం నకు చెందిన గూడవు పద్మ తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నానని గ్రహించి పేరూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా స్పందించిన పోలీసులు 24 గంటలు గడవకముందే మొబైల్ ఫోన్ జాడ కనుక్కొని భాదితులకు ఎస్పీ కార్యాలయంలో ఓఎస్డి అశోక్‌కుమార్ చేతుల మీదగా గురువారం అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ ఏటూరునాగారం సిరిశెట్టి సంకీర్త్, సిఐ శివప్రసాద్,ఎస్బిసిఐ శ్రీనివాస్,ఎస్ఐ పేరూరు హరీష్, ఐటీ కోర్ టీం రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని బొమ్మపూర్ గ్రామంలో గురువారం షీటీం ఆధ్వర్యంలో 'విద్యార్థులు,మహిళల అప్రమత్తత, సైబర్ క్రైమ్' అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షీ టీమ్ ఇన్చార్జి ఎస్ఐ శ్రీలత, సర్పంచ్ పద్మా రవీందర్ రెడ్డి సభ్యులు దేవేంద్ర సజిద్ నరేశ్, సర్పంచ్ ఇర్ఫన్ పాల్గొని మాట్లా డారు. మహిళల భద్రతా దృష్ట్యా ఆపదలో ఉన్నవారు 8712658162లో సమాచాచం ఇవ్వాలన్నారు. సైబర్‌నేరాల బారీన పడితే వెంటనే 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. బొమ్మపూర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

• ఎస్సైశ్రీకాంత్ రెడ్డి

నవతెలంగాణ-రేగొండ

ప్రతీ విద్యార్థి చిన్ననాటి నుండే కష్ట పడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని రేగొండ ఎస్సై ననిగంటి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారంరేగొండ మండలములోని రామన్న గూడెం తండా పాఠశాలలోని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,కంపాక్సు, పెన్నులు, అల్పాహారం అందించారు .అనంతరం ఎస్సై శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ కలలను సాకారం చేసుకోవాలని అన్నారు. ప్రాథమిక స్థాయి నుండే క్రమశిక్షణ,మంచి నడవడిక ను అలవాటు చేసుకొని ఉన్నత పౌరులుగా ఎదగాలని తెలిపారు. తండా పిల్లలు మట్టి లో మాణిక్యాలు అన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో కూడా రామన్న గూడెం తండా పాఠశాలకు తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామిడి సతీష్ రెడ్డి,సర్పంచ్ టీక్య నాయక్, ఉపాధ్యాయులు కుసుమ వెంకటేశ్వర్లు అంగన్వాడీ టీచర్ సరస్వతి, ప్రవీణ్, లక్ష్మి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఔదార్యం

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్ర శివారు క్రోసూరుపల్లికి చెందిన గాజ శైలజ భర్త సాంబయ్య ఇటీవల అనారోగ్య కారణంతో మృతిచెందాడు. శైలజ కుటుంబ సభ్యులను 1990-91 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు పరమార్శించి రూ.35 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నాగేశ్వరరావు, డాక్టర్ నవీన్, పిట్టల రవీందర్, సుబ్బారావు, సాదా నందకుమార్, ఆకుల రవీందర్, సామల రమేష్, కొండ్ర రమేష్, క్యాతం మార్కండేయ, గడ్డి రాజ్ కుమార్, అల్వాల సాంబయ్య, రేణిగుంట్ల మల్లయ్య, భగవతా చారి, నూక అశోక్, వకుల, శ్రీరాములు, అనగాని రవీందర్, గంగాధరి సదయ్య పాల్గొన్నారు.


గంజాయి నేరస్తులకు కౌన్సిలింగ్

నవతెలంగాణ-గణపురం

గంజాయి నేరస్తులకు గురువారం ఎస్సై అభినవ్ కౌన్సిలింగ్ ఇచ్చారు. స్థానిక పోలీస్ స్టేషన్ కు పిలిపించి పాత ఎన్‌డిపిఎస్ నేరస్తులతో మాట్లాడారు. గంజాయి తాగినా, అమ్మినా చట్ట రిత్యా చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి మోజులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. మంచి పనులు చేసుకుంటూ కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో గడపాలన్నారు.

ఇంటింటికి ఫీవర్ సర్వే

నవతెలంగాణ-మంగపేట



మండలం లోని బ్రాహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాళ్ళగూడెం గిరిజన గ్రామంలో డాక్టర్ కారం నిఖిల్ గురువారం ఇంటి ఇంటి ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా జ్వర పీడితులకు ఉచితంగా మందులు పంపిణీ చేసీ రక్త పూతలు సేకరించి కాచి వడబోసిన నీరు తాగాలని దోమలు వృద్ధి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఆవాసాల సమీపంలో నీటి నిల్వలు, మురిగు నీటి గుంతలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ, ఏఎన్ఎం సీతరామమ్మ, ఆశలు రాణి, నాగమణి పాల్గొన్నారు.

భద్రాచలం ఎమ్మెల్యే వీరయ్య పరామర్శ

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని కొత్తూరు మొట్లగూడెం(బొమ్మాయిగూడెం) కు చెందిన వట్టం పుల్లయ్య అనే రిటైర్డు ఉపాద్యాయుడు మృతి చెందగా గురువారం ఆయన అంత్యక్రియలకు మండలంలోని తొండ్యాల లక్ష్మీపురం నివాసీ భద్రాచలం కాంగ్రెస్ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, గిరిజన ఉపాద్యాయ సంఘం రాష్ట్ర అద్యక్షుడు పొదెం కృష్ణ ప్రసాద్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పుల్లయ్య బార్యను కుటుంబ సభ్యులను పరామర్శించిన వీరయ్య ఉపాద్యాయుని మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్ : ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు



మత సామరస్యానికి ప్రతికా రంజాన్ పండుగని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని లీల గార్డెన్‌లో ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే సీతక్క గురువారం పాల్గొన్నారు. అధికారులతో పాటు ముస్లిం సోదరులు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి, నల్లెల భరత్ కుమార్,పట్టణ అధ్యక్షులు వంగ రవి యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి ముశిన పెల్లి కుమార్ గౌడ్,మాజీ సహకార సంఘం చైర్మన్ కునూరి అశోక్ గౌడ్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షకీల్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నునేటి శ్యామ్, మండల ఉపాధ్యక్షులు ఆర్షం రఘు, శ్రీను, గణేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ములుగు నియోజకవర్గ కో-ఆర్డినేటర్‌గా గొల్లపెల్లి రాజేందర్ గౌడ్

• మండల అనుబంధ సంఘాల నియామకం

నవతెలంగాణ - ములుగు

కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ కో ఆర్డినేటర్‌గా ములుగు పట్టణానికి చెందిన గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్ ను గురువారం ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క నియమించి నియామక పత్రాన్ని అందించారు. అదేవిధంగా తాడ్వాయి కాంగ్రెస్ పార్టీ మండల గౌరవ అధ్యక్షులుగా జాలపూ అనంత రెడ్డి, అధ్యక్షులుగా బొల్లు దేవేందర్‌ను, మంగపేట మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులుగా చెట్టు పెల్లి వెంకటేశ్వర్లును నియమించారు. మంగపేట మహిళా కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులుగా పొలబోయిన సజన, ఏటూరు నాగారం బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రేగ కల్యాణి,మంగపేట మండల మహిళా అధ్యక్షురాలుగా శానం నిర్మల, తాడ్వాయి మండల మహిళా అధ్యక్షురాలు గా కొర్ని బెల్లి నాగమణి, గోవిందారావు పేట మండల మహిళా అధ్యక్షురాలుగా మాద్దాల నాగమణి, ములుగు మండల మహిళా అధ్యక్షురాలు గా గోల్కొండ శైలజ,జిల్లా ప్రధాన కార్యదర్శి గా పడిగే పార్వతిలను నియమించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు అనుబంధ సంఘాల జిల్లా, మండల అధ్యక్షులు, మండల అధ్యక్షులు వర్కింగ్ కమిటీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







తాడ్వాయి మండల అధ్యక్షునిగా బొల్లు దేవేందర్

నవతెలంగాణ- తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన బొల్లు దేవేందర్ మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన గతంలో సుమారు 15 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. వీరి భార్య కూడా కాంగ్రెస్ పార్టీ నుండి జడ్పిటిసిగా ఎన్నికయ్యారు. వీరిది మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ కుటుంబం. బొల్లు దేవేందర్ సేవలు కాంగ్రెస్ పార్టీలో ప్రశంసనీయం. దీన్ని గుర్తించి ఎమ్మెల్యే సీతక్క దేవేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఎన్నిక చేసినందుకు జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ప్రజా ప్రతినిధులకు దేవేందర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసు కెళ్లి, నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతానని, కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా కృషి చేస్తానని అన్నారు. కిసాన్



సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్, మాజీ మండల అధ్యక్షులు జాలపు అనంతరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, తాడ్వాయి సర్పంచ్ లు సునీల్ దొర, రేగ కళ్యాణి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, డైరెక్టర్లు మల్లన్న, రమేష్, సిద్ది రెడ్డి, సూర్యనారాయణ, అర్రెం లచ్చు పటేల్, గుమ్మడి సోమయ్య, నాయకులు కోడి సతీష్, ముజఫర్, బెజ్జూర్ శ్రీనివాస్, వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ ఒత్తిళ్లతో తహసీల్దార్‌ను ట్రాన్స్‌ఫర్ చేశారు

నవతెలంగాణ -మహాముత్తారం



మారుమూల మండలమైన మహాముత్తారం మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే తహసీల్దార్ మాదవిని రాజకీయ ఒత్తిళ్లతో ట్రాన్స్‌ఫర్ చేసారని ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు. గురువారం మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజాసంఘాల నాయకుడు పీక కిరణ్ మాట్లాడారు. తహసీల్దార్ మాదవిని యధావిధిగా కొనసాగిచాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తున్న తాసిల్దారును బదిలీ చేయడం తీరని అన్యాయం అన్నారు. తాను తాసిల్దారుగా ఛార్జి తీసుకున్నప్పటి నుండి అక్రమంగా పట్టాలు చేయించుకున్న వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకుని పేద ప్రజలఉ న్యాయం చేసేందుకు పాటుపడినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే తహసీల్దార్‌ను ట్రాన్స్‌ఫర్ చేశారని, తక్షణమే ట్రాన్సుర్ నిలిపి వేయాలని విజ్ఞప్తి చేశారు. లేదంటే కలెక్టరేట్ ను ముట్టడిస్తామన్నారు. ఈ కార్యకమంలో అక్కల బాపు, కుమారస్వామి, శంకర్ దయ్యం, పోచయ్య పాల్గొన్నారు.

పార్టీ అభివద్ధికి అహర్నిశలు కృషి చేస్తా : నాగమణి

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిపై అహర్నిశలు కషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ నూతన మండల మహిళా అధ్యక్షురాలు మద్దాల నాగమణి అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ నూతన మండల మహిళా అధ్యక్షురాలిగా నియామక పత్రాన్ని ఎమ్మెల్యే సీతక్క నుండి అందుకున్నారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు. మండల బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే దనసరి సీతక్క, జిల్లా మహిళ అధ్యక్షురాలు కొమరం ధనలక్ష్మి, టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ పటేల్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

డబుల్ బెడ్ రూమ్ క్వార్టర్లు సింగరేణి కార్మికులకే కేటాయించాలని నిరసన

నవతెలంగాణ- కోల్ బెల్ట్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సింగరేణి కార్మికులకు యాజమాన్యం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ క్వార్టర్స్ కేవలం సింగరేణి కార్మికులకే కేటాయించాలని, పలు డిమాండ్లను యాజమాన్యం నెరవేర్చాలని కోరుతూ గురువారం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎం ఎస్) ఆధ్వర్యంలో నాయకులు భూపాలపల్లి డివిజన్ లోని పలు గనులపై నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. డబుల్ బెడ్ రూం క్రొత్త క్వార్టర్స్ (రామప్ప కాలనీ)ను సివిలియన్స్ కు 10-15 బ్లాకులను కేటాయించేందుకు జరుగుతున్న కుట్రకు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యానికి మమేకమై వంత పాడుతున్న తీరుకు వ్యతిరేకంగా దశలవారీ పోరాటం చేస్తామని అన్నారు. కార్మికులంతా మద్దతుగా నిలవాలని, ఈ సంఘాల దురాఘాతాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. కొత్తగా నిర్మించిన డబుల్ బెడ్ రూం క్వార్టర్స్ (రామప్ప కాలనీ)ను సింగరేణేతరులకు కేటాయించొద్దన్నారు. ఇదివరకే కేటాయించిన క్వార్టర్లను ఖాళీ చేయించాలన్నారు. డబుల్ బెడ్ రూం క్వార్టర్స్ కేటాయింపులో కేటికే-.8 ఇంక్లైన్/కేఎల్పీ గని కార్మికులకు, ప్రస్తుతం బ్యారేక్ లలో ఉంటున్న వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కేటికే-8 ఇంక్లైన్ కార్మికులకు, భ్యారెక్ లో ఉంటున్న వారికి హెచ్‌ఆర్‌ఏ చెల్లించాలన్నారు. సీ 2/ ఎంసి టైప్ క్వార్టర్లలో ప్రస్తుతం ఉన్న సివిలియన్స్‌ను వెంటనే ఖాళీ చేయించి వాటిని సూపర్ వైజర్ క్యాడర్ ఉద్యోగులకు కేటాయించాలని అన్నారు. కేటికే- 1ఇంక్లైన్ లో అల్లం శ్రీనివాస్, కే భాస్కర్,అన్నం శ్రీనివాస్, రమేష్ , కేటికే- 5 ఇంక్లైన్‌లో వి సుజెందర్, సాంబయ్య గౌడ్, రఘుపతి రెడ్డి, పని రమేష్, కేటికే- 6 ఇంక్లైన్ లో పంద్రాల మల్లయ్య,జనార్ధన్, బత్తుల స్వామి, కేటికే-ఓసి-3 లాంగ్ వాల్ ప్రాజెక్టులో రెణికుంట్ల మల్లేష్, కడారి శంకర్, ఎండి యూసుఫ్ , డి నారాయణ, అడప రాజు, ఉదయ్ కుమార్, కేటికే- ఓసి-2 లో రఘుపతి రెడ్డి , కే సదానందం, దామోదర్, జనార్ధన్, మధుకర్, మొగిలి పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర

• జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్

నవతెలంగాణ - ములుగు



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం క్రమక్రమంగా తొలగించే విధంగా పని వేళ్ళలో మార్పులు, కూలీలకు అందజేసే మెడికల్ కిట్లు, గడ్డపారలు,టెంటు తీసివేసి పనిచేస్తేనే పనిచేసేంతవరకే డబ్బులు చెల్లిస్తాం అన్నట్లు, పనిచేసిన కూడా హాజరు పట్టికలో ముఖచిత్రం నమోదు చేయాలని, టైం ప్రకారం హాజరు పుస్తకంలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఇంకా అనేక రకాల షరతులు విధించడం ఉపాధి హామీని ఎత్తివేసే కుట్రలో భాగమే అని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు. గురువారం దేవగిరిపట్నంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతూ గతంలో ఉన్న మాదిరిగానే ఉపాధి హామీ ని కొనసాగించాలని, లేదంటే ఉపాధి ధర్నా రాస్తారోకో చేయడానికి వెనుకాడబోమని తెలిపారు. అనంతరం ఉపాధి హామీ కూలీలకు అరటి పండ్లు స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రమేష్ రెడ్డి, మాజీ ఎంపిటిసి వాంకుడోత్ రాందాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు జోసఫ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పాటుపడాలి

• ఎంపీపీ గొంది వాణిశ్రీ

నవతెలంగాణ- తాడ్వాయి



ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరు అందేలా కషి చేయాలని, వివిధ సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని, ఎంపీపీ గొంది వాణిశ్రీ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాల యంలో మండల సర్వసభ్య సమావేశాన్ని గురువారం ఎంపీపీ అధ్యక్షతన ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వాణిశ్రీ మాట్లాడుతూ ఎండాకాలం తీవ్రత ఎక్కువగా ఉందని మండ లంలో నీటి ఎద్దడి ఎక్కడా లేకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు వారి నివేదికను చదివి వినిపించారు. మొదట మండల వ్యవసాయ శాఖ అధికారి పోరిక జైసింగ్ మాట్లాడుతూ త్వరలో యాసంగి ధాన్యాన్ని వివిధ సంబంధిత ఏజెన్సీల ద్వారా కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తారని రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. దళారులకు అమ్మి మోసపోవద్దు అని తెలిపారు. స్థానిక తాసిల్దార్ ముల్కనూరు శ్రీనివాస్ మాట్లా డుతూ పెండ్లి లగ్నపత్రిక పెట్టుకున్న వెంటనే అప్లై చేసుకుంటే దానిని పెండ్లి రోజు కళ్యాణ లక్ష్మి కింద వెంటనే డబ్బులు మంజూరు చేసి స్థానిక ప్రజాప్రతిల సహాయ సహకారాలతో పెళ్లి రోజే అందిస్తామని అన్నారు. మండలంలోని గిరిజ నులకు అకస్మాత్తుగా ప్రకతి వైపరీత్యామైన యాక్సిడెంట్ అయితే ఐటీడీఏ ద్వారా తక్షణమే ట్రైబల్ రిలీఫ్ ఫండ్ కింద మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. వివిధ గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు వారి వారి గ్రామాల్లోని సమస్య లను సభ దృష్టికి తీసుకెళ్లారు. వివిధ శాఖల అధికారులు మాట్లాడారు. కొన్ని శాఖల అధికారులు గైరాజరు కావడంతో సభ మొత్తం వారిపై చర్యలు తీసు కోవాలని తీర్మానించారు. ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ మండలంలో అధికారులు అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మెంబర్ దిలావర్ ఖాన్, వైస్ ఎంపీపీ పాక కాంత, ఎంపీటీసీలు, సీనియర్ అసిస్టెంట్ లు విట్టల్ రాజ్, వెంకట్రావు, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-గోవిందరావుపేట



ప్రభుత్వం సంపూర్ణ అందత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా నిర్వ హిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పాపాయిపల్లి సర్పంచ్ ధరావత్ రాకేష్ అన్నారు. గురువారం పాపయ్యపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచి రాకేష్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ సంపూర్ణ అందత్వ నివారణ లక్ష్యంగా ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టిందని అదే కంటి వెలుగు కార్యక్రమం అనీ దీనిని పూర్తిస్థాయిలో ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని తమ చూపుకు సంబంధించి సమస్యలను నివారించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డాక్టర్ చంద్రకాంత్ సి హెచ్ ఓ సదానందం బి సురేష్ జంపయ్య సరిత ఆశా కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

క్షయ నిర్మూళనకు కృషి చేద్దాం

• ఆరోగ్య విస్తరణ అధికారి స్వామి, సర్పంచ్ శ్రీపతిబాపు

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం సర్పంచ్ శ్రీపతిబాపు అధ్యక్షతన వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో క్షయ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్షయ వ్యాధి రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి, క్షయ(టీబీ) వ్యాధి నిర్మూళనకు ప్రతి పౌరుడు కృషి చేయాలని ఆరోగ్య విస్తరణ అధికారి స్వామ, సర్పంచ్ శ్రీపతిబాపు, అన్నారు. టీబీ రోగులు దగ్గినప్పుడు,తుమ్మినప్పుడు గాలి ద్వారా ఇతరులకు వ్యాప్తి చెందే అవకాశం ఉం టుందని అన్నారు. దగ్గు, జ్వరం, జలు బు, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం వంటివి క్షయ లక్షణాలు అన్నారు. అలాంటి లక్షణాలు ఉంటే ఆశాలను సంప్ర దించాలన్నారు. తెమడ(కఫం)ను సేకరించి పలు పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ చేస్తారన్నారు. టీబీ నిర్ధారణ అయితే 6 నెలలు మం దులు వాడాల్సి ఉంటుందని అన్నారు. ఇంకా గ్రామాలలో ఒకటి రెండు కేసులు నమోదవుతూనే ఉన్నాయని అన్నారు. జాగ్రత్తగా ఉంటే టీబీ రోగమే కాదని, పూర్తి కోర్స్ మందులు వాడి మంచి ఆహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ అడవ రాజా రమణయ్య,గ్రామ కార్యదర్శి రజినీకాంత్ రెడ్డి, నాయకులు కూరతోట శ్రీహరి,పోత రమేష్,ఏ ఎన్ ఎం హేమలత, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు న్యాయం చేస్తాం

• తాహసిల్దార్ సతీష్ కుమార్

నవతెలంగాణ-గణపురం



సింగరేణి ఓసీ త్రీ లో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు న్యాయం చేస్తామని తహసిల్దార్ సతీష్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని నగరంపల్లి గ్రామంలో సర్పంచ్ ఆలూరి కుమారస్వామి. అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1995లో అప్పటి ప్రభుత్వం నిరుపేదలకు ఐదు ఎకరాల స్థలాన్ని ఇంటి నిర్మాణం కోసం కేటా యించిందన్నారు. ఒక్కొక్కరికి రెండు గుంటలు చొప్పున ఇంటి స్థలాలను కేటాయించారు. సర్వేనెంబర్ 319/2లో ఐదు ఎకరాలు భూమి పేదలకు ఇప్ప టివరకు పంపిణీ చేయలేదు. ప్రస్తుతం ఆ భూమి ఓసి త్రీ లో పోతుండడంతో గ్రామసభలు ఏర్పాటు చేశారు. నిరుపేదల గుర్తించి రెండు గుంటల చొప్పున ఇచ్చే విధంగా కషి చేస్తామన్నారు. భూ నిర్వాసితుల వద్ద డాక్యుమెంటేషన్ లో ఉంటే వాటిని తీసుకురావాలని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు పాల్గొన్నారు

జీపీ కార్యదర్శులకు అవగాహన సదస్సు

నవతెలంగాణ-మహదేవపూర్



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ రాణి బాయ్ రామారావు అధ్యక్షతన మహాదేవపూర్, పలిమెల మండలాల గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఎస్ఎస్‌సి- 23 విలేజ్ అసెస్మెంట్ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో ప్రతిరోజు శానిటేషన్ నిర్వహించా లని, తడి పొడి చెత్తను వేరు చేసి సెగ్రికేషన్ షెడ్‌కు తరలించాలని అన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఉండేటట్లు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి ఇంట్లో వ్యక్తిగత మరుగుదొడ్డి వాడేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవోలు ఏ రవీంద్రనాథ్, చల్ల ప్రకాష్‌రెడ్డి, ఎంపీఓ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జీపీని ఎంపీడీఓ సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవ పూర్ మండలంలోని రాపల్లి కోట గ్రామపంచాయతీని ఎంపీడీవో ఏ రవీంద్రనాథ్ గురువారం సందర్శించారు. గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధుల కింద ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు వనసేవకునకు సూచనలు జారీ చేశారు. నర్సరీలో పెంచే ప్రతి మొక్క బతికేటట్లు ప్రతిరోజు ఉదయం సాయంత్రం మొక్కలకు నీరు పట్టాలని అన్నారు. మొక్కలను షిఫ్టింగ్, గ్రేడింగ్ కూడా చేయాలని సూచించారు. వారి వెంట ఉపాధి హామీ ఏపీఓ రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, వన సేవకు, తదితరులు ఉన్నారు.

రంజాన్‌ను సంతోషంగా జరుపుకోవాలి

• సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్

నవతెలంగాణ - ములుగు



పవిత్ర రంజాన్ పండుగను ఆనందోత్సవాల మధ్య కుటుంబ సమేతంగా జరుపుకోవాలని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. గురువారం ములుగు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్ట్రార్ తస్లీమా తన భర్త అబ్దుల్ గఫార్‌తో కలిసి నిరుపేద ముస్లిం కుటుంబాలకు బియ్యం,సరుకులు, రంజాన్ సామాగ్రిని అందజేశారు.రంజాన్ పండుగ రోజు పేదలు ఇబ్బందులు పడకూడదనే సదుద్దేశంతో 65 కుటుంబాలకు రంజాన్ సామాగ్రిని అందజేశామని తస్లీమా అన్నారు. ముస్లిం మత పెద్దలు, తదితరులు ఉన్నారు.

గ్రంథాలయ పనులను జీఎం పరిశీలన

నవతెలంగాణ- కోల్‌బెల్ట్



జయశంకర్ జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంథాలయానికి, పోలీస్ ఇంటిలిజెన్స్ డిపార్ట్మెంట్‌కు సింగరేణి కేటాయించిన ఆరు బ్యారెక్‌ల నిర్మాణ పనులను గురువారం ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా ఆదేశాల మేరకు పైలెట్ కాలనీలో గల ఆరు బ్యారెక్‌లను జిల్లా గ్రంథాలయానికి, పోలీస్ ఇంటిలిజెన్స్ విభాగానికి కేటాయించడం జరిగింది. వాటిని కార్యాలయాలకు అనుగుణంగా మార్పులు చేయడానికి కాంట్రాక్టర్‌కు అప్పగించడం జరిగింది. నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్‌కు, వర్క్ షాప్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సత్యనారాయణ డిజిఎం (సివిల్), అజ్మీర తుకారాం డీజీఎం (పర్సనల్), జిల్లా గ్రంధాలయ చైర్మన్ బుర్ర రమేష్, సివిల్ ఇంజనీర్లు బాలరాజు, వేణు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో సరి చూసుకోవాలి

• నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, ఆర్డిఓ రమాదేవి

నవతెలంగాణ - ములుగు



నియోజకవర్గం ఓటరులందరు ఓటరు జాబితాలో సరి చూసుకోవాలని 109-ములుగు నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి,అర్డిఓ కుతాటీ రమాదేవి తెలిపారు. గురువారం ఆమె రాష్ట్ర జాయింట్ ముఖ్య ఎలెక్టోరల్ అధికారితో జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ 4 అర్హత తేదీల(01 జనవరి,01 ఏప్రిల్,01 జులై, 01 అక్టోబరు) ఆధారంగా ఓటర్ల జాబితా సప్లిమెంట్ ముద్రణ గురించి, ములుగు నియోజకవర్గంలోని ఫోటో సిమిలర్ ఎంట్రీస్ పునర్‌పరిశీలన గురించి సమీక్షించారు. ములుగు నియోజకవర్గ ప్రాంత ఓటర్లందరూ వారి ఓటును బూత్ లెవల్ అధికారి, సహాయ ఓటరు నమోదు అధికారి(తహసిల్దారు), ఓటరు నమోదు అధికారి(రెవెన్యూ డివిజనల్ అధికారి)ములుగు నియోజకవర్గం కార్యాలయంలోని ఓటరు జాబితాలో సరి చూసుకోవాలని తెలిపారు. కొత్తగా ఓటరుగా నమోదుకై ఫారం 6 పెట్టుకోవాలని, ఓటరు జాబితాలో గల ఓటర్ల వివరాల సవరణలు ఫారం 8 పెట్టుకోవాలని, 109 ములుగు నియోజకవర్గం బూత్ లెవల్ అధికారులంతా కొత్త బిఎల్‌ఓల అప్లికేషన్ 3,2 వెర్షన్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు తహసీల్దార్ యం సత్యనారాయణ స్వామి, డిటి ఎలక్షన్ కె విజయకుమార్, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.







అన్నపూర్ణ సేవాదళ్ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-కాశిబుగ్గ

అన్నపూర్ణ సేవాదళ్ ఆధ్వర్యంలో గురువారం వరంగల్ తూర్పులో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాదళ్ వ్యవస్థాపకుడు బాకం సంతోష్‌కుమార్ మాట్లాడుతూ అన్ని దానాలలోకెల్లా అన్నదానం గొప్పదన్నారు. ప్రతీనెలా ఒకరోజు 600 మందికి అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. సేవాభావం అలవర్చుకొని సమాజానికి ఉపయోగపడే పనులు చేస్తూ, మానవతా విలువలను పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు మహేష్, శ్రీకాంత్, గౌరీ శంకర్, వెంకటేష్, రమాదేవి, అశోక్,సతీష్, మల్లయ్య, సత్యనారాయణ, వంశీ, శోభన్‌లు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

నవతెలంగాణ-ఖానాపురం

కులం పేరుతో దూషించిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై పిట్టల తిరుపతి తెలిపారు. ఎస్సై ఇచ్చిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని మంగళంపేట గ్రామ సర్పంచ్ లావుడ్య రమేష్ లంబాడ ను బుధరావుపేట గ్రామానికి చెందిన కొమ్ము రాములు తండ్రి బుచ్చయ్య, మట్టగజ్జ మోహన్ తండ్రి సోమయ్య వీరి ఇరువురు ద్విచక్ర వాహనంపై వచ్చి సర్పంచ్ లావుడ్య రమేష్ ను కులం పేరుతో దూషించి, దాడి చేశారని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఎస్సై విచారణ చేపట్టి వారి ఇరువురిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఆకర్షణీయంగా చేపల ప్రదర్శన కేంద్రం

తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్



నవతెలంగాణ-మట్టెవాడ

ఎంతో ఆకర్షణీయంగా అందరినీ ఆకట్టుకునే విధంగా ఫిష్ టన్నెల్ కేంద్రం ఉన్నదని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అభిప్రాయపడ్డారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఎంజీఎం ఎదురుగా ఉన్న ఇస్లామీయ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన ఎస్ఎస్ అండర్ వాటర్ ఫిష్ టన్నెల్ ఎక్స్పో లో రకరకాల చేపల ప్రదర్శన కేంద్రాన్ని రిబ్బన్ కటింగ్‌చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన నిర్వాహకులతో కలిసి చేపల ప్రదర్శన టన్నెల్ లోకి ప్రవేశించి టన్నెల్ లో ఉన్న చేపలను ఆసక్తిగాచూసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ నగరంలో ఎన్నో ఎగ్జిబిషన్లు వచ్చాయని మొట్టమొదటిసారి రకరకాల సముద్రపు చేపలతో ప్రదర్శనను నగరవాసులు తిలకించేలా ప్రదర్శించడం అభినందనీయమన్నారు. టన్నెల్లోకి వెళ్తుంటే సముద్రం లోపలికి వెళ్లిన అనుభూతి కలిగిందని అన్నారు. 200 కేజీలు గల చేప అద్భుతంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టన్నెల్ నిర్వాహకులు గాలం కార్తికేయ, మిరియాల ధర్మేందర్ (చంటి), ఆకుతోట శిరీష్, ఎలుగం లీలావతి సత్యనారాయణ, మండల సురేష్‌లు పాల్గొన్నారు.

ట్రాక్టర్ చోరీ కేసులో దొంగ అరెస్ట్

నవతెలంగాణ-ఎల్కతుర్తి

తిరుమల గ్రానైట్ వద్ద పార్కింగ్ చేసిన ట్రాక్టర్‌ను దొంగలించిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు కాజీపేట ఏసీపి శ్రీనివాస్ తెలిపారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ ఈనెల 1న రాత్రి కోతుల నడుమ గ్రామానికి చెందిన కొమ్ముల రాజు సొంత టాక్టర్, తిరుమల గ్రానైట్ వద్ద పార్కింగ్ చేశాడు. దానిని గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించగా ఎస్సై జక్కుల పరమేష్ తన సిబ్బందితో ఎలుకతుర్తి నుండి కరీంనగర్ జిల్లా బావుపేట వరకు, సీసీ కెమెరాలు పరిశీలిస్తూ వెళ్లగా క్వారీలో పనిచేస్తున్న శంకర్ సింగ్, రాకేష్ లు దొంగతనం చేసినట్టు తేలింది అన్నారు. శంకర్ సింగ్ ను అదుపులోకి తీసుకొని ట్రాక్టర్‌ను రికవరీ చేసామన్నారు. రాకేష్‌పరారీలో ఉన్నాడని అతనిని తొందరలోనే పట్టుకుంటామన్నారు. ఒక సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం అన్నారు. రూ.10లక్షల విలువ చేసే టాక్టర్‌ను సీసీ కెమెరాల సహాయంతోనే తిరిగి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో, మండల కేంద్రంలో ప్రతీ దుకాణం యజమాని ఖచ్చితంగా సీసీ కెమెరాలు పెట్టుకోవాలని సూచించారు. చోరీ కేసును చేధించిన సీఐ ఏ.ప్రవీణ్ కుమార్, ఎస్సై జక్కుల పరమేశ్‌లను ఏసీపీ శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది వెంకన్న, సోమేశ్వర్, వలి తదితరులు ఉన్నారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని నర్సక్కపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్‌జీటీగా పని చేస్తున్న తౌటం సదానందం (53) బుధవారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతిచెందారు. సదానందం జమ్మికుంటలోని తన ఇంటిలో ఉండగా అర్ధరాత్రి సమయంలో వాంతులవుతుండడంతో మందుల కోసం మెడికల్ షాప్‌మెట్లుపైకి ఎక్కుతున్న సమయంలో గుండెపోటుతో కుప్పకూలిపోయి మృతిచెందినట్లు స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఉపాధ్యాయుడు సదానందం స్వగ్రామమైన కమలాపూర్ కు పార్థివదేహాన్ని గురువారం తరలించారు. విషయం తెలిసిన వెంటనే స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నామని సాంబయ్య, నడికూడ మండల పీఆర్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గౌరిశెట్టి శ్రీధర్, అచ్చ సుదర్శన్, నడికూడ ఎంఈవో రమాదేవి, ఉపాధ్యాయులు, పిఆర్టియు రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు రఘోత్తం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జగన్నాథం, శ్రావణ్, శ్రీధర్, పాఠశాల ఉపాధ్యాయులు రాజేశ్వరరావు, ఉమా విజయ, ఉపాధ్యాయులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

మృతురాలి కుటుంబానికి జీఎస్ఆర్ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రానికి చెందిన నల్లెల సరోజన అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని టీపీసీసీ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు గురువారం సందర్శించి పరా మర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఆయన వెంట మారెపెల్లి బుజ్జన్న, చిందం రవి, చింతల రవిపాల్, పుల్లూరి బాపురావు పాల్గొన్నారు.

విద్యుత్ సిబ్బందికి సహకరించాలి

నవతెలంగాణ-దామెర

ప్రతీ ఇంటికి విద్యుత్ మీటరును ఏర్పాటు చేసుకుని ప్రజలు విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బందికి సహకరించాలని కోగిలవాయి సర్పంచ్ గట్ల విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామపంచాయతీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత కాలనీలకు ప్రభుత్వం అమలుచేస్తున్న 100 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు మీటర్లు బిగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోల్కొండ సాంబయ్య, కార్యదర్శి సరళ, వార్డుసభ్యులు లైన్‌మెన్ రమేష్ ,హెల్పర్ కృష్ణ, రఘుపాల్గొన్నారు.

వరంగల్ తనిష్క్‌లో అందుబాటులో నూతన బంగారు వజ్రాభరణాల శ్రేణి

అందుబాటులో అబ్బురపరిచే ఆఫర్లు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

టాటా ప్రొడక్ట్ అయిన తనిష్క్ స్టోర్ ములుగు క్రాస్ రోడ్డు నందు చిరకాలం నుండి నాణ్యమైన నమ్మకమైన బంగారు వజ్రభరణాల రంగంలో ప్రజల మన్నలను పొందింది. ప్రపంచశ్రేణి బంగారు ఆభరణాలు వరంగల్ ప్రజలకు చాలా కాలం నుండి అందిస్తున్నామని తనిష్క్ యాజమాన్యం తెలిపింది. ఈనెల 22న అక్షయ తృతీయ సందర్భంగా నూతన బంగారు వజ్రాభరణాల శ్రేణిని అందుబాటులోకి తెస్తున్నట్లు అక్షయ తృతీయ సందర్భంగా వినియోగదారులకోసం బంగారు ఆభరణాల మేకింగ్ చార్జీలపై వజ్రఆభరణాల విలువపై 20 శాతం వరకు తగ్గింపు ఆఫర్ ప్రకటించారు. అక్షయ తృతీయనాడు బంగారు, వజ్రాభరణాల కొనుగోలు మరింత అదృష్టం కొనితెస్తుందనే సాంప్రదాయం ఉందని తనిష్క్ స్టోర్స్‌లో ఎన్నో ప్రత్యేకలున్న బంగారు వజ్రాభరణలు వినియోగదారుల కోసం అందుబాటులో ఉంచామని ప్రాంచైజీ పార్టనర్ పులుమాటి యశోద నారాయణరావు అన్నారు. ఈ అవకాశాన్ని వరంగల్ ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. స్వచ్చతకు నాణ్యతకు మారుపేరైన తనిష్క్ అక్షయ తృతీయ 22న ఉదయం 8 గంటల నుండి తెరచి ఉంటుందని అమ్మకాలు ఉదయం నుండే ప్రారంభం కానున్నదని వీరు తెలిపారు. అనేకానేక అదష్టాలను తెచ్చుకునే విధంగా అక్షయతతీయ తనిష్క్‌లో షాపింగ్ చేయాలని యాజమాన్యం కోరింది.

పేదల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-పర్వతగిరి

పేదల సంక్షేమమే ధ్యేయంగా టీఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. పర్వతగిరి మండల కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన రంజాన్ కానుకల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, ముస్లిం మత పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండలో గులాబీ జెండా ఎగురవేస్తాం

రైతుబంధు సమితి చైర్మన్ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ జిల్లాలో బీఆర్ఎస్ గులాబీ జెండాను ఎగురవేసి తీరుతామని ఎమ్మెల్సీ, రైతుబంధు సమితి చైర్మన్ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం నగరంలోని బీఆర్ఎస్ 4,5,6,8 వ డివిజన్ల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గం సంక్షేమ కార్యక్రమాలు ఏవిధంగా అందుకున్నాయో తెలుసుకోవడానికి కేసీఆర్ పంపిస్తే ఇక్కడకు వచ్చానన్నారు. 2014కు ముందు, నేటి పరిస్థితి ఏంటి ఒక సారి ఆలోచనచేయాలన్నారు. దాస్యం వినయభాస్కర్ 15ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉంటూ ఎన్నో అభివద్ధి పనులు చేపట్టారని కొనియాడారు. పేపర్ లీకులు చేసి నిరుద్యోగ యువతను తప్పుదారి పట్టిస్తున్నారని బీజేపీపై విరుచుకుపడ్డారు. మీ కార్పొరేటర్ మీ ఎమ్మెల్యే మీ దగ్గరికి వస్తుంటే మంచి పనులు చేస్తుంటే ప్రతిపక్షాలకు కళ్లమండుతున్నాయన్నారు. ఎన్నికలు రాగానే తోడేళ్లు వస్తున్నాయని వాటిని తరిమికుంటే బాధ్యత ప్రతిఒక్క కార్యకర్తపై ఉందని హనుమకొండ జిల్లాలో గులాబీ జెండా ఎగరాలన్నారు. కార్యక్రమం అనంతరం రూ.34,03,944లు విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించడం జరిగింది.

ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ మాట్లాడుతూ గత 30ఏళ్లుగా పరిస్థితులు ఏమిటో నియోజకవర్గ ప్రజలకు తెలుసునన్నారు. కేసీఆర్ 2009లో ఆశీర్వదించి పంపిస్తే పశ్చిమ నియోజకవర్గం గెలిపించారని తమ్ముడుగా మీకు అన్ని విధాలాసహకారం అందిస్తానన్నారు. కేసీఆర్ సీఎం అయ్యాక కళ్యాణలక్ష్మి, షాది ముబారక్‌లాంటి పథకాలలో తీసుకురావడం జరిగింది. అదేవిధంగా కేసీఆర్ నాయకత్వంలో పశ్చిమ నియోజకవర్గంలో రోడ్లు డ్రైనేజీలు పలు రకాల అభివృద్ధి పనులు చేసుకున్నామని అన్నారు.

నన్ను గెలిపించినందుకు నా వంతు సహకారం పశ్చిమ నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలాకాపాడుకుంటున్నానని పేర్కొన్నారు. అంతేకాకుండా బీజేపీ, కాంగ్రెస్ నాయకులు మభ్య పెట్టి వారి పార్టీ లోకి లాగేందుకు చూస్తారని అలాంటి వారిని ప్రశ్నించి వారుపాలించే రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ప్రశ్నించండి అన్నారు. గతంలో వర్షాకాల సమయంలో పెద్ద ఎత్తున వరదలు రావడంతో మీవెంట ఉండి అన్ని విధాలా సేవ కార్యకమాలు చేపట్టనని, ఆ సమయంలో ఏ పార్టీ అయినా ముందుకు వచ్చిందా అని అన్నారు.

ఈ కార్యక్రమంలో కుడా చెర్మన్ సంఘం రెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్, మాజీ మేయర్ గుండా ప్రకాష్, కార్పొరేటర్లు చెన్నం మధు, బొంగు అశోక్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తాటిచెట్టి విద్యాసాగర్, తాళ్లపెల్లి జనార్దన్‌గౌడ్,మాజీ కార్పొరేటర్ వీరగంటి రవీందర్, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిష న్ సభ్యుడు దర్శన్‌సింగ్, బిఆర్ఎస్ నాయకులు నలబోలు సతీష్, డివిజన్‌అధ్యక్షులు బిఆర్ఎస్ నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటాం

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

గ్రామాల అభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని,విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటాం అని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టే పనులు, స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమం, గ్రామ స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించి అనేక నిధులు, పథకాలు ప్రవేశపెడుతుందని గ్రామస్థాయిలో ఉన్న ప్రతి ఉద్యోగి పౌరులకు ఆ సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు పనిచేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టే పనులలో కూలీల సంఖ్య పెంచి లేబర్ టర్నోవర్ నమోదు చేయాలని అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో చేపట్టే వాటర్ మేనేజ్మెంట్ సిస్టంపై అవగాహన కల్పించి , ఇంకుడు గుంతలు, సెప్టిక్ ట్యాంక్ నిర్వహణపై ప్రజలకు తెలియపరచాలన్నారు. గ్రామస్థాయిలో వైకుంఠధామాలు నిర్వహణ అందులో విద్యుత్ కనెక్షన్ వాటర్ సౌకర్యం కల్పించి వైకుంఠధామం చుట్టూ బయో ఫినిషింగ్ ఏర్పాటు చేయాలన్నారు.

బృహత్‌పల్లె ప్రకృతి వనం, పల్లె ప్రకతి వనాల నిర్వహణ బాధ్యత గ్రామ పంచాయతీలు, సంబంధిత సిబ్బంది చూడాలని సూచించారు. మల్టీ లేయర్ ఏవేన్యూ ప్లాంటేషన్, తెలంగాణ క్రీడాప్రాంగణాలు, నర్సరీలు, సెగ్రిగేషన్ షెడ్, హరిత హారం ప్లాంటేషన్,తదితర గ్రామస్థాయిలో నిర్వహించే పనులను 100 శాతం లక్ష్యం చేరుకుని జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచేందుకు అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం సూచించిన అభివద్ధి పనులను వెంటవెంటనే నిర్వహిస్తూ గ్రామస్థాయి యాక్షన్ ప్రణాళిక సిద్ధం చేసుకుని అందుకు అనుగుణంగా సిబ్బంది పని చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ.శ్రీనివాస్ కుమార్, జెడ్పీ సీఈవో సురభి వెంకటేశ్వరరావు, డిపీఓ జగదీశ్, జిల్లాలోని మండల పరిషత్ అభివద్ధి అధికారులు, మండల పాంచాయితి అధికారులు,ఎపి ఓలు, సంబంధిత శాఖల సిబ్బంది ఉన్నారు.

దేశంలోనే డీజిల్ షెడ్‌కు ప్రత్యేక గుర్తింపు



నవతెలంగాణ-కాజీపేట

భారత దేశంలోనే కాజీపేట రైల్వే డీజిల్ లోకోషెడ్‌కు నైపుణ్యంలో ప్రత్యేక గుర్తింపు కలదని దక్షిణ మధ్య రైల్వేజనరల్ మేనజర్ ఏకేజైన్ అన్నారు. కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలోని డీజిల్ లోకో షెడ్ స్వర్ణోత్సవ వేడుకలను గురువారం నిర్వహించగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనజర్ ఏకేజైన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. సికింద్రాబాద్ నుంచి ప్రత్యేక రైలులో కాజీపేటకు విచ్చేసిన ఆయనతో పాటుగా వివిధ హెచ్ది రైల్వే అధికారులకు స్టేషన్ మాష్టర్ సత్యనారాయణ రెడ్డి, సీనియర్ డీఎంఈ సందీప్ కుమార్‌లు పుష్పగుచ్ఛం అందచేసి స్వాగతం పలికారు. ఆయనతో పాటుగా పలువురు రైల్వే ఉన్నతాధికారులు రోడ్డు మార్గంలో చింతలపల్లి రైల్వే స్టేషన్, హసన్పర్తి రోడ్ రైల్వే స్టేషన్ల వరకు వెళ్లి తనిఖీ చేసి తిరిగి వచ్చారు. అనంతరం డీజిల్‌లోకో షెడ్కు చేరుకోవడంతో ఆయనకు మహిళ కార్మికులు కోలాటాలతో స్వాగతం పలికారు. డీజిల్ లోకోషెడ్లో ఇటీవల సామర్థ్యం పెంచిన షెడ్ను ప్రారంభించారు. షెడ్లోకలియ తిరిగి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. షెడ్లో అయిల్ కంపెనీలు ఏర్పాటు చేసిన టూల్స్, భారత రైల్వే పుట్టినప్పడి నుంచి వాడిన రైలింజన్లు, వివిధ దేశాలకు చెందిన నాణాలు, కరెన్సీనోట్ల ఎగ్జిబిషన్‌ను తిలకించారు. రైల్వే అధికారులతో అంతర్గత సమావేశం నిర్వహించారు. అనంతరం డీజిల్ కాలనీ రైల్వే కమ్యూనిటీ హాల్లో సీనియర్ డీఎంఈ సందీప్‌కుమార్ ఆధ్వర్యంలో షెడ్ స్థాపించినప్పటి నుంచి షెడ్ అభివృద్ధికి పాటుపడిన అధికారులు, రైల్వే కార్మికులను శాలువలతో సన్మానించి, మెమోంటో లను అందచేశారు. ఈ సందర్భంగా రైల్వే జీఎం మాట్లాడుతూ డీజిల్ లోకో షెడ్ 50 వ వార్షికోత్సవాన్ని జరుపుకోవడం అభినంద నీయమన్నారు. డీజిల్ లోకో షెడ్ 21 ఏప్రిల్ 1978లో 38 లోకోలతో ప్రారంభమైన షెడ్ దినదినాభివద్ధి చెంది కార్మికుల పని నైపుణ్యంలో దక్షిణ మధ్య రైల్వేలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. షెడ్లోని కార్మికులు, అధికారుల సమన్వయంతోనే పలు ఐఎస్ఓ సర్టిఫికేట్లు పొందడం జరిగిందన్నారు.

డీజిల్ లోకోషెడ్లోని కార్మికులు డీఎల్ఎస్, ఈఎల్ఎస్ రైలింజన్లు నిర్వాహణ చేపట్టడం జరుగుతుందన్నారు. త్వరలోనే డీజిల్ షెడ్ పూర్తి స్థాయిలో ఈఎల్ఎస్ షెడ్గా మారబోతుందన్నారు. షెడ్ కార్మికులకు ఎలాంటి టార్గెట్ ఇచ్చిన పూర్తి చేయకలిగే నైపుణ్యం ఉందన్నారు. ఎగ్జిబిషన్ లో వివిధ రకాల టూల్స్‌ను తిలకించామని ఆ టూల్స్ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో కొంత మంది కార్మికులు చేసే పనిని ఒక్క టూల్స్ చేస్తుందన్నారు. షెడ్ 50వ వార్షికోత్సవం సందర్భంగా షెడ్ పక్షాన 50 వేల నగదు బహుమతిని ఆయన ప్రకటించారు. షెడ్ కార్మికుల ఆరోగ్య దష్ట్యా పూర్తి స్థాయిలో హెల్త్ యూనిట్ను ప్రకటించారు.

అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కతిక కార్యక్రమాలను ఆయన, రైల్వే ఉన్నతాధికారులతో కలిసి తలకించి, పలువురికి బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ రైల్వే డీఆర్ఎం ఏకే గుప్తా, పీసీఈఈ పీడీ మిశ్రా, పీసీఓఎం నాగ్య, సీఎల్ తార్య, , సీఎంపీ ధర్మేంధ్ర, సీనియర్ డీఈఈ (ఓ) నవీన్, పీనియర్ డీఎస్టి వెంకట్రాజం, సీనియర్ డీఈఈ అనంత కష్ణ సాయి, సీనియర్ టీఆర్డీ వాషింగ్ పాషా, డీఎంఈ హనుమా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎన్కపల్లి రవీందర్

నవతెలంగాణ-ఆత్మకూర్

అకాల వర్షానికి పంటలు కోల్పోయిన రైతాంగాన్నీ ఆర్థికంగా ఆదుకునేందుకె పంట నష్ట పరిహారం అందిస్తున్నామని మండల రైతు కో ఆర్డినేటర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎన్కతాళ్ళ రవీందర్ అన్నారు. గురువారం ఆత్మకూరు మండలం పెద్దాపురం గ్రామంలో గత సంవత్సరం పంటలు కోల్పోయిన రైతులకు పంట నష్ట పరిహారం చెక్కులను మండల రైతు కో ఆర్డినేటర్ ఎన్కతాళ్ళ రవీందర్, జడ్పీటీసీ కక్కెర్ల రాధిక,వ్యవసాయ అధికారి యాదగిరి,బిఆర్ఎస్ రాయరాకుల రవీందర్‌లు చెక్కులను రైతులకు అందించారు. అనంతరం అయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగ సంక్షేమంకు కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. అకాలవర్షాలకు ఆర్థికంగా నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం అండగా నిలిచేందుకు చెక్కులను అందించి భరోసా కల్పిస్తుందని అన్నారు. రైతులు ప్రభుత్వం కలిపిస్తున్న పథకాలు,అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆత్మకూరు మార్కెట్ చైర్మన్ బొల్లబోయిన రాధా రావియాదవ్,పెద్దాపూర్ సొసైటీ చైర్మన్ అంబటి రాజా స్వామి ఏఈఓ చికీత,బిఆర్ఎస్ మండల నాయకులు ఎలుకటి రవి, సంజీవయ్య,జిల్లెల్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

రైతాంగానికి చేయూతనివ్వడమే మా లక్ష్యం : ఎంపీపీ

రైతాంగానికి చేయుతనివ్వడమే మా ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకొని పని పని చేస్తుందని ఎంపీపీ మార్క సుమలత అన్నారు. గురువారం ఆత్మకూరు మండలం నీరుకుల్ల రైతు వేదికలో పంట నష్ట పరిహారం చెక్కులను ఎంపీపీ మార్క సుమలత స్థానిక సర్పంచ్ ఆర్షం బలరాం సొసైటీ వైస్ చైర్మన్ పోతరాజు రాజు, ఆత్మకూరు మార్కెట్ డైరెక్టర్ కాకాని శ్రీధర్ అందచేశారు.

-ఆత్మకూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ వంగాల స్వాతి భగవాన్ రెడ్డి,సాగర్ రైతులకు చెక్కులను అందజేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతు గత సంవత్సరం వడగళ్ల వానకు దెబ్బతిన్న పంటలకు చెక్కులను అందించి చేయూతనిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి యాదగిరి, ఏఈఓ మానస,ఆత్మకూరు లో ఉపసర్పంచ్ వంగల స్వాతి,ఏఈఓ సౌమ్య , చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో రైతు కో ఆర్డినేటర్ ఆంద్రు విశ్వేశ్వర్ రెడ్డి, సాగర్, తిరుపతి రెడ్డి, జైపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు..



మండలంలో 544 మంది రైతులకు నష్టపరిహారం చెక్కులు

పెద్దాపురం క్లస్టర్ లో అగ్రంపహాడ్ కు 37 మంది రైతులకు రూ 96662, చౌళ్లపల్లి 59 మందికి రూ.199992, పెద్దాపురం 66 మంది రూ 254989, ఆత్మకూరు క్లస్టర్‌లో 52 మంది రైతులకు రూ.175826, బ్రాహ్మణపల్లి 16 మంది రైతులకు రూ.49581, కామారం 19 మంది రైతులకు రూ.60414లు, కొట్టగట్టు 8 మంది రైతులకు రూ.23749,మల్కాపేట 24 మంది రైతులకు 79913, నీరుకుల్ల క్లస్టర్ 154 మంది రైతులకు రూ.544666,పెంచికల్పేట్ 109 మంది రైతులకు రూ.369289, కటాక్షపూర్ 1 రైతుకు రూ.3608లు చెక్కులను రైతులకు అందచేశారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన కంటి వెలుగు పథకం ను సద్వినియోగం చేసుకోవాలని రావూరు సర్పంచ్ బండి సంతోష్ కుమార్ అన్నారు.మండలం లోని రావూరు లో కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు ప్రతీ ఇంటికి వెలుగు ను ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ లు నవ్య, కష్ణ, పంచాయతీ కార్యదర్శి గట్టి కొప్పుల రాజు, పిఏసిఎస్ డైరెక్టర్ దొమ్మటి లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ అమ్మిలాల్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్.అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్



నవతెలంగాణ-కాశిబుగ్గ

భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ పిలుపునిచ్చారు. గురువారం 20వ డివిజన్ లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, మాజీ కార్పొరేటర్ బయ్యస్వామిలతో కలిసి ఎమ్మెల్యే నరేందర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో అంబేద్కర్ పొందపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా హైదరాబాదులో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ ను అభివద్ధి దిశగా తీసుకుపోతున్నామని ముఖ్యంగా గుడిసేవాసుల, దళిత కాలనీల అభివద్ధిపై ప్రత్యేక దష్టి సాధించి అభివద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రూ.3.800 కోట్లతో తూర్పు నియోజకవర్గన్ని అభివద్ధిలో ఆదర్శంగా నిలుపుతూ జిల్లా కేంద్రంతో పాటు పాలనాపరమైన జిల్లా కలెక్టరేట్ భవనాన్ని నిరుపేదల నివాస ప్రాంతాల మధ్య ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 75 కోట్లతో బస్ స్టేషన్, మోడ్రెన్ కూరగాయల మార్కెట్, పండ్ల మార్కెట్, మాంసాహారానికి ప్రత్యేక మార్కెట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ కూడా డైరెక్టర్స్ మోడెం ప్రవీణ్ డివిజన్ అధ్యక్షుడు ఇక్బాల్, అంబేద్కర్ కమిటీ అధ్యక్షుడు కిన్నెర రంజిత్, సింగారపు చిరంజీవి, తాండ్ర లింగం శనిగరం మొగిలి సింగారపు యాకయ్య మెరుగు వెంకట్ జన్ను వెంకటేశ్వర్లు, జన్ను వినయ్ తాండ్ర హరి, రాము శీను కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు అందించడానికి ప్రత్యేక చర్యలు

నగర మేయర్ గుండు సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

నగర ప్రజలకు రోజు తాగు నీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలో నీటి సరఫరా కొరకు ప్రత్యేకంగా నియమించిన కన్సల్టెంట్ రవి కుమార్, బల్దియా, పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, శ్రీనివాస్ రావులతో ఉన్నత స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించి నగరంలో త్రాగునీటి సరఫరాలో సమస్యలను అధిగమించుటకు తీసుకొంటున్న చర్యలపై సమీక్షించారు. వరంగల్ మహా నగర ప్రజలకు ప్రతిరోజు తాగు నీరు అందించుటకు గాను క్షేత్ర స్థాయిలో నీటి సరఫరా లో ఎదురయ్యే సాంకేతికపరమైన సమస్యలు, వాల్వ్ లు, లికేజ్ లు , పైపులైన్లు, తక్కువ ప్రెషర్ గల ప్రాంతాలు, తగినంత నీటి సరఫరా జరగని ప్రాంతాలను భౌతికంగా పరిశీలించడంజరిగిందని , పరిష్కార నిమిత్తం ప్రణాళిక బద్దంగా చేపడుతున్న చర్యలు గురించి వారు ఈ సందర్భంగా మేయర్ కు వివరించారు.ఈ సమా వేశంలో ఈఈ లు శ్రీనివాసరావు, రాజయ్య, రాజ్ కుమార్, డిఈలు రవి కుమార్, రవి కిరణ్, సంతోష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

వాహన మరమత్తులలో జాప్యాన్ని నివారించండి

నగర మేయర్ గుండు సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

ఇటీవల నవతెలంగాణ పత్రికలో వర్క్ ఇన్స్పెక్టర్ రా.. మజాకా..! అనే కథనం వెలువడిన విషయం విధితమే ఈ కథనానికి స్పందించి గురువారం హనుమకొండ బాలసముద్రంలోని బల్దియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాహనాల మరమ్మత్తు షెడ్డును బల్దియ మేయర్ గుండు సుధారాణి అకస్మాత్తుగా క్షేత్రస్థాయిలో తని ఖీ చేసి వాహన మరమ్మత్తులలో జాప్యాన్ని నివారించాలని ఇంజనీ రింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కథనానికి స్పందించినదుకు మేయర్ కు నగర ప్రజలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వాహన మరమ్మతులలో జాప్యం వల్ల నగరం లో ఎక్కడికక్కడే చెత్త పేరుకుపోయే అవకాశం ఉన్నందున, రిపేర్ కోసం షెడ్డు కు వచ్చే వాహనా లను ఎప్పటికప్పుడు రిపేర్ చేసి పంపిం చాలని అన్నారు.ఈ సందర్భంగా మరమ్మత్తుల కోసం వచ్చిన వాహనాల నమోదు రిజిష్టర్ ను మేయర్ పరిశీలించారు.

వడదెబ్బతో వృద్ధురాలు మృతి



నవతెలంగాణ-ఆత్మకూర్

మండుతున్న ఎండలకు వేడి గాడ్పులకు తట్టుకోలేక వడదెబ్బకు గురైన వృద్ధు రాలు మృతిచెందిన సంఘటన ఆత్మకూరు మండల గూడెప్పాడ్ గ్రామంలో చోటు చేసుకుంది. గురువారం పరికి మల్లమ్మ వయసు 80 ఉదయం అందరితోకలిసి భోజనం చేసి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న ఆమెకు మండుతున్న ఎండలతో పటు వడగాడ్పులు రావడం తో వాంతులు విరోచనాలు అయ్యాయని బంధువులు తెలిపారు. వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మతి చెందినట్టు తెలిపారు. మృతురాలికి కుమారుడు,కూతుర్లు ఉన్నారు.


బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కషి చేయాలి అని మండల సమన్వయ కమిటీ సూచించింది. పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈనెల 25న నియోజకవర్గ స్థాయి పార్టీ ప్రతినిధుల సభకు పర్వతగిరి మండలంలోని అన్ని గ్రామాలలో 10 గంటలకు పార్టీ జెండాలను పతాకావిష్కరణ చేసి వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో ప్రతినిధుల సభకు హాజరుకావాలని కోరారు. అనంతరం కొంకపాక, చౌటపల్లి హట్యా తండా, శ్రీనగర్ గ్రామాలలో మండల సమన్వయ కమిటీ, గ్రామాల ఇన్చార్జులు, గ్రామసమన్వయకమిటీ, అనుబంధ సంఘాలతో 100 ఓట్ల బాధ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, 100 ఓట్ల బాధ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం

నెక్కొండ :మండలం పెద్దకొర్పోలు గ్రామం నుండి వెంకట్ నాయక్ తండా వరకు మంజూరైన బీటీ రోడ్డు నిర్మాణ పనులను గురువారము సర్పంచులు మహబూబ్‌పాషా, వెంకట్ నాయక్ తండా సర్పంచ్ దారవత్ కల్పనారమేష్ ప్రారంభించారు. సర్పంచ్లు, గ్రామ, తండ వాసులు బీటీ రోడ్డు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కతజ్ఞ తలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సుకన్య చెన్నారెడ్డి , ఉప సర్పంచులు ఇంద్రసేన రెడ్డి, రవి, మాజీ సర్పంచ్ పద్మ కుమారస్వామి, వార్డు సభ్యులు కుమారస్వామి, అనిత సజ్జన్, అంబాల శ్రీనివాస్, సొసైటి డైరెక్టర్ రాంచందర్, మాలు, లింగు, దయ్యాల బిక్షపతి పాల్గొన్నారు.


కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్



నవతెలంగాణ-కొడకండ్ల

కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ పుష్కూరి శోభారాణి సంపత్ రావు అన్నారు. గురువారం మండలంలోని లక్ష్మక్కపెల్లి గ్రామంలో ఎంపీపీ జ్యోతితో కలిసి రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల సౌకర్యార్థం కార్పొరేట్ వైద్యం చేసుకోలేనందున వారి కోసం గ్రామాలలో ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని, గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రామకోటి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కృష్ణమాచార్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ



నవతెలంగాణ-చిన్నగూడూరు

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై సంతోష్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ కార్యాలయాలకు, వివిధ అవసర నిమిత్తం కొరకు అనుమతులు తీసుకొని ఇసుక రవాణా చేసుకోవాలన్నారు. ఆకేరు వాగు పరిసర ప్రాంతాలను పరిశీలించి జేసీబీతో కందకాలను తవ్వించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా జరపాలి

సభాస్థలిని పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రచారంతో పాటు ఈనెల 25న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించే నియోజకవర్గ స్థాయి ప్లీనరీ పండుగ వాతావరణాన్ని తలపించాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కార్యకర్తలకు సూచించారు. గురువారం మండల కేంద్రంలో గల బృందావన్ గార్డెన్ సమీపంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించే ప్లీనరీ సభాస్థలిని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయి ప్లీనరీలో ప్రతిపల్లె నుండి కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యేలా దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం కేసీఆర్ హయాంలో తెలంగాణలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఆవిర్భావ వేడుకల ప్లీనరీని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పి ఫ్లోర్ లీడర్ పుష్కూరి శ్రీనివాసరావు, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, మండల కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ ఇన్చార్జి చిక్కుడు రాములు, మండల ఉపాధ్యక్షుడు పాము శ్రీను, పాలకుర్తి సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అబ్బాస్ అలీ, వల్మిడి సర్పంచు సైదులు, ఉపసర్పంచ్ నీరటి సోమయ్య పాల్గొన్నారు.

ఖరీఫ్ పంటలకు సాగునీరు అందించాలి


ఎమ్మెల్సీ కడియం శ్రీహరి



నవతెలంగాణ-లింగాలఘనపురం

ఖరీఫ్ పంటకు సాగునీరు అందించే విధంగా, పూర్తి కాని కాలువ నిర్మాణం పనులను వెంటనే పూర్తిచేసి లింగాలగణపురం మండలంలోని పలు గ్రామాలకు సాగునీరు అందించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండలోని చింతచెట్టు క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ సీఈ రమేష్ బాబు, మండల బీఆర్ఎస్ నేతలు, సంబంధిత అధికారులతో సమీక్ష ఏర్పాటు చేసి ఈ ఖరీఫ్ పంటకు సాగునీరు అందించే విధంగా పూర్తి కాని కాలువ నిర్మాణం పనులను వెంటనే పూర్తిచేసి లింగాలగణపురం మండలంలోని పలు గ్రామాలకు సాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దుంబాల భాస్కర్ రెడ్డి, మార్పు శ్రీనివాస్‌రెడ్డి, చౌదరపల్లి విజయ్‌భాస్కర్, పుట్ట సిద్దులు, యాదమ్మ, సుగుణయ్య,ఎదునూరి వీరన్న, ఎడ్ల రాజు,సోమనబోయిన మల్లేశం, బండ చంద్రమౌళి, గొరిగె మదర్, వేముల క్రిష్ణా రెడ్డి, మీసాల క్రిష్ణ, కూకట్ల మల్లయ్య,మాదరబోయిన సిద్దులు, శనిగరం సోమయ్య, చంద్రయ్య, కేలపు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

గ్రంథాలయ అభివృద్ధికి జెడ్పీటీసీ విరాళం



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని కుందారం గ్రామంలో గ్రామ యువకుల కోరిక మేరకు బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి గ్రామశాఖ గ్రంథాలయం అభివృధి కోసం 50వేల రూపాయలు ఆర్థిక సహాయం గురువారం అందజేయడం జరిగింది.గ్రామప్రజలు, విద్యార్థులు, యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, మండల అధ్యక్షుడు బస్వగానీ శ్రీనివాస్, దిశ కమిటీ సభ్యులు భాగ్య లక్ష్మీ, సీనియర్ నాయకులు నర్సింగ రామకృష్ణ, గుర్రం బాలరాజు, కుందారం గ్రామ అధ్యక్షులు ఆగరాజు, సీనియర్ నాయకులు అంతగల్ల రామ చందర్, యకన్న, గోపాల దాసు ఉపేందర్, పాక్స్ డైరెక్టర్ లు జయ ప్రతాప్ రెడ్డి, పలమకుల యకాన్న, వార్డు సభ్యులు నేతలు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎంపీటీసీల ఫోరం జిల్లా కన్వీనర్ రవీందర్



నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్రంలోని పేదల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీటీసీల ఫోరం మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ బానోత్ రవీందర్ నాయక్ అన్నారు. మండలంలోని రెడ్డికుంట తండాకు చెందిన బానోత్ బుల్లికి మంజూరైన 60 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును గురువారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, సీఎం కేసీఆర్ పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యసేవలు అందించాలనే ఉద్దేశ్యంతో సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందిస్తున్నారని తెలిపారు. అర్హులైన వారు ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, పసులేటి వెంకట్రామయ్య, బానోత్ సోమన్న, బానోత్ జామ్లు, బానోత్ వెంకన్న, బానోత్ సీతా పాల్గొన్నారు.

తాటి చెట్టుపై నుండి పడి గీతా కార్మికుడికి గాయాలు



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన కందుల యాదయ్య వృత్తిలో భాగంగా గురువారం తాటిచెట్టు ఎక్కేందుకు వెళ్లాడని కుటుంబ సభ్యులు తెలిపారు. తాటిచెట్టు ఎక్కిన యాదయ్య ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న బావిలో పడడంతో బలమైన గాయాలు అయ్యాయని తెలిపారు. యాదయ్యకు మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఆసుపత్రికి తరలించారని తెలిపారు. తాటి చెట్టు పైనుండి పడిన యాదయ్యను కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మూల మహేష్‌గౌడ్ పరామర్శించారు. యాదయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకునేందుకు వెంటనే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన సర్పంచ్



నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని నరసింగాపురం గ్రామంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుసహకారంతో మంజూరైన సీఎం ఆర్ఎఫ్ చెక్కును గురువారం స్థానిక సర్పంచ్ ముత్యం ధనమ్మకు లక్ష రూపాయల చెక్కును అందచేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రంజాన్ గిఫ్ట్‌ప్యాక్‌లను పంపిణీ చేసిన ఎంపీపీ




నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లిం కుటుంబలకు అందిస్తున్న గిఫ్ట్ ప్యాకెట్లు గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఎంపీపీ చేపూరి మౌనిక చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల సమ్మెపై ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలి



నవతెలంగాణ-బయ్యారం

ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య గురువారం మండలంలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.మండల కేంద్రంలో ఐకేపీ వీఓఏల దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. వీఓఏలకు ఉద్యోగ భద్రతతో పాటు భీమా సౌకర్యం కల్పించి వారి న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని కోరారు. మండల కేంద్రానికి చెందిన పొంగులేటి, కోరం వర్గీయుల యువ నాయకుడు తునికిపాటి క్రాంతి-భవానిలకు ఇటీవల కుమార్తె జన్మించగా వారి స్వగృహానికి వెళ్ళి చిన్నారిని ఆశీర్వదించారు. మండలంలోని మిర్యాల పెంట గ్రామపంచాయతీ పరిధిలో ప్రారంభం కానున్న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై క్రీడా కారులను పరిచయం చేసుకున్న అనంతరం మొదటగా తలపడనున్న సాంబతండా-పందెం జట్ల మధ్య రసవత్తరంగా సాగుతున్న పోరును ప్రేక్షకులతో కలిసి వీక్షించారు. ఈ కార్యాక్రమంలో సర్పంచులు పోలేబోయిన వెంకటేశ్వర్లు, గలిగె వెంకన్న, పూసం రమేష్, చింత రమణ, ఎంపీటీసీలు సనప సోమేష్, నాయకులు రాము, పూనెం సురేందర్, రాసమళ్ళ నాగేశ్వరరావు, పెద్దినేని వెంకటేశ్వరరావు, నంధగిరి భద్రయ్య, సంకు సత్తిరెడ్డి, వున్నం రామారావు, సుమన్, బోగ్గారపు నాగేశ్వర రావు, పగడాల శ్రీను, తొట్టి అశోక్, సీహెచ్.వెంకన్న, రాందాస్, క్రాంతి, మడుగు సాంబమూర్తి,తాటి బిక్షం, నాగార్జున, ఆముదాల ప్రసాద్, రావూరి సతీష్, ప్రసన్న కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


గార్ల : గత నాలుగు రోజులుగా ఐకెపి వివోఏలు సమస్యల పరిష్కారానికి నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం ప్రభుత్వానికి వివోఏల పై ఉన్న నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ మండిపడ్డారు. వివోఏల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా తెలంగాణ ఐకెపి ఉద్యోగుల సంఘం(సీఐటీయూ) అధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్‌లో చేపట్టిన నిరవధిక దీక్ష గురువారం నాల్గవ రోజుకు చేరుకున్న సందర్భంగా సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడారు. చాలీచాలని వేతనాలతో స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్న వివోఏలు ప్రభుత్వం ఎప్పటికైనా జీతాలు పెంచుతుందనే నమ్మకంతో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు.తెలంగాణ వస్తే పోరాటాలు చేయకుండానే వేతనాలు పెంచి సమస్యలను పరిష్కరిస్తామని పదే పదే చెప్పిన సియం కేసీఆర్ గత కొన్ని రోజులు వ్యయ,ప్రయాసలతో నిరవధిక సమ్మె చేస్తున్న మహిళలైన వివోఏల సమస్యలు సియం కేసీఆర్‌కు పట్టావా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో అమలు చేయడంలో తమ వంతు పాత్ర పోషిస్తున్న వివోఏల సమస్యలు పరిష్కరించేంత వరకు వారి పోరాటాలకు అండగా ఉంటామని తెలిపారు. వివోఏల సమ్మెకు టివివి రాష్ట్ర కార్యదర్శి జంపాల విశ్వ, టిటిఎఫ్ రాష్ట్ర నాయకులు యం.శివ, వివిధ ఉపాధ్యాయసంఘాల నాయకులు యం.రామచంద్రు, వీరు, ఐద్వా నాయకులు ఎ.సత్యవతి, ఉమా తదితరులు సంఘిబావం తెలిపి దీక్షలో పాల్గొన్నారు. ఎపియం సత్యనారాయణ, సిసిలు ధనలక్ష్మీ, లక్‌పతి, కోటేశ్వరి, భాగ్యమ్మలు దీక్ష శిబిరానికి వెళ్ళి పరామర్శించారు. దీక్షలో పాల్గొన్న వారిలో వివోఏల సంఘం రాష్ట్ర, మండల నాయకులు కందుల శోభ, మండల అధ్యక్ష,కార్యదర్శులు, బోళ్ళ ఉమా, మోడెం వినోద, అనిత, కల్పన, సరిత, శ్రీజ, సునీత, లక్ష్మి, సరోజ, రజిని, స్వప్న, శారద, జ్యోతి, వీరలక్ష్మి, మనోహర్, మాంగ్యా రమేష్, వెంకటేష్, సైదులు, రామ, అరుణ తదితరులు ఉన్నారు.


గూడూరు: అర్హులైన విఓఏలను సిఏలుగా నియమించాలని కోరుతూ మండలంలో విఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాలుగవ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు దారం శ్రీలత, కోశాధికారి మల్లె పోయిన శ్రీలత, 65 మంది విఓఏలు, క్లస్టర్‌బాధ్యులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : వివోఎల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎంపీటీసీల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు తుళ్ల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండల కేంద్రంలో వివోఎల సమ్మె నాల్గవ రోజుకు చేరుకుంది. గురువారం సంఘీ భావం తెలిపి మాట్లాడుతూ కొన్ని ఏళ్ల నుండి వీరు చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని, గ్రామాలలో మహిళ సంఘాల సంబంధించిన గ్రూపుల రికార్డులు రాస్తూ వారికి తగిన లోన్లు ఇప్పిస్తూ నుండి బకాయిగా ఉన్న వారిచే రికవరీ చేస్తూ అవగాహన కల్పిస్తూ ప్రభుత్వం కల్పించిన ప్రతి పథకాన్ని గడప గడపకు చేరవేసేదే వివోఏలని వారికి సమాన పనికి సమాన వేతనం అంది ఇవ్వాలన్నారు. వెంటనే వీరిని సెర్ఫ్ ఉద్యోగులుగా నియమిస్తూ అర్హులైన వారికి సీసీలుగా పదోన్నతులు కల్పించాలని, బీమా సౌకర్యం కల్పించి వీరి కుటుంబం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివోఏలు బిరు యాకయ్య గుగులోతు హనుమంతు, నసిహతు బేగం, శ్వేత, మంజుల, స్వప్న హైమా, సరిత, విజయలక్ష్మి, ఉష, ఉపేందర్, అశోక్ వివిధ గ్రామాల వివోఏలు పాల్గొన్నారు.

అర్హులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి







సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా డిమాండ్

నవతెలంగాణ-బయ్యారం

అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ప్రదర్శనగా తాహసిల్దార్ కార్యాలయంకు వెళ్లి తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసిల్దార్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి జగ్గన్న, బయ్యారం సంయుక్త మండల కార్యదర్శి బిల్లా కంటి సూర్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రాగానే రాష్ట్రంలో ఉన్న ఇల్లు లేని పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇస్తామని ప్రకటించగా ఆ ఇండ్ల కోసం లక్షలాది మంది ప్రజలు ఎదురు చూస్తుంటే కేసీఆర్ మాత్రం వందల సంఖ్యలో ఇళ్ల నిర్మాణం చేసి పేదల ఆశలపై నీళ్లు చల్లారని అన్నారు. దీంతో సొంత ఇంటి కల కలగానే మిగిలే పరిస్థితి ఉందన్నారు. సొంత జాగా ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు, కేంద్రం ఐదు లక్షలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు.సొంత జాగా లేని పేదలకు ప్రభుత్వం వారికి జాగాలను కేటాయించి వారికి ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలన్నారు. అలానే గత ప్రభుత్వాలు తెల్లరేషన్ కార్డు కలిగిన పేదలందరికీ తొమ్మిది రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా అందజేస్తే కేసీఆర్ ముక్కీ, మూలిగిన బియ్యం ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా తెల్ల రేషన్ కార్డు కలిగిన పేదలందరికీ 12 రకాల నిత్యవసర సరుకులు 10 కేజీల సన్న బియ్యం ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. అలానే వృద్ధ, వితంతు, వికలాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్ వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఉమ్మగాని సత్యం, నూతక్కి మధుసూదన్ రావు, పూజల లచ్చయ్య, కస్తాల శ్రీను, నాయకులు కొలిపాక రవి, బత్తుల ధనంజయ, గుర్రం పూర్ణచంద్రారెడ్డి, ముత్యాల భద్రయ్య, జానీ,శ్రీను పాల్గొన్నారు.

కొత్తగూడ : అర్హులైన నిరుపేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా కొత్తవాడ గంగారం మండలాల సహాయ కార్యదర్శి ల్యాదల్ల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇల్లు లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని కోరుతూ గురువారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 సంవత్సరాల రాష్ట్ర ప్రభుత్వ పాలనలో కంటి తుడుపు చర్యగా అక్కడక్కడ ఇండ్ల నిర్మాణం చేసి అవి పేదలకు అప్పజెప్పకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ఎత్తుగడలో భాగంగా సొంత స్థలం ఉన్న వారికి మూడు లక్షలు ఇస్తామని హామీ ప్రకటనలు తప్ప నిర్దిష్ట విధివిధానాలను ప్రకటించకపోవడం రాష్ట్ర ప్రభుత్వ అవకాశవాదాన్ని అర్థం చేసుకోవాలని ప్రజలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే మూడు లక్షలు సరిపోవని ఐదు లక్షలు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం మరో ఐదు లక్షలు కేటాయించి అర్హులకు పక్కా ఇళ్ళు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈనెల 24న జిల్లా కేంద్రంలో జరుగు ఆందోళన కార్యక్రమంలో ఇల్లు లేని పేదలంతా పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కంగాల పాపయ్య, సునీల్, రాజు, ప్రసాద్, లక్ష్మి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : ఇల్లు లేని నిరుపేదలకు డబల్ బెడ్‌రూమ్ ఇండ్లుతక్షణమే ఇవ్వాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా నెల్లికుదురు, నరసింహులపేట, చిన్నగూడూరు మండలాల సంయుక్త కార్యదర్శి ఇరుగనిల్ అన్నారు. గురువారం నెల్లికుదురు తహసిల్దార్ కార్యాలయం ముందు ఇల్లు లేని నిరుపేదలతో నిరసన తెలిపి అనంతరం తహసిల్దార్ యోగేశ్వర రావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు కావాలని లక్షల మంది దరఖాస్తులు చేసుకొని సంవత్సరాలు గడిచిన రాష్ట్ర ప్రభుత్వం పట్టచ్చుకోవటంలేదన్నారు. మాటలతో కాకుండా చేతల్లో నిరూపించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈనెల 24న జిల్లా కేంద్రంలో జరుగు ఆందోళన కార్యక్రమంలో ఇల్లు లేని పేదలంతా పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మురళి, వెంకటయ్య ప్రశాంత్, మల్లయ్య, స్టాలిన్, తదితరులు పాల్గొన్నారు

పెద్దవంగర : అర్హులైన పేదలకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, ఇంటి నిర్మాణం కోసం స్థలం ఉన్న పేదలకు రూ.10 లక్షలు ఆర్థిక సహాయం అందించాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా సబ్ డివిజన్ కార్యదర్శి చింత నవీన్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం తహసీల్దార్ రమేష్ బాబుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా 10 లక్షలు అందించాలన్నారు. ఎన్నికల ముందు కేసీఆర్ అర్హులైన వాళ్లందరికీ డబల్ బెడ్ రూములు ఇల్లు ఇస్తామని, దళితులకు 3ఎకరాల భూమి ఇస్తామని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక ఏ ఒక్కొక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ నాయకులు పూల్సింగ్, మల్లేష్, యాదగిరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంతో పనిలేదు... రాష్ట్ర ప్రభుత్వమే కొంటది : ఎమ్మెల్యే రాజయ్య




నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

తెలంగాణ రైతులు యాసంగిలో పండించే మొత్తం ధాన్యాన్ని ప్రతిగింజ కూడా కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే కొంటదని,రైతాంగానికి సీఎం కెసిఆర్ భరోసా ఇచ్చారని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. మండలంలోని నమిలిగొండ, తాటికొండ గ్రామంలో సేర్ప్, డీఆర్డీఏ, ఐకేపీ మహిళా సంఘాలైన శ్రీరామ,శ్రీలక్ష్మి, శ్రీసాయి ఆధ్వర్యంలో గురువారం యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం కవిత, రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని డాక్టర్ ప్రణీత ఆధ్వర్యంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవితో కలిసిప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ డ్యాగల ఉప్పలస్వామి, చల్లా ఉమాదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏగ్రేడ్ వరి రకానికి రూ.2060, సాధారణ వరి రకానికి రూ. 2040 కొనుగోలు చేస్తానని తెలిపారు. ప్రతీ గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి, రైతులు పండించిన ధాన్యాన్ని ఆఖరి గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని సీఎం కేసీఆర్ చెప్పినట్లు తెలిపారు. మద్దతు ధరకే కొనుగోలు కొంటదని, రైతులు ఎవ్వరూ కూడా ఆందోళన చెంది తక్కువ ధరకు దళారులకు ధాన్యం అమ్ముకోవద్దని భరోసా ఇచ్చారు. ధాన్యం రవాణా ఇబ్బందులు తలెత్తకుండా విశ్వనాథపూర్ మీదుగా వెళ్లేందుకు బీటీ రోడ్డు నిమిత్తం రూ. 5లక్షలు, ఐకేపీ మహిళా సమాఖ్యకు రూ. 5లక్షలు ఇస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో ఏ ఒక్కరు కంటిచూపు సమస్యలతో బాధపడకూడదనే లక్ష్యంతో సీఎం కేసీఆర్, ఆరోగ్య తెలంగాణలో భాగంగా కంటి వెలుగును తెచ్చినట్లు వివరించారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి చల్లా సుధీర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ గుజ్జరిరాజు, వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, సర్పంచ్ సురేష్ కుమార్, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ ఉప సర్పంచ్ చందు, ఏట చంద్రన్ కుమార్, మండల ప్రచార కార్యదర్శి మోటం ప్రభాకర్, రైతు సమన్వయ సమితి కో-ఆర్డినేటర్ పురుమాని ఐలోని, గ్రామ శాఖ అధ్యక్షుడు కోల హరిక్రిష్ణ, పంచాయితీ కార్యదర్శి జిల్లేల శేఖర్, ఐకేపీ మహిళా సంఘాల నాయకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ

లింగాలఘనపురం : ఈ యాసంగిలో పండించిన ధాన్యాన్ని మొత్తం కూడా కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తుందని తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి సిఎం కెసిఆర్ భరోసా ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. గురువారం మండలం కళ్లెం గ్రామంలో కళ్లెం పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే యాసంగి ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య లాంఛనంగా ప్రారంభించారు. మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన 33 మంది లబ్ధిదారులకు రూ. 33,03,828 రూపాయల విలువైనకళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకువచ్చే ముందరనే రైతులుమంచిగా ఆరబెట్టుకొని తేమశాతం 17 శాతం ఉండే విధంగా చూసుకొని తీసుకురావాలని రైతులకు సూచించారు. ఎండాకాలం ఉంది కావున కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగునీటి సదుపాయాన్ని ఏర్పాటు చేస్తూ నీడ కోసం డేరాలు కూడా ఏర్పాటుచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఉపేందర్, తహశీల్దార్ అంజయ్య, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, నాగేందర్, శ్రీవారి, విష్ణు, రవి, ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు, సంబంధిత శాఖల అధికారులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ఎన్డీ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన జరపండి

నవతెలంగాణ-బయ్యారం


సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆవిర్భావ వేడుకలను గ్రామ గ్రామాన జరపాలని, 1969 ఏప్రిల్ 22న నయా రివిజనిజాన్ని తుత్తునీయలు చేసి సీపీఐ (ఎంఎల్) ఆవిర్భవించిందని, నయా రివిజనిస్టు పార్లమెంటు సిద్ధాంతాలను ఓడించి విప్లవకారులు విడివడి 54 సంవత్సరాలు అవుతుందని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని వెంకట్రాంపురం దొరన్న స్మారక భవనంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. వ్యవసాయక విప్లవమే మన కీలక కర్తవ్యం, దున్నేవానికి భూమి అనే విధానమే మన ప్రధాన నినాదమని, దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథా మార్గమే నాటికి నేటికి ఈ వ్యవస్థ మార్పుకు శిరోధర్యం అన్నారు. అయితే కొంతమంది అతివాద, మితవాద పెడదోరనులకు గురవుతూ పార్టీలను అనేక చీలికలకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ ఈ ధోరణి అంతం కాలేదని ఈ పరిస్థితిని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. ఈనాటికీ దేశలో ప్రధానంగా మితవాదం ప్రమాదకరంగా ఉందని, దీనికి వ్యతిరేకంగా బలమైన రాజకీయ సిద్ధాంత పోరాటం నిర్వహించి ఓడించాలని, ఈ వ్యవస్థ మార్పుకు దీర్ఘకాలిక ప్రజా యుద్ధ పంథానే సరైన మార్గమని మార్క్సిస్ట్ మహోపాధ్యాయులు స్పష్టపరిచారన్నారు. సమ సమాజ స్థాపన కొరకు సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ ఆవిర్భావ పోరాటస్ఫూర్తితో ముందుకెళ్లాలని కార్యకర్తలకు విప్లవ శ్రేణులకు, విప్లవ అభిమానులకు పిలుపు నిచ్చారు.

పీఏసీఎస్ చైర్మన్ రాజీనామా చేయాలి : రమేష్

నవతెలంగాణ-కొత్తగూడ

గత వారం రోజులుగా అవినీతి ఆరోపణలు ఎదుర్కుంటున్న పోగుళ్లపల్లి పిఎసిఎస్ చైర్మన్ దేసిడి శ్రీనివాస్ రెడ్డి తక్షణమే రాజీనామ చేయాలని కిసాన్ మజ్దూర్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఉల్లేంగుల రమేష్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సొంత పార్టీ క్యారెక్టర్లే అవినీతిని సహించలేక రాజకీయాలకతీతంగా ప్రతిపక్ష డైరెక్టర్లతో కలిసి అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం అవినీతికి అడ్డుకట్ట వేసినట్టేనన్నారు. ఒడిసిఎంఎస్ ఉమ్మడి జిల్లా వైస్ చైర్మన్‌గా ఉన్నటువంటి మీరు తక్షణమే రాజీనామా చేయాలని లేకుంటే కొత్తగూడ, గంగారం మండలాల ప్రజలు, రైతులు రాజకీయ బహిష్కరణ చేస్తారన్నారు. తక్షణమే ప్రజల ముందు తప్పు ఒప్పుకొని మీ పదవులకు బేషరతుగా రాజీనామా చేస్తూ క్షమాపణలు చెప్పాలన్నారు. ఆయన వెంట కిసాన్ మస్దూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముసుకు వెంకన్న పాల్గొన్నారు.

డీఈవో పాఠశాల ఆకస్మిక సందర్శన



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను గురువారం డీఈవో రామారావు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సంవత్సరీక పరీక్షల నిర్వహణ తీరుపై విద్యార్థులను, పరీక్షలు రాసే విధానాన్ని, క్రమశిక్షణ విధానాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు నాంది ఈ సంవత్సరీక పరీక్షలేనన్నారు. మధ్యాహ్న భోజన వంటను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయ కుమారి, ఉపాధ్యాయులు గాయత్రి, రమణమ్మ, జ్యోతి, మంగయ్య, మధు పాల్గొన్నారు.

సేవాలాల్ ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-గార్ల

మండలంలోని రాంపురం పంచాయతీ పరిధిలోని కొత్త తండాలో నూతనంగా నిర్మిస్తున్న బంజారాల ఆరాధ్య దైవమైన శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ ఆలయ నిర్మాణానికి రైల్వే విశ్రాంత ఉద్యోగి భూక్య కస్నానాయక్ గురువారం ఆలయంలో పూజలు నిర్వహించి 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆలయ పూజారికి రాఠూర్ మహరాజ్‌కు అందజేశారు. సేవలాల్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆలయ నిర్మాణ కమిటీని అభినందించారు.ఈ కార్యక్రమంలో కస్నానాయక్ వెంట లాయర్ భూక్య హరినాయక్, ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ తునగర్ విజయ్, గంగావత్ లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


గురుకుల ప్రవేశ పరీక్ష నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల (బాలికల) విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశానికి ఈ నెల 23 ఆదివారం ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1గంట వరకు వీ టీజీసెట్-23 నిర్వహించబడుతుందని ఇనుగుర్తి సాంఘీక సంక్షేమ గురుకుల(బాలికల) ప్రిన్సిపల్ జి.విజయలలిత ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షకు హాజరు అవుతున్న విద్యార్థులు ఉదయం 9 గంటల వరకు రెండు మాస్కులు, శానిటైజర్, వాటర్ బాటిల్, హాల్ టికెట్, విద్యార్థి యొక్క ఆధార్ కార్డు జీరాక్స్, బ్లూ, బ్లాక్ పాయింట్ పెన్నులు మొదలైన వస్తువులతో సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, ప్రతి ఒక్కరూ మాస్కు భౌతిక దూరం పాటించాలని తెలిపారు.విద్యార్థులందరు తమ యొక్క హాల్ టికెట్‌లో సెంటర్ పూర్తి వివరాలు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల (బాలికల) పాఠశాల/కళాశాల, ఇనుగుర్తి గ్రామపంచాయితీ, గ్రామం ఇనుగుర్తి మండలం కేసముద్రం. జిల్లా మహబూబాబాద్ ఉన్నవారు మాత్రమే ఇనుగుర్తి టిఎస్‌డబ్ల్యుఆర్ఎస్ సెంటర్‌లో పరీక్షకు హాజరుకావాలని పేర్కొన్నారు.

హరితహారానికి మొక్కలని సిద్ధం చేయాలి

అదనపు కలెక్టర్ ప్రఫూల్ దేశాయ్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్


నర్సరీల్లో డిమాండ్‌కు అనుగుణంగా మొక్కలను సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ ప్రఫూల్‌దేశాయ్ సూచించారు. గురువారం మండలకేంద్రంతో పాటుగా రాఘవాపూర్, శివునిపల్లి గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, రెండో విడత కంటి వెలుగు శిబిరాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని, ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. మన ఊరు, మనబడి కార్యక్రమంలో భాగంగా నిర్వహించబడుచున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, మొక్కల పెంపకంపట్ల అప్రమత్తత అవసరమని తగు జాగ్రత్తలు వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రాంరెడ్డి, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా.రవీందర్ గౌడ్, డా. అశోక్ కుమార్, తహసిల్దార్ పూల్ సింగ్, ఈఓ సత్యనారాయణ, శ్రీకాంత్, టీఏ జాంబ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో కాడెద్దు మృతి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

విద్యుదాఘాతంతో కాడెద్దు మృతి చెందిన ఘటన గురువారం మండల పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తొర్రూరు పట్టణానికి చెందిన దార దేవేందర్ రావుకు మండలంలోని మడిపల్లి శివారులో వ్యవసాయ భూమి ఉంది. సదరు వ్యవసాయ క్షేత్రంలో పశువులు మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్ తీగకు కాడెద్దు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. కాడెద్దు విలువ రూ. 50వేలు ఉంటుందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఘటనస్థలిని మండల పశు వైద్యాధికారి తేజావత్ వెంకన్న సందర్శించి పంచనామా నిర్వహించారు. విద్యుత్ అధికారులకు సమాచారం అందించి నష్టపరిహారం అందేలా చూస్తామని వైద్యాధికారి తెలిపారు.





అల్లకొండకు దళితరత్న అవార్డు



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అల్లకొండ రాజుకు హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితల సతీష్‌కుమార్ దళితరత్న అవార్డును, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆల్లకొం డ రాజును ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం అల్ల కొండ రాజు మాట్లాడుతూ పనితీరును గుర్తించి, దళిత రత్న అవార్డు ఇచ్చినందుకు దళిత నాయకులకు, ముఖ్యంగా హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్, అంబేద్కర్ సంఘం నాయ కులు, బీఆర్ఎస్ నాయకులకు కతజ్ఞతలు తెలిపారు.

ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు దరఖాస్తులు

జీడబ్ల్యుఎంసీ ఇంచార్జ్ కమిషనర్ ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో పాల్గొనుటకు బల్దియా పరిధిలోని బాల బాలికల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వరంగల్ కలెక్టర్, ఇంచార్జ్ కమిషనర్ ప్రావీణ్య నేడోక ప్రకటనలో పేర్కొన్నారు. మే ఒకటి నుంచి 31వరకు బల్దియా లోని ఇండోర్ స్టేడియం లో జూడో, బ్యామేంటిన్, టేబుల్ టెన్నిస్, చెస్, యోగా, క్యారం లలో ఉచితం గా నిర్వహించే క్రీడాంశాలకు గాను ఆసక్తి గల 14 ఏళ్ల లోపు గల బాల బాలికలు ఈ నెల 30లోగా జిడబ్ల్యు ఎంసీ ఆవరణలోని ఇండోర్ స్టేడియం లో దరకాస్తూ చేసుకోవాలని అన్నారు. మరిన్ని వివరా లకు డి ఎఫ్ ఓ , స్పోర్ట్స్ డైరెక్టర్ 970 1999668 నంబరులో సంప్రదించాలని కోరారు.

మృతుల కుటుంబాలను ఆదుకుంటాం

నవతెలంగాణ-ఆత్మకూర్

మండలంలోని చౌళ్లపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యానికి గురై చనిపోయిన కుక్కమూడి స్వామి కుటుంబాన్ని గురువారం ఎంపిటిసి లో ఫోరం జిల్లా నాయకులు బొమ్మగాని భాగ్య రవి పరామర్శించి బియ్యం అందజేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి మీ కుటుంబానికి అన్నివిధాలా ఆదుకుంటామని భరోసానిచ్చారు. పార్టీ కోసం పనిచేసేవారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకొని సంక్షేమ పథకాలను అందిస్తామని అన్నారు. బొమ్మగాని భాగ్య రవి గౌడ్ తో పటు ఉపసర్పంచ్ పూజారి స్వప్న రాజ్ కుమార్,జాతర చైర్మన్ గుండెబోయిన రాజన్నమరిగిద్దె రాజేశ్వర్ రావు తదితరులు ఉన్నారు.

రైతుపై కేసునమోదు : ఎస్ఐ

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండలం నుండి వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కు వెళ్లే ప్రధాన రహదారి పై కామారం గ్రామనికి చెందిన రైతు రోడ్డు పై మొక్క జొన్నలు ఆరబోసి ప్రమాదానికి కారకుడైన రైతు పై ఆత్మకూరు ఎస్సై అనిల్ కుమార్ కేసు నమోదు చేసారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పోలీస్ కమిషనర్ హెచ్చరికలను బేఖాతరు చేస్తూ కామారం రైతు ఎలగొండ కుమా రస్వామి, దీప రోడ్డుపై మక్కలు ఆరపోయడంతో వరంగల్ నుండి ఆత్మకూరు వైపు వస్తున్నా వాహనదారుడు అందులో పడి గాయాల పలు అవుతున్నారని పోలీస్ లకు ఫిర్యాదు అందడంతో వెంటనే రోడ్డును పరిశీలించి మక్కలు ఆరబోసిన రైతు పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని విద్యార్థి మృతి



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ బస్ స్టేషన్ లో గురువారం జరిగిన ప్రమాదంలో ఓ విద్యార్థి మతి చెందాడు. కుటుంబ స భ్యుల కథనం ప్రకారం కాశిబుగ్గ సొసైటీ కాలనీకి చెం దిన సారంగపాణి -మల్లికా దంపతులకు ఇద్దరు కూతు ళ్లతోపాటు చరణ్ (17)అనే కుమారుడు ఉన్నా డు. చర ణ్ ఇటీవలే పదవ తరగతి పరీక్షలు రాశాడు. గురువా రం మధ్యాహ్నం వరంగల్ బస్ స్టేషన్ లో చరణ్ నడు స్తూ వెళ్తుండగా నిజామాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు రివర్స్ తీస్తున్న క్రమం లో చరణ్ కు ఢీకొంది. దీంతో ఆయన అక్కడికక్కడే మతి చెందారు. పోస్టుమార్టం నిమిత్తం మతదేహాన్ని ఎంజీఎం కు తరలించారు.

యాలాద్రిపై సస్పెన్షన్ ఎత్తివేత

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని చింత నెక్కొండ మాజీ ఎంపిటిసి,ఉద్యమకారుడు దబ్బెట యాలాద్రి ఇటీవల పలు ఆరోపణలతో బీ ఆర్ ఎస్ పార్టీ నుండి సస్పెండ్ అయ్యా రు. కాగా వాస్తవ ఆధారాలు,పరిశీలన చేశారు.తదుపరి విచారణ చేపట్టారు బీ ఆర్ ఎస్ మండల పార్టీ ఉద్యమకారుడు యాలాద్రిపై సస్పెన్షన్ ఎత్తివేసినట్లు మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్ గురువారం స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో మాజీ జెడ్పీటిసి పంతులునాయక్, ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి వెంకటేశ్వర రావు,వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు,రైతు సమన్వయ కమిటీ మండల అధ్య క్షుడు చిన్నపాక శ్రీనివాస్, ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ ఏకాంతం,ఐనవోలు దేవస్థానం కమిటీ డైరెక్టర్ బండి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలకి అండగా ప్రభుత్వం

నవతెలంగాణ-నడికూడ

గత ఏడాది వడగళ్లవానకు పంట నష్టపోయిన నడికూడ, రాయపర్తి, వరికో ల్ గ్రామాల రైతులకు పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి సారంగ పాణి, జిల్లా రైతు బంధు కో-ఆర్డినేటర్ బొల్లె బిక్షపతి, ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, జడ్పీటీసీ కోడెపాక సుమలత కరుణాకర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు), వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, రైతు బంధు మండల కో ఆర్డినేటర్ సుధాటి వెంకన్న రైతన్నలకు నష్టపరిహార చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు పక్షపాతి గా నిలిచిన ఘనత సీఎం కెసిఆర్ ది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సమన్వయ కమిటీ సభ్యులు, ఏఈఓ లు, ఏఎంసి, పీఏసీఎస్ డైరెక్టర్స్, రైతు కో ఆర్డినేటర్స్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ నాయకులు, యూత్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

శివాజీ తొందరగా కోలుకోవాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని సూరారంలో ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శెట్టిపల్లి శివాజీ తొందరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు హనుమాన్ దీక్షలో ఉన్న స్వాములతో కలిసి జిల్లా కార్యదర్శి హింగె భాస్కర్ నిర్వహించారు. ఆరె సంక్షేమ సంఘం మండల కార్యదర్శి హింగే రవీందర్ మాట్లాడుతూ శెట్టిపల్లి శివాజీపై దాడిచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంపత్, అశోక్, పున్నం చందర్, సుధాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

23న టిజీ సెట్ ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-కాజీపేట

తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి గురుకులాలలో ఐదవ తరగతిలో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 23 ఆదివారం ఉదయం 11 గంటల నుండి 1 గంట వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడు తుందని జిల్లా సమన్వయ అధికారిని డి.ఉమామహేశ్వరి ఒక ప్రకటనలో తెలిపా రు. పరీక్ష రాసే అభ్యర్థులు వారికి కేటాయించబడిన సెంటర్‌కు పరీక్ష సమయా నికి 1గంట ముందుగా చేరుకోవాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్, కోవిడ్ నిబంధనల ప్రకారం మాస్కు, శానిటైజర్, వాటర్ బాటిల్‌తో పాటు బ్లాక్, నీలి రంగు పెన్ను, పరీక్ష ప్యాడు వెంట తెచ్చుకోవాలన్నారు.

బాధిత రైతులకు అండగా ప్రభుత్వం

నవతెలంగాణ-ఖానాపురం

అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులకు రాష్ట్ర బిఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పటికీ అండగా ఉంటుందని స్థానిక ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు అన్నా రు. ఈ సందర్భంగా గత సంవత్సరం అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రై తులకు పంట నష్టపరిహారాన్ని మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసి న సమావేశంలో అందించారు. మూడు క్లస్టర్ ల రైతులకు పంట నష్టపరి హారంగా రూ.9.34 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ భోగ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్,ఎంపీటీసీలు మర్రి కవిత,బోడ భారతి,సర్పంచులు కాస ప్రవీణ్,కందిక నరేష్, శాఖమూరి చిరంజీవి, బొప్పిడి పూర్ణచందర్ రావు,రైతు కన్వీనర్లు నామాల రవి, జాటోత్ బాలు నాయక్,కర్ర క్రిష్టారెడ్డి, దాసరి రమేష్, బానోత్ శ్రీనివాస్‌నాయక్, బోడ బాలరాజు,వేముల వెంకటేశ్వరరావు,ఋస అశోక్, మర్రి రామస్వామి,బోడ పూలు నాయక్,కోరే రాము ఎఈవోలు సంధ్య, నాగరాణి, సంతోష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో ప్రవేశ పరీక్షకు హాజరు కావాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రభుత్వ గురుకుల విద్యాలయాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతిలో ప్రవేశం కొరకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 23న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించబడునని వరంగల్ వెస్ట్ ప్రిన్సి పాల్ ఏ.హేమలత తెలిపారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వరంగల్ వెస్ట్ బీమారం స్కూల్ నందు ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులు **www.tg.cet.gov.in** ఈ వెబ్ సైట్ ద్వారా హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకుని పరీక్షకు హాజరు కావాలని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు 23వ తేదీన ఉదయం 9 గంటలకు పాఠశాలకు చేరుకోవాలని, పరీక్ష ప్యాడ్, బ్లూ మరియు బ్లాక్ పెన్నులు, వాటర్ బాటిల్, మాస్క్ తమ వెంట తీసుకుని పరీక్ష పరీక్షకు హాజరూ కావాలని తెలిపారు,

కేశవాపూర్‌లో చలివేంద్రం ప్రారంభం

ఎల్కతుర్తి : మండలంలోని కేశవాపూర్ గ్రామంలో, ప్రజలు, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటుచేసేందుకు బాలవికాస కృషి చేయ డం అభినందనీయమని పొన్నాల వెంకటలక్ష్మి ఎర్రగట్టు స్మారక సదనం నుండి దాత పొన్నాల రామయ్య అన్నారు. గురువారం బాలవికాస ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పొన్నాల అరుం ధతి, తీగల కష్ణస్వామి, రాంరెడ్డి, అనసూయమ్మ, విజయలక్ష్మి, హేమలత, పోలు సంపత్, బాలవికాస సంస్థ కో ఆర్డినేటర్లు శ్రీమతి రమ, పద్మలు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీలో నగదు బదిలీ చేయాలి : జీఎంపీఎస్



నవతెలంగాణ-వరంగల్

రెండో విడత గొర్రెల పంపిణీలో అవినీతి తావు లేకుండా నగదు బదిలీ చే యాలని తెలంగాణ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపు నేని నరేందర్‌ను కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య, జిల్లా కార్యదర్శి పరికి మధుకర్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమల అభివద్ధి కోసం గొర్రెల పంపిణీ కార్యక్రమం ప్రారంభించిందని రెండు విడతలుగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించి మొదటి విడత పూర్తయి, రెండో విడత కోసం ఇప్పటికే గొల్లకురుమలు డీడీలు కట్టారన్నారు. మొదటి విడత గొర్రెల పంపిణీలో అనేక లోపల జరిగాయని వాటిని అధిగమించాలంటే నగదుబదిలే ఏకైక మార్గం అని వివరించారు. జిల్లాలో రెండో విడత లో 12,782 మంది లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ చేయాల్సి ఉందని వివరించారు. గొర్రెల పంపిణీ ప్రారంభానికి ముందు ఏ లిస్టు, బి లిస్టు డ్రా చేసినప్పుడు కొంత వెటర్నరీ డాక్టర్ల లోపాల వల్ల కొంతమంది లబ్ధిదారులు పేర్లు తొలగించారని గతంలో లిస్టులో లేని వారి పేరుతో పాటు, ప్రస్తుతం 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరికి గొర్రెల పంపిణీ చేసేలా చూడాలని కోరారు.

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ మాట్లాడు తూ గొల్లకురుమలకు దళిత బంధు మాదిరిగా గొర్రెల పంపిణీ చేసేలా మంత్రి కేటీఆర్ తో మాట్లాడి గొల్లకురుమలకు న్యాయం జరిగే విధంగా చూస్తానని హామీ ఇచ్చా రు. విలీన గ్రామాల గొల్లకురుమల కూడా గొర్రెల పంపిణీ చేయడం కోసం త్వం లోనే సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 12వ డివి జన్ కార్పొరేటర్ కావటి కవిత-రాజుయా దవ్,జిల్లా ఉపాధ్యక్షులు గడ్డి రవి, కావ టి సారయ్య పెద్దకాసు దిలీప్, మేకల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని తాకట్టు పెట్టిన బీజేపీని గద్దె దింపాలి : సీపీఐ

నవతెలంగాణ-మట్టెవాడ

నిత్యావసర సరుకుల ధరలుపెంచుతూ పేద, మధ్యతరగతి ప్ర జల జీవితాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దుర్భరం చేస్తుందనీ సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి అన్నారు. శివనగర్ లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఇంటింటికి సిపిఐ అని గోడప త్రిక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కా ర్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మరో వైపు కేంద్ర ప్రభుత్వం వేలకోట్ల ప్రజాధనాన్ని కార్పొ రేట్ కంపెనీలకు అప్పనంగా దోచిపెడుతు న్నద´ని రైతులకు రూ.1 లక్ష రుణమాఫీ చేయలేని కేంద్ర ప్ర భుత్వం కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపా యలు రుణమాఫీ చేస్తున్నదని విమర్శించారు. పెరు



గుతున్న నిరుద్యోగం, పేదరికం, ద్రవ్యోల్బనం తగ్గిం చకుండా మతరాజకీయాలు చేస్తూ యువతను పక్క దారి పట్టిస్తూ మోడీ అధికారం అనుభవిస్తున్నా డన్నా రు. దేశంలో ఉన్న అన్ని స్వతంత్ర రాజ్యాంగ సంస్థల ను తన ఆధీనంలోకి తెచ్చుకొని ఆ మాత్రం మిగిలిన ఉన్న న్యాయవ్యవస్థను కూడా శాపించటానికి ప్రయ త్నాలు ముమ్మరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థలను ప్రమాదంలోకి నె డుతున్న బీజేపీ దాని అనుకూల శక్తుల నుండి దేశాన్ని కాపాడుకోవడానికే ఈ కార్యక్రమం అని చెప్పారు. బీజేపీ హఠావో- దేశ్ బచావో..నినాదంతో సీపీఐ జా తీయ సమితి పిలుపుమేరకు ఇంటింటికి సీపీఐ కార్య క్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా సహాయ కార్యదర్శులు భాష్మియా జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్ చెన్నకేశవులు శరత్ గోవర్ధనచారి ఉప్పుల రవి యాకోబ్ యోగానంద చారి విక్టోరియా సుమలత యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

భద్రకాళీ శ్రీ కళ్యాణ బ్రహోత్సవాలకు తరలిరండి



నవతెలంగాణ-హన్మకొండ

శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 23న వరంగల్ ఉమ్మడి జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాత సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనన్న ఉత్సవాలకు విశ్వబ్రాహ్మణ జాతీయులు భారీగ తరలి రావాలని తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాత సంఘం ప్రధాన కా ర్యదర్శి చొల్లేటి కష్ణమాచార్యులు,హనుమకొండ జిల్లా సంఘం అధ్యక్షులు అలుగోజు కష్ణమూర్తి,వరంగల్ జిల్లా సంఘం అధ్యక్షులు బండ్లోజు నరిసింహా చారి కోరారు.గురువారం బ్రహ్మోత్సవాల పోస్టర్,కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన కళల కాణాచి ఓరుగల్లు నగరంలో భక్తుల పాలిట కొంగు బంగారంగా వెలుగుతున్న సుప్రసిద్ధ శ్రీ భద్రకాళీ అమ్మవారి దేవస్థానంలో గత 8 సంవత్సరాలుగా ఉమ్మడి వరంగల్ జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వ కర్మ మాత సంఘం ఆధ్వర్యంలో అందరి సహకారంతో ఉత్సవాలను విజయ వంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిధిగా ఎంఎల్సీ సిరికొండ మధుసూదనాచారి హాజరవుతారని తెలిపారు.గౌరవ అతిధులుగా జూలూరి గౌరీశంకర్,చిట్టనోజు ఉ పేందర్, తల్లోజు ఆచారి,దాసోజు శ్రవణ్,లాలుకోట వెంకటాచారి,వేములవాడ మదన్‌మోహన్ తదితర విశ్వబ్రాహ్మణ ప్రముఖులు హాజరు కానున్నట్లు తెలిపారు. కార్యక్రమ విజయవంతానికి పలు కమిటీలను ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. విశ్వబ్రాహ్మణ జాతీయులు కుటుంబ సమేతంగా హాజరై భద్రకాళీ అమ్మవారి కపకు పాత్రులు కాగలరని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా సంఘాల నాయకులు వీణవంక సదానందం,శ్రీరామోజు నాగ సోమేశ్వరా చారి,డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,పెందోట చక్రపాణి,పెందోట సురేష్ కుమార్,గజ్జెల వీరన్న,గజ్జెల చక్ర పాణి, శ్రీ రామోజు నాగారాజా చారి,శ్రీ రామోజు వెంకటేశ్వర్లు,మహేశ్వరం బిక్షప తి, మండలోజు జగన్,మహారాజ భరత్, బ్రహ్మశ్రీ కొక్కొండ రాజేంద్ర ప్రసాద్, మునిగంటి రామన్న,అడ్లూరి మల్లిఖార్జున్,వీణవంక రాజేశ్వర్,బొల్లోజు బ్రహ్మం, కత్రోజు లింగాచారి,మహిళా సంఘం నాయకులుగుగ్గిళ్ళ శశిరేఖ,చెంగెళ్ళి హేమలత, కర్ణకంటి భారతి తదితరులు పాల్గొన్నారు.

శిక్షణతో సేవల్లో ముందుండాలి : ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

శిక్షణతో దేశ, సమాజ సేవలో విద్యార్థులు ముందుండాలని ప్రొఫెసర్ ఆనంద్ కిశోర్ పేర్కొన్నారు. గురువారం వడ్డేపల్లి లో గల పింగిలి మహిళ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఒయాసిస్ మిస్సాల్ విన్నర్స్ ఎల్ త్రీ వర్క్ షాప్ ముగింపు సమావేశానికి ఎన్ఐటి ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఒయాసిస్ మిస్సాల్ ఎల్ త్రీ వర్క్ షాప్ లో శిక్షణను పొంది, దేశానికి ఉపయోగపడే మంచి లీడర్లుగా ఎదగాలని కోరినారు. కళాశాల విద్య కమిషనర్ నవీన్ మిట్టల్ ఎంతో ముందు చూపుతో విద్యార్థులకు ఈ అవకాశాన్ని కల్పించడం అదష్టంగా భావించాలి అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ నిర్దిష్ట లక్ష్యంతో, ప్రణాళిక బద్ధంగా శిక్షణ పొందాలన్నారు. ఒయాసిస్ మిస్సాల్ శిక్షణ ద్వారా మహోన్నతమైన శక్తిగా ఎదిగి దేశ సేవ, సమాజ సేవలో ముందుండాలని కోరారు. దేశం అభివృద్ధి నేటి యువత మీదనే ఆధారపడి ఉందని తెలిపినారు. సభాధ్యక్షులు లెఫ్టినెంట్ ప్రొఫెసర్ చంద్ర మౌళి మాట్లాడుతూ గుజరాత్ లో ఉన్న ఒయాసిస్ స్వచ్ఛంద సంస్థ, కళాశాల విద్య శాఖ తెలంగాణ ఇద్దరి పర్యవేక్షణలో పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాల వర్క్ షాప్ ను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నుండి అసిస్టెంట్, అసిస్సోసియేట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న డాక్టర్ కే సరోజిని చక్రవర్తి , డాక్టర్ బి యుగంధర్, డాక్టర్ జయ కాగడ డాక్టర్ మనోజ్ కుమార్, దయాకర్, జి రవికుమార్లు కార్యక్ర మంలో ఫెసిలిటేటర్లుగా విధులు నిర్వహించారు.

నవోదయ నమూన పరీక్షకు పేర్లు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-సంగెం

ఈనెల 23న రవిచంద్ర స్కూల్లో జరగబోవు నవోదయ మాక్ టెస్ట్ కు ఆసక్తి కలిగిన విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని ట్రస్మా జనరల్ సెక్రెటరీ కాసం చంద్రారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ శనివారం లోపు పేర్లు నమోదు చేసుకో వాలన్నారు. పరీక్షకు హాజరు కాబోయే విద్యార్థులు నవోదయ ప్రవేశ పరీక్షకు వచ్చిన వారి హాల్ టికెట్ నెంబర్లను తెచ్చుకొని పరీక్షకు హాజరు కావచ్చని, నం బర్లు తీసుకోని వారు నేరుగా ఆదివారం ఉదయం 9 గంటలకు రవిచంద్ర పాఠ శాలకు చేరుకొని పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అంతేకాకుండా పరీ క్షకు హాజరు అయ్యే విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఉచిత భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.నమూన పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల నుండి ఎటువంటి రుసుం తీసుకోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా మీడియా కన్వీనర్ మచ్చిక వెంకటేశ్వర్లు, వర్ధన్నపేట మండల జోన్ కోశాధికారి సురేష్, విధాత కరస్పాండెంట్ సింగారపు లక్ష్మణ్, రవిచంద్ర కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-హనంకొండ చౌరస్తా

గురువారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి 73వ జన్మదిన సందర్భంగా వ రంగల్ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ యం.డి రహీమ్ ఆధ్వర్యంలో తన స్వగృహంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ నాయకులు కేక్ ని కట్ చేసి జన్మది న వేడుకలు నిర్వహించారు. అనంతరం హనుమకొండ కేయుసి దగ్గర ఉన్న టీ బీ ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా యం.డి. రహీమ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తోటే పేద బడుగు బలహీన వరా లకు ముఖ్యంగామహిళలను రాజకీయంగా ఎంతోమందిని పైకి తీసుకొచ్చిన టువంటి పార్టీ టీడీపీ అని చంద్రబాబునాయుడు గారు పార్టీ,పగ్గాలు చేపట్టిన తర్వాత మరింత కట్టుదిట్టమైన పార్టీ కార్యక్రమాలు చేసి శిక్షణ తరగతులు నిర్వ హించి ఎంతో మందిని నాయకులుగాతీర్చిదిద్దిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేఖ కార్యక్రమాలను ప్రజల దష్టికి తీసుకెళ్లి, నియోజకవర్గంలో అన్ని స్థాయిలలో ఉన్న నాయకులు డివిజన్లలో ఇంటింటికి తి రిగి టిడిపి హయాంలో చేసిన అభివద్ధి కార్యక్రమాలను తెలియజేసేలా ఇంటింటి టిడిపి కార్యక్రమం విజయవంతం చేసేందుకు సన్నద్ధం కావాలని, పార్టీ బలోపే తానికి తమ వంతు కషి చేయాలని ఈ సందర్భంగా రహీమ్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమాలలో బర్ల యాకుబ్, కిన్నెర సుధాకర్, అనిశెట్టి సతీష్, గొల్లప ల్లి ఈశ్వరచరి, బైరి శేషాద్రి, కుమార్, రవీందర్ గుప్తా, తోట రమేష్, కుసుమ శ్యాంసుందర్, రాములు, శివరాత్రి వెంకన్న, బింగి మల్లేశం, కొంగర ప్రభాకర్, కాగితాల జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.



సంగెం జెడ్పీఎస్ఎస్ వజ్రోత్సవాల సన్నాహక సమావేశం

నవతెలంగాణ-సంగెం

ప్రభుత్వ ఉన్నత పాఠశాల సంగెం 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వజ్రోత్సవాలు నిర్వహించాలని పూర్వ విద్యార్థులు నిర్ణయించారు. అందుకు గురువారం సన్నాహక సమావేశం అడహ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో నిర్వహించారు.ప్రాధాన్యత కమిటీ ఏర్పాటుతోపాటు అందులో బా ధ్యతతో వ్యవహరించే వ్యక్తుల నియామకం చేసి వేడుకలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. సంగెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యా యులు, పూర్వ విద్యార్థుల సమాచారంతో పాటు వారి ఉద్యోగ వ్యాపారా లకు,సంబంధించిన వివరాలను సేకరణ కమిటీని నియమించారు.పూర్తి సమా చారం సేకరణ చేసి కమిటీకి అందజేసే విదంగా చూడాలని నిర్ణయం తీసుకున్నా రు. వేడుకలు ఘనంగా నిర్వహించడం కోసం ఆర్థిక పరమైన లావాదేవీల సేకర ణ నిమిత్తం సోమవారం బ్యాంక్ ఖాతాను తెరచి దాతలకు, పూర్వ విద్యార్థులకు సమాచారం ఇవ్వన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడహ కమిటీ సభ్యులు కందకట్ల నరహరి, గుండేటి బాబు, గుల్లపెల్లి ఉమేందర్, గునిగటి సాంబయ్య, చిట్టిమల్ల రమేష్ బాబు, మెట్టుపల్లి మల్లయ్య, వేల్పుల కుమారస్వామి, గాయపు రాజిరెడ్డి, మునుకుంట్ల మోహన్, పులి రాజశేఖర్, కుంటపల్లి ఉమాశంకర్, నంగునూరు సాంబయ్య, బొజ్జ, గుండేటి లవ్‌కుమార్,శ్యాం కుమార్ పాల్గొన్నారు.

నేటి వడ్డెర మహాసభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-కాజీపేట

వడ్డెర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లడానికి నేడు హనుమకొండ గోకుల్ నగర్ కల్యాణ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించే జిల్లా వడ్డెర్ల మహాసభను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం వ్యవ స్థాపక అధ్యక్షులు పల్లపు సమ్మయ్య, రాష్ట్ర అధ్యక్షుడు ధ్యారంగుల నాగేష్ అన్నా రు. గురువారం కాజీపేట మీడియా పాయింట్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వడ్డెర్ల తరతరాలుగా చెరువులు, కుంటలు, బావులు, రోడ్లు, భవనాలు, ప్రాజెక్టులు నిర్మించుటకు నేటికీ సంచార జీవితాలు గడుపుతున్నారు. విద్యా ఉద్యోగ ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో వెనుకబడి జీవిస్తున్నారని, స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా వడ్డెరలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారని, వడ్డెర్ల అభివద్ధి జరగడం లేదన్నారు. వడ్డెరల సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లడానికి నేడు హనుమకొండ ఏకశిలా పార్క్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేయడం ఉన్నట్లు, అనంతరం హనుమకొండ గోకుల్ నగర్ కళ్యాణ్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించే హనుమకొండ వరంగల్ జిల్లాల మహాసభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు బొంత ఐలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లపు రవీందర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు పల్లపు రాజేందర్, హనుమకొండ నియోజకవర్గ అధ్యక్షులు కస్తూరి రాజు, ప్రచార కార్యదర్శి పల్లపు లక్ష్మీనారాయణ, పట్టణ కార్యదర్శి నవీన్, పల్లపు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్‌కు గాయాలు



నవతెలంగాణ-శాయంపేట

పరకాల నుండి హన్మకొండకు అతి వేగంగా వెళుతున్న టిప్పర్ ఆర్టీసీ బస్సు ఎదురుగా ఢీకొన డంతో బస్సు డ్రైవర్‌కు గాయాలైన సంఘటన గురువారం మండలంలోని కొత్తగట్టు సింగారం-మాందారిపేట గ్రామాల మధ్య చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం హనుమకొండ నుండి పరకాలకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు కొత్తగట్టు సింగారం స్టేజీదాటి మాందారి పేటకు వెళుతుండగా అదే దారిలో నెమ్మదిగా వెళుతున్న కారును ఓవర్టేక్ చేస్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ ఘటనలో బస్సు డ్రైవర్ తుడుం కిషన్‌కు తలకు, చేతులకు గాయాలయ్యాయి. అతన్ని చికిత్స నిమిత్తం 108 వాహనంలో ఎంజీఎంకు తర లించారు. ఈ ఘటనలో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న 13 మంది ప్రయాణి కులకు ఎలాంటి అపాయం చోటు చేసుకోకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చు కున్నారు. సంఘటన స్థలాన్ని పోలీసులు, ఆర్టీసీ అధికారులు సందర్శించి ప్రమా దానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు.

స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్‌పై శిక్షణ

నవతెలంగాణ-నల్లబెల్లి

స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కార్యక్రమంపై పంచాయతీ కార్యదర్శులు, కంప్యూ టర్ ఆపరేటర్లకు ఎంపీవో కూచన ప్రకాష్ శిక్షణనిచ్చారు. గురువారం మండ లంలోని కన్నరావుపేట గ్రామంలోని రైతు వేదికలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్, గ్రా మపంచాయతీ అభివృద్ధి ప్రణాళికల తయారీ గురించి శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు శ్రీనివాస్, ధర్మేందర్, సుధాకర్, రజిత, మమత, శ్రావణ్, శ్వేత, అఖిల ఇతరులు పాల్గొన్నారు.

పద్మశాలీలు ఐక్యతను చాటుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

పద్మశాలి కులస్తులందరూ ఏకతాటిపై నిలిచి తమ ఐక్యతను చాటుకోవాలని పద్మశాలి మండల అడహక్ కమిటీ కన్వీనర్ వావిలాల వేణుగోపాల ప్రసాద్ అన్నారు. మండలంలోని 6 గ్రామాలలో గురువారం పద్మశాలి గ్రామ కమిటీలను అడహక్‌కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. పెద్దకోడేపాక, కొత్తగట్టుసిం గారం, అప్పయ్యపల్లె, నేరేడుపల్లి, రాజుపల్లి, సూర్జహాన్ పల్లి గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులుగా వావీలాల రాజేందర్, దుంపేటి రమేష్, పెండెం శ్రీనివాస్, మోత్కూరి సత్యనారాయణ, కొండా మధుకర్, రాపెల్లి భాస్కర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగిలిన గ్రామాలలో అతి త్వరలో గ్రామ కమిటీలను పూర్తి చేస్తామని కన్వీనర్ వేణుగోపాల ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ కందకట్ల ప్రకాష్, సామల మధుసూదన్, బాసాని లక్ష్మీనారాయణ, దుంపేటి రమేష్, బూర ఈశ్వరయ్య పల్నాటి జలంధర్, బూర పైడి పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ సభ్యుల సమాచార సేకరణకు గడువు పెంపు

నవతెలంగాణ-హన్మకొండ

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో సభ్యత్వం కలిగిన సభ్యుల సమగ్ర సమాచార సేకరణకు గడువు పెంచుతున్నట్లు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ళ అమర్ గురువారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. సమాచారం అందించని గ్రేటర్ ప్రెస్ క్లబ్ సభ్యుల అభ్యర్థన, జర్నలిస్ట్ యూనియన్ పెద్దల సూచనలను గౌరవించి అలాగే రంజాన్ పండగను దష్టిలో పెట్టుకుని ఈ నెల 25 వరకు గడువును పెంచుతున్నట్లు పేర్కొన్నారు. పారదర్శకంగా సంక్షేమ, అభివద్ధి ఫలాలను అందజేయాలనే సదుద్దేశంతోనే సేకరిస్తున్న సమగ్ర సమాచారాన్ని ఇప్పటివరకు ఇంకా అందజేయని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమాచార పత్రానికి సభ్యుడి ఫొటో, కుటుంబ సభ్యుల ఫొటోలు, ఆధార్ కార్డుల జిరాక్స్ ప్రతులు, ప్రెస్ క్లబ్ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డు, పని చేస్తున్న సంస్థ జారీ చేసిన గుర్తింపు కార్డు జిరాక్స్, అక్రిడేషన్ కార్డుల జిరాక్స్, ఓటర్ ఐడి కార్డ్ జిరాక్స్ ప్రతులను జత చేయాలని తెలిపారు. ఇప్పటివరకు 425 మంది సభ్యులు తమ, తమ సమాచార పత్రాలను ఇప్పటికే అందజేశారని, మిగతా వారు కూడా గడువు తేదీ లోపు అందజేయాలని కోరారు. సమాచారం అందించని సభ్యులకు సంక్షేమ, అభివద్ధి ఫలాలను అందించడం జరగదని క్లబ్ బాధ్యులు స్పష్టం చేశారు.

పూర్వ విద్యార్థుల చేయూత

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని జోగంపల్లి గ్రామానికి చెందిన ఐలి ఐలయ్య అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుమార్తె అనసూయతో పాటు 1996-97 లో మండలం లోని పెద్దకోడెపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న పూ ర్వవిద్యార్థులు విషయం తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఒక క్వింటా బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మహేశ్వరపు శంకర్, ఫైండ్ల శ్రీనివాస్, ఐలి విజయ్, నరేందర్, సాధుశ్రీను,మందరాజు, పల్లెబోయిన రాజేందర్ పాల్గొన్నారు.

నేరం రుజువైతే ఎలాంటి శిక్షకైనా సిద్ధం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

సొసైటీ బ్యాంకులో అవినీతికి పాల్పడినట్లు రుజువైతే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని మాజీ అధ్యక్షులు గోలి రాజేశ్వరరావు అన్నారు. గురువారం ఆయన విలే కరుల సమావేశంలో మాట్లాడుతూ తనపై రాజకీయ కక్షతో ప్రస్తుత పాలకవర్గం బురదచల్లేందుకు ప్రయత్నిస్తుందన్నారు. తాను అవినీతికి పాల్పడినట్లు కోర్టులో కేసు వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు తీర్పుకు కట్టుబడి ఉంటానని కోర్టు తీర్పు రాకముందే ప్రస్తుత పాలకవర్గం తన భూమిని వేలం వేస్తున్నట్లు దండోరా వే యడం ఏమిటని ప్రశ్నించారు. అదేవిధంగా తన హయాంలో పాలకవర్గ సభ్యు లు అవినీతికి పాల్పడితే, వారిని అడగకుండా తనను ప్రశ్నించడం ఏంటీ అన్నారు. వారు టిఆర్ఎస్ పార్టీకి చెందినవారు కాబట్టి వారిని ఏం అనడం లేదన్నారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్ చాలా మంచివారని ఆయనను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. తన ఆస్తులపై కోర్టు స్టే ఇచ్చిందన్నారు. ఏదేమైనా ప్రజాక్షేత్రంలో తేల్చుకుందామని సవాల్ విసిరారు. తాను రైతుల పక్షపాతినని రైతుల డబ్బు కాజేసే తత్వం తనకు లేదన్నారు.



ప్రస్తుత పాలక వర్గం రైతులకు ట్రాక్టర్ కిరాయి ఇవ్వడం లేదన్నారు. నాలుగు సంవత్సరాలుగా ట్రాక్టర్ కిరాయి ఏడికి పోతుందని ప్రశ్నించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు తోకల శ్రీనివాస్. రైతులు బొజ్జ గోపాల్, యాదగిరి, బాబు, అంబాల కుమారస్వామి, గుడే ల్లి నవీన్, రాజు తదితరులు ఉన్నారు.

పట్టాల కోసం మీసేవ కేంద్రాలను వినియోగించుకోవాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-మట్టెవాడ

గుడిసె వాసులకు పట్టాలు అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం జీవో 58 ,59 తీసుకొచ్చిందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. 36వ డివిజన్ జ్యోతి బాసు నగర్ లో గుడిసె వాసుల పట్టాల కోసం ఉచిత మీసేవ కేంద్రాన్ని డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీమ్ తో కలిసి గురువారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుపేద గుడిసె వాసుల కోసం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టాలు అందించే కార్యక్రమంలో భాగంగా 58, 59 తెచ్చారని ఈ జీవోలకు అనుసరించి పట్టాల కోసం పేర్లను మీసేవ కేంద్రాలలో నమోదు చేసుకోవాలని ఈ సేవ పూర్తి ఉచి తంగా ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల బాగు కోసం అహర్ని శలు శ్రమిస్తున్నారని గుడిసే వాసులందరికీ పట్టాల పంపిణీ అతి త్వరలో చేయ డం జరుగుతుందని అన్నారు. పేదల ప్రభుత్వముగా రాష్ట్ర ప్రభుత్వం నడుస్తుం దని పేదల మనిషిగా తాను గుడిసె వాసుల అభివద్ధికి శాయ శక్తుల కష్టపడతా నని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వెలుపకొండ యాకయ్య బి అర్ ఎస్ డివిజన్ నాయకులు మర్రి శ్రీనివాస్, గడల రమేష్ యాదవ్, శ్యామ్, నరేష్, ఐలయ్య, రమణ, శ్రీను, మోహన్, లావణ్య, జ్యోతి, గుల్బ, మధు, గణేష్, అబ్బు, అనిల్, తదితరులు హాజరయ్యారు.



మంత్రి ఎర్రబెల్లి సహకారంతో ఈద్గా అభివృద్ధి : ఎండీ మదార్

నవతెలంగాణ-పాలకుర్తి



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో మండల కేంద్రంలో గల ఈద్గా అభివృద్ధి జరిగిందని జిల్లా కో-ఆప్షన్ సభ్యులు ఎండి మదర్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో గల ఈద్గా ప్లాట్ఫామ్ అభివృద్ధికి ఐదు లక్షల నిధులతో మంజూరైన సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మదర్ మాట్లాడుతూ ముస్లింల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రంజాన్ పండుగను దృష్టిలో పెట్టుకుని మంత్రి ఎర్రబెల్లి ఈద్గా ప్లాట్ఫారం అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం పట్ల మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ ఖాన్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి సలీం, ఎండి అబ్బాస్ అలీ, ముస్లిం పెద్దలు ఎండి సలాం కృతజ్ఞతలు తెలిపారు.

29,30న జనగామలో జరిగే మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బచ్చన్నపేట



తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మూడవ మహాసభలు ఈ నెల 29, 30న జనగామలో జరిగే మహాసభల సందర్భంగా జరిగే మహాసభ వాల్‌పోస్టర్‌ను మండలంలోని కట్కూరు గ్రామంలో మినిలపురం ఎల్లయ్య ఆధ్వర్యంలో ఆష్కరించారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల నాయకులు మినులపురం కనకయ్య, కట్కూర్ రజక సంఘం నాయకులు ఆలేటి తిరుపతయ్య, ఆలేటి రాములు, ఆలేటి బిక్షపతి, నడిగోటు కాసర్ల సిద్ధరాములు, ఎల్లయ్య ఆరెడ్డి శ్రీకాంత్, ఆలేటి నరేష్, ఆలేటి రాజు, ఆలేటి రాజయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నేలపోగుల గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో జనగాం చిన్న ఐలయ్య మృతి చెందగా గురువారం నేలపోగుల కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 100 కేజీల బియ్యాన్ని నేలపోగుల ఎంపిటిసి గుగ్గిల్ల నర్సయ్య యువ నాయకులు గైని ప్రవీణ్ రెండు వేల రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబీసీసెల్ జిల్లా సభ్యులు జోగురాజు గొల్ల కొమురయ్య, గైన చిన్న అబ్బయ్య, కే.భాస్కర్, గుగ్గిళ్ళ ప్రభాకర్, తేరాల శ్రీకాంత్, ఆకుల సాయి ప్రసాద్, పసునూరి సందీప్, సముద్రాల శ్రీనివాస్, గుగ్గిల నాగరాజు, పన్నీరు వరుణ్, గుగ్గిళ్ళ సాగర్, పల్నాటి మహేందర్, బొంల్లిపెల్లి అబ్బ సాయిలు, కార్యకర్తలు, నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు 73వ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బచ్చన్నపేట

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు శ్రావణబోయిన బాల నరసయ్య టిడిపి బీసీసెల్ రాష్ట్ర నాయకులు అల్లాదుర్గం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి సుపరిపాలనకు ప్రజల వద్ద పాలనకు ప్రజాస్వామ్య పాలన ఎలా ఉంటుందో దేశానికి తన ఆచరణతో చూపెట్టిన వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తన పరిపాలన ద్వారా తీసుకొచ్చిన సంస్కరణలు, పథకాలు పాలనా పద్ధతులు ఇప్పటికీ ఎప్పటికీ ఆదర్శనీయం అని కొనియాడారు.ప్రతి తెలుగువాడు చంద్రబాబుకి అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం



నవతెలంగాణ-పాలకుర్తి

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఆత్మీయ స్వచ్ఛంద సేవ సంస్థ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పాలకుర్తి సెకండ్ఎస్సై యాకూబ్ హుస్సేన్ అన్నారు. గురువారం మండలంలోని ఈరవెన్నులో ఆత్మీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆగ్రామ సర్పంచ్ ముస్కు నిర్మల చంద్రబాబుతో కలిసి సెకండ్ ఎస్సై యాకూబ్ హుస్సేన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని బస్టాండ్ వద్ద ప్రజల సౌకర్యార్థం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రజలు ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో ఆత్మీయ స్వచ్ఛంద సేవ సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు. మరిన్ని మంచి కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు బిర్రు సోమేశ్వర్, అనుముల మహేందర్, ముస్కు కేశవరావు, ఎదునూరి మదార్, అనంతుల పురుషోత్తం, జక్కుల రాజు, యార రాజు, బిర్రు వెంకటేశ్వర్లు, తోడుసు మల్లేష్, కరోబార్ కుమార్ , సత్యనారాయణ, డీలర్ బాబు, సింగిరెడ్డి ఉపేందర్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

వాహన సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కొత్తగూడ



1962 పశు సంచార వాహనాన్ని, అత్యవసర సేవల వాహనాలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ ఏమర్జెన్సీ మెడికల్ ఎగ్జిక్యూటివ్ వద్ది హరీష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో 1962 పశు సంచార వాహనం, అమ్మ ఒడి 102, అంబులెన్సు 108, ఫస్ట్ రెస్పాండర్‌ల పని తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర వాహనాల సిబ్బంది సమయ పాలన పాటించాలని సూచించారు. ప్రతిరోజు మెడికల్ ఎక్విప్‌మెంట్స్ సరిచేసుకోవాలని ఆదేశించారు. కేసు తీసుకున్న వెంటనే వాహనం బయలుదేరాలన్నారు.108 ఫస్ట్‌రెస్పాండర్ కేసులు లేని సమయంలో గ్రామాలలోకి వెళ్లి ఫస్ట్ ఎయిడ్ పై అవగాహనా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది గోవర్ధన్, దస్రు, శివప్రసాద్, జగన్, జీవన్, గణేష్, రవి తదితరులు ఉన్నారు.

రైతు వాకిట్లోకే పశువైద్యం...

1962 సంచార పశువైద్య శాలకు తమ పశువుల సమస్యలపై సమాచారం అందిస్తే రైతు వాకిట్లోకే పశువైద్యం అందుబాటులో ఉంటుందని 1962 పారవేట్ జీవన్ అన్నారు. గురువారం మండలంలోని లడాయి గడ్డ గ్రామానికి చెందిన రైతు యాదవ రెడ్డికి చెందిన పాడిగేదె గర్భ శ్రావంతో ఇబ్బంది పడుతుండగా రైతు 1962 సంచార వాహనాన్ని సంప్రదించగా వెంటనే స్పందించిన సంచార పశు వైద్య సిబ్బంది గేదెకు వైద్య పరీక్షలు నిర్వహించి రైతుల మన్ననలు పొందారు. రైతుల సమస్యలపై త్వరగా స్పందించిన 1962 సంచార పశువైద్యాశాల సిబ్బందిని జిల్లా ఎగ్జిక్యూటివ్ మేనేజర్ హరీష్ అభినందించారు. సిబ్బంది పైలట్ శివ ప్రసాద్, హెల్పర్ జగన్‌లు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల పట్టణ ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమం స్థానిక ఆర్యవైశ్య భవన్లో గురువారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్యవైశ్య ముద్దుబిడ్డ హుజూర్ నగర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి హాజరైనారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు తొనుపునూరి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి కూరెల్లి సతీష్, మండల కోశాధికారి బచ్చు లక్ష్మీనారాయణ, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బచ్చు పరమేశ్వర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా యువజన సంఘం అధ్యక్షులు తొనుపు నూరి సాయికృష్ణ, ఫర్టిలైజర్స్ సంఘం జిల్లా కార్యదర్శి ఓలం రమేష్, మండల ఉపాధ్యక్షులు తోనుపునూరి జగదీష్, బిజ్జాల వెంకటేశ్వర్లు, మాడిశెట్టి మోహన్ రావు, సామ ప్రసాద్, మార్యాల గిరిధర్, ఆర్యవైశ్య సంఘం మండల యువజన అధ్యక్షులు వెలిశాల నవీన్, మదూరి దినేష్, బోనగిరి రాజు, తేరాల శ్రీనివాస్, తేరాల శ్యామ్, సామ ప్రకాష్, శ్రీరామ్ కిరణ్, వేమిశెట్టి వేణు, తోనుపునూరి భాస్కర్, తోనుపునూరి శ్రీనివాస్, చందా ప్రకాష్, ఓలం సతీష్, బోనగిరి ఉపేందర్, వెలిశాల శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



వేసవి ప్రారంభంలోనే భానుడి భగ భగ

కాలు బయటపెట్టాలంటేనే జంకుతున్న జనం

నవతెలంగాణ-గార్ల

వేసవి కాలం ప్రారంభంలోనే భానుడి ప్రతాపంతో ఎండలు మండుతుండటంతో ప్రజలు బెంబేలెత్తున్నారు. గత నాలుగు రోజులుగా ఎండలు మరింత పెరగడం బుధవారం సాయంత్రం వరకు 41 డిగ్రీల వరకు ఎండలు ఉండటంతో ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావాలంటే నే హడలి పోతున్నారు. ఏప్రిల్ నెలలోనే ఉష్ణతాపం అధికంగా పెరగడంతో ఉదయం9గంటల తరువాత ప్రజలు బయటకు రావాలంటే ప్రజలు జంకు తుండగ, మధ్యాహ్నం కాలు బయట పెట్టాలంటే ప్రజలు బయపడే పరిస్థితులు నెలకొన్నాయి. ఓ వైపు సూర్యుడి వేడి మరో వైపు ఉక్కపోతతో మండల ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతూ అల్లాడి పోతున్నారు. నిప్పుల కొలిమిని తలపిస్తున్న ఎండలతో మండల కేంద్రంలోని రైల్వే స్టేషను, బస్సు స్టేషను, పోలీసు స్టేషను, ప్రధాన ప్రభుత్వ ఆస్పత్రిలకు వెళ్లే ప్రధాన కూడలి నెహ్రూ సెంటర్ వెలవెల బోయింది. బట్టలు, ఫ్యాన్సీ, కిరణా షాపులు పురుగుల మందుల షాపులు, జిరాక్స్ తదితర షాపులు కలిగి నిత్యం వందలాది మంది ప్రజలు, వాహనదారులతో రద్దీగా ఉండే మెయిన్ బజార్, బయ్యారం రోడ్, డోర్నకల్ రోడ్డు, బ్యాంకు రోడ్డులు జనం లేక ఖాళీగా దర్శనం ఇచ్చాయి. ఎండల తీవ్రత అధికం కావడంతో తప్పనిసరిగా అత్యవసర పరిస్థితుల్లో బయటకు వచ్చే ప్రజలు, నిత్యం కూలీ పనులకు వెళ్తున్న దినసరి కూలీ లు,వ్యవసాయ కూలీ లు,ఇతర అవసరాలకు



బయటకు వెళ్తున్న వారు ఎండ వేడి వలన తీవ్ర అవస్థలు పడుతున్నారు.ఏప్రిల్ నెలలోనే సూర్యుని ప్రతాపం ఇలా ఉంటే మే నెలలో ఎండలు ఎలాంటి ప్రభావం చూపుతాయో అని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

శీతల పానియాలకు పెరిగిన గిరాకీ

ఎండలు నిప్పులకుంపటిని తలపిస్తున్న తరుణంలో శీతలపానీయాలు, జ్యూస్ కేంద్రాలకు విపరీతమైన గిరాకీ ఏర్పడింది.మినరల్ వాటర్ కేంద్రాలలో కూల్ వాటర్ క్యాన్లను 30-40 రూపాయలు చెల్లించి చల్లని నీరు త్రాగుతున్నారు.ప్రిజ్‌లు, కూలర్‌లకు,శీతల పానీయాలు సెంటర్‌లు, పుచ్చకాయలకు భలేగిరాకి పెరిగింది. పదుల సంఖ్యలో వెచ్చించి వాటర్ బాటిల్స్ కొనుగోలు చేస్తూ ప్రజలు, వాహనదారులు ఎండ వేడికి ఉపసమనం పొందుతున్నారు.

జాగ్రత్తలు తీసుకోకుంటే... పొంచి ఉన్న ప్రమాదం

ఎండలకు ప్రజలు జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రమాదం పొంచి ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వడదెబ్బ లేదా హీట్ స్ట్రోక్ అనేది అధిక ఉష్ణోగ్రతలో గడపడం వలన తగులుతుంది.వేడి వాతావరణంలో శారీరక శ్రమ చేస్తే శరీరంలోని అంతర్గత ఉష్ణోగ్రత ప్రమాదకర స్థాయికి చేరుకొని వడదెబ్బ ముప్పు ఏర్పడుతుంది. అధిక ఉష్ణోగ్రతలో పని చేయకుండా జాగ్రత్తగా ఉండాలి.లేదంటే డిగ్రెడేషన్ తలెత్తి కీలక అవయవాలు పని చేయడం మానేస్తాయి.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు బయటకు రాకుండా ఇంట్లోనే ఉండాలి. తప్పనిసరి పరిస్థితులలో బయటకు వస్తే వదులుగా ఉండే లైట్‌కలర్ డ్రస్‌లు వేసుకోవడం, నీరు, ఉప్పు కలిగిన మజ్జిగ, కొబ్బరి నీళ్ళు, నిమ్మరసం, పండ్లరసాలు, గ్లూకోజ్, ఓఆర్ఎస్ ద్రావణాన్ని ఎక్కువగా త్రాగుతూ తలపై టోపీ, గొడుగు, తెల్లని రుమాలు తప్పకుండా ధరించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

దమ్ముంటే 'ధామాషా' ఎన్నికల పద్ధతి పెట్టండి

సీపీఐ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి

నవతెలంగాణ-జనగాం

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో నోట్లు ఇచ్చి ఓట్లుకొని కోట్లు దండుకునే విష సంస్కృతి పోవాలంటే వెంటనే ధామాషా ఎన్నికల విధానాన్ని అమలు జరపండి అని సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి అన్నారు. గురువారం స్థానిక గబ్బెడిగోపాల్‌రెడ్డి భవన్‌లో సీపీఐ జనగామ నియోజకవర్గ ఎన్నికల కమిటీ సమావేశం అందే అశోక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాజారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.కేంద్ర ఎన్నికల బిజెపి ప్రభుత్వం ఎన్నికల సంఘాన్ని తమ ఆధీనంలోకి తీసుకొని, ఎన్నికల వ్యవస్థను భ్రష్టు పట్టిస్తూనోట్లు ఇచ్చి ఓట్లు కొని కోట్లు దండుకునే నీచ విష సంస్కృతిని అవలంభిస్తుందన్నారు. దీని ద్వారా పేదవారికి ఎన్నికల్లో నిలబడడం కానీ, ప్రజల కోసం నిస్వార్థంగా పని చేసే కమ్యూనిస్టులకు చట్టసభల్లో స్థానాలు తగ్గిపోవడం వంటివి జరుగుతుంది అన్నారు.జనగామ నియోజకవర్గంలో నేడున్న అస్థిరరాజకీయ పరిస్థితుల్లో కమ్యూనిస్టు పోటీ చేస్తే మంచిదని కొందరు వ్యక్తులు ప్రజలు ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. ఈ విషయము రాష్ట్ర పై నాయకత్వంతో చర్చించి వారు తీసుకునే నిర్ణయానికి కట్టుబడి పని చేయాలని కార్యకర్తలను రాజారెడ్డి కోరారు.

కార్యకర్తలందరూ ప్రజల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వం యొక్క నీచ సంస్కృతిని, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ప్రజలకు తెలియపరచి కమ్యూనిస్టుల త్యాగాలను నీతి నిజాయితీని పోరాటపటిమను వివరిస్తూ గడపగడకు తెలియపరచాలని సూచించారు. అలాగే వెంటనే బూతు కమిటీలు వేసి ఎన్నికలకు సిద్ధం అయ్యే విధంగా ప్రజలను చైతన్య పరచాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరు సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, మంగళంపల్లి జనార్ధన్ పాతూరు ప్రశాంత్ చల్లుజు మల్లేశం, గుంటి కుమారస్వామి, ఈరి భూమయ్య, నరసింహ చారి, బంటు పాండు తదితరులు పాల్గొన్నారు.

నాడు ఎన్టీఆర్... నేడు కేసీఆర్... పేదల పక్షపాతి : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-దేవరుప్పుల

పేదప్రజల పక్షాన నిలబడి వారి సంక్షేమం కోసం ఇన్ని సంవత్సరాలలో వీరు ఇరువురే అని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలోని కడవెండి,సీతారామపురం,చిప్పరాళ్ల బండతండా,పొట్టిగుట్టతండా, ధర్మగడ్డతండా గ్రామాలు కలిపి సీతారామపురంస్టేజి ఆవరణలో ధర్మపురం ఎంపీటీసీ పరిధి గ్రామాలను ధర్మపురం గ్రామంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును భారీ గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లలో ఏ నాయకుడు చేయలేని పనులు సిఎం కేసీఆర్ చేశాడని..తెలంగాణ ఏర్పడి సిఎం కేసీఆర్ వచ్చాకే రాష్ట్రం అభివృద్ధి చెందిందని... మిషన్ భగీరథ, కళ్యాణ లక్ష్మీ, రైతుబంధు, రైతు భీమా, దళిత బంధు, ఇలా చెప్పుకుంటూ పోతే మరెన్నో సంక్షేమ పథకాలు కాంగ్రెస్, బిజెపి పరిపాలించే రాష్ట్రాలలో లేవని, ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే అమలు చేసిన మహానుభావుడు సిఎం కేసీఆర్ అని, కరోనా వల్ల రెండు సంవత్సరాలు ఇబ్బందులను ఎదుర్కొన్నామని,అయిన కూడా వృద్ధులకు పెన్షన్లు ఆపలేదని, తెలంగాణ ప్రభుత్వం ఒక లక్షా ముప్పైవేల ఉద్యోగాలు ఇస్తే ఇవాళ



ఒక్క ఉద్యోగం ఇవ్వని బిజెపి పార్టీ ధర్నాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుడు శ్రీకాంత్ చారి తల్లి శంకరమ్మ,ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి,మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు తీగల దయాకర్, చింత రవి సర్పంచ్‌లు రెడ్డిరాజుల రమేష్, గుగులోతు సునిత, పోతిరెడ్డి బెత్లీనా, గేమానాయక్,బజ్జూరి అశోక్ నాయకులు ఇరుకుల సతీష్, వంగ అర్జున్, కొల్లూరి సోమన్న, రాంసింగ్, కోతి ప్రవీణ్ పాల్గొన్నారు.



మారీ స్వచ్ఛంధ సంస్థ అధ్వర్యంలో మరుగుదొడ్ల పునర్నిర్మాణం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని జీడికల్, వనపర్తి మారిస్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలలో ఉన్నటువంటి బాలబాలికల సౌకర్యార్థం దాదాపు 2.80 లక్షల నిధులతో మరుగుదొడ్ల పునర్నిర్మాణం,పలు పాఠశాల, విద్యార్థుల ఉపయోగార్థం పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులు, మహిళా సంఘాలకు కూడా ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైనటువంటి పరిశుభ్రతకు ఉపయోగపడే నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఆయా పాఠశాలలో హెడ్మాస్టర్లు మారి సంస్థ పనితీరును అభినందించారు. పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని వారు కొనియాడారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మారిస్వచ్ఛంద సేవా సంస్థ అవేర్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రాజెక్టు కోఆర్డినేటర్ వెంకన్న హాజరై మాట్లాడారు. అవేర్ ప్రాజెక్ట్ సౌజన్యంతో ఈ సేవా కార్యక్రమాలు చేపట్టామని, విద్యార్థులకు వారి భవిష్యత్తుకు కేంద్ర బిందువులుగా ఉండే విద్యాలయాలను బాగు చేయాలనే ధృక్పథంతో వీటిని నిర్వహించనున్నారు. మారి స్వచ్ఛంద సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ మాచర్ల భాస్కర్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యయులు మల్లికార్జున్, నర్సింహులు, ఉపాధ్యాయ బృందాలు, విద్యార్థిని, విద్యార్థులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

అనుమతులు లేని ఇండ్లు నిర్మిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-నర్మెట్ట



అనుమతులు లేని ఇండ్లు నిర్మిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం మచ్చు పహాడ్ గ్రామ పంచాయితీ కార్యదర్శి దామెర వంశీ అన్నారు. గురువారము నర్మెట్ట మండలంలోని మచ్చు పహాడ్ గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యాలయంలో తాపీ మేస్త్రీ సమావేశం ఏర్పాటు చేసి వారితో మాట్లాడుతూ గ్రామంలో అనుమతులు ఉన్న ఇండ్లకు మాత్రమే నిర్మాణం పనులు చేయాలని, ప్రభుత్వం నిబధనలు తప్పని సారిగా పాటించాలని తెలిపారు. సీసీ రోడ్డుకు 5 ఫిట్ల దూరం, ప్రతీ ఇంటికి ఇంకుడు గుంత, మరుగుదొడ్డి, సంభదించిన పటిస్తునే ఇల్లు కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామిని శివరాజు, వెంకయ్య తాపీ మేస్త్రీలు రాజు, వెంకటయ్య రాజు, బుచ్చయ్య, లక్ష్మయ్య, పాల్గొన్నారు.

భాదిత కుటుంబాల పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘనపురం

గ్రామ యువకుల కోరిక మేరకు గ్రామశాఖ గ్రంథాలయ అభివృధికి 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కొత్తపల్లి భాస్కర్ (45) అనారోగ్య సమస్యతో బాధపడుతు ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయలు, గుగ్గిల యకయ్య (40) అనారోగ్యంతో బాధపడుతు మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం గురువారం జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి అందజేశారు. వారితో పాటుగా నియోజకవర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ నాగేందర్, మండల పార్టీ అధ్యక్షుడు బస్వగానీ శ్రీనివాస్, దిశ కమిటీ సభ్యులు భాగ్య, స్థానిక నేతలు అంతగల్ల రామ చందర్, బోయిని యాకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు ఆగరాజు, గోపాలదాసు ఉపేందర్, పాక్స్ డైరెక్టర్‌లు జయ ప్రతాప్ రెడ్డి, పాలమకుల యాకన్న, స్థానిక వార్డు సభ్యులు, స్థానిక నేతలు ఉన్నారు.

తిరుపతిలో తీగారం వాసికి గుర్తింపు

నవతెలంగాణ-పాలకుర్తి



ఆంధ్రప్రదేశ్‌లోని తిరుమల తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో మండలంలోని తీగారం వాసికి ప్రత్యేక గుర్తింపు లభించింది. మండలంలోని తిగారం గ్రామానికి చెందిన పోగు అయోధ్య రాములు సన్మానంతో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. తిరుమల తిరుపతిలో ప్రశంసా పత్రాన్ని అందుకున్న అయోధ్య రాములు గురువారం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సౌజన్యంతో ఐఎస్ఓ గుర్తింపు పొంది అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ, శ్రీ శ్రీ కళావేదిక, ఇంద్రాణి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈనెల 9,10 తేదీలలో నిర్వహించిన తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల సందర్భంగా హితాన్ని కోరేది సాహిత్యం అనే అంశం పైన సప్తగిరులను అందజేశానని తెలిపారు. ఈ అంశంపై తిరుపతిలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో సన్మానంతో పాటు ప్రశంస పత్రాన్ని అందజేశారని అన్నారు. తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలు ప్రపంచ గిన్నిస్ బుక్‌లో నమోదయ్యే విధంగా కళావేదిక కృషి చేస్తుందని తెలిపారు. తిరుపతిలో సన్మానంతో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్న అయోధ్య రాముడులును తీగారం గ్రామ సర్పంచ్ పోగు రాజేశ్వరి శ్రీనివాస్ తో పాటు గ్రామస్తులు అభినందించారు.

వేసవి సెలవుల్లో విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

వేసవి సెలవుల్లో విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై గండ్రతి సతీష్ అన్నారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు చెరువులలో బావులలో ఈతలు కొట్టడానికి వెళ్లి ప్రమాదాలకు గురవుతున్నారని ఇలాంటి వాటికి దూరంగా ఉంటూ వేసవి సెలవుల్లో జాగ్రత్తగా ఇంట్లోనే ఉంటూ చదువుకోవాలని విద్యార్థులకు తెలిపారు. మండలంలోని గోపాలగిరి గ్రామ ప్రైమరీ స్కూల్లో విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించి వారితో కూర్చొని భోజనం చేశారు. అలాగే త్వరలో రానున్న కానిస్టేబుల్ పరీక్షలు ఎలా రాయాలో గ్రామ యువతకు మెలకువల నేర్పించారు ఈ కార్యక్రమంలో యనమల రాకేష్, తాత లక్ష్మి, సాయన్న, రామయ్య జ్ఞాపకార్థం విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మారపు శ్రీనివాసరావు, బారసా గ్రామ అధ్యక్షులు ధర్మారపు యాకుబ్, మండల ఆర్ఎంపీ, పీఎంపీ అధ్యక్షులు గొడిశాల నవీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వామి, రమేష్ కురపాటి, లక్ష్మీప్రసన్నకుమార్, ఎనమల ప్రభాకర్, గోపి, వసంత, ప్రమీల, సాలమ్మ ధర్మారపు మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

వార్షిక ఏడాదిపై దృష్టి సారించాలి : డీఈవో రాము

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

వచ్చే విద్యా వార్షిక ఏడాదిపై దృష్టి సారించాలని జిల్లా విద్యాధికారి కె. రాము సూచించారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ, మోడల్ స్కూల్, సెయింట్ థామస్ హై స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్షిక పరీక్షలు నేటితో ముగియడంతో వాటిని మూల్యాంకనం చేసి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి,విద్యార్థులకు ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచే విధంగా కృషి చేయాలని అన్నారు. కస్తూర్బా గాంధీ పాఠశాల వచ్చే విద్యా సంవత్సరానికి కళాశాలలో సైతం ప్రవేశాల కొరకు ఉపాధ్యాయుల దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిఇబి కార్యదర్శి చంద్రబాను, సహాయ కార్యదర్శి రామరాజు, మండల నోడల్ అధికారి ఆజా మోహినుద్దీన్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారి రేణుక, ఎమ్మార్సి సునీత, ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



శివ రామా ఆంజనేయ దేవాలయ చెర్మన్‌గా సత్తయ్య



నవతెలంగాణ-నర్మెట్ట

మచ్చు పహాడ్ గ్రామంలోని శివరామా ఆంజనేయ దేవాలయనికి చెర్మన్‌గా రామిని సత్తయ్య ఏక్రీవంగా ఎన్నికైనట్లు సర్పంచ్ శివరాజ్ తెలిపారు. వైస్ చెర్మన్ భైరగొనిరాజుగౌడ్, కార్యదర్శి రామిని రాజు, కోశాధికారి లింగాల పర్శరాములు, సహాయ కార్యదర్శి రాయరాపు రాజశేఖర్, గొల్లపెల్లి వెంకటరత్నం కమిటి సభ్యులుగా అరిగెల శ్రీరాములు,సభ్యులు కాసుకనుకయ్య, చింతకింది ప్రవీణ్, సురేందర్‌రెడ్డి రాయరాపు సత్తయ్య కొంపెల్లి అంబేద్కర్ చింత కింది రవి పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక రంజాన్

మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ శర్మ



నవతెలంగాణ-పెద్దవంగర

మతసామరస్యానికి ప్రతీకగా పవిత్ర రంజాన్ నిలుస్తుందని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. ఆయన మండల కేంద్రంలోని ముస్లింలకు గురువారం రాత్రి ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు పవిత్రమైందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని మతాలను సమానంగా గౌరవిస్తుందన్నారు. హిందూ, ముస్లింను, క్రైస్తవ పండుగలకు దుస్తులను పంపిణీ చేస్తూ, ప్రత్యేక గుర్తింపునిస్తుందని పేర్కొన్నారు. అన్ని మతాల ప్రజల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు ముందస్తుగా పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్, ఎంపీటీసీల ఫోరం మండల కన్వీనర్ ఏదునూరి శ్రీనివాస్, ఉపసర్పంచ్ రాము, లింగమూర్తి, అనుదీప్, ముస్లిం మత పెద్దలు ఫరీద్, కోఆప్షన్ సభ్యుడు ఎండీ ముజీబ్, ఎండీ రహీం, మైబాషా, అసాన్ అలీ, ఆజీమ్, సలీం, జానీ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్వో లేకపోవడంతో వీఆర్‌ఏలకు ఇన్చార్జి అప్పగింత

నవతెలంగాణ-నెల్లికుదురు



మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలోని ఎమ్మార్వో బదిలీ కావడంతో పిల్లలు ఇబ్బంది పడవద్దు అని ఉద్దేశంతో ఆయా గ్రామాల వీఆర్ఏలకు ఇన్చార్జి బాధ్యతలను గురువారం అప్పగిస్తున్నట్లు తహసిల్దార్ యోగేశ్వర రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఈ తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎంఆర్ఐ యాకూబ్ పాషా బదిలీపై వెళ్లారని ఆస్థానంలో ఎవరు రాకపోవడంతో పిల్లలు సర్టిఫికెట్ల కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆలా ఇబ్బందులపాలు కాకూడదనే ఉద్దేశ్యంతో కుల, నివాస, ఆదాయ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం ఆయా గ్రామాల వీఆర్ఏలకు ఇన్చార్జి బాధ్యతలను అప్పగిస్తున్నమన్నారు. వీరు ఆ గ్రామాల వాస్తవుడిగా ఉన్నప్పుడు మాత్రమే వారిని గుర్తించి సర్టిఫికెట్లకు అర్హులని తెలపాలని అన్నారు. ఈ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, సర్వేయర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రస్తుతానికి విద్యార్థులు చదల కోసం ఎవరి ఇబ్బందులకు కాకూడదని ఉద్దేశంతో వీఆర్ఏలకు బాధ్యతలను అప్పగిస్తున్నామని తెలిపారు.

గ్రామంలోని యువకుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-దంతాలపల్లి

మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామ కారు పోతుల అనీలు,చిల్ల మదు, కోట నరేష్, కోట యాకయ్య ఏరుకొండ సాయి,, ఆధ్వర్యంలో వారి ఆర్థిక సహకారంతో గురువారం రాత్రి ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు పవిత్రమైందన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు ముందస్తుగా పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కారు పోతుల అనిల్, చిల్ల మదు, కోట నరేష్, కోట యాకయ్య, ఏరుకొండ సాయి, ముస్లింల పెద్దలు పాల్గొన్నారు.


ప్రమాదవశాత్తు వరి కోత మిషన్ దగ్ధం

నవతెలంగాణ-లింగాలగణపురం

వరి కోస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్ తెగిపడి వరి కోత మిషన్ దగ్ధమైన సంఘటన గురువారం మండలంలోని చీటూరు గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బలేని అనిల్ రెడ్డి వరి కోత మిషన్ అదే గ్రామానికి చెందిన నోముల సోమయ్య వ్యవసాయ పొలంలో వరికోస్తుండగా విద్యుత్ వైర్లు తెగిపడి మిషన్‌పై పడటంతో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సకాలంలో చేరి మంటలు ఆర్పివేయడంతో ఎలాంటి ప్రాణం నష్టం వాటల్లలేదు. వరి కోత మిషన్ పూర్తిగా దగ్ధం కావడంతో యజమాని తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. స్థానికులు మాట్లాడుతూ వేలాడుతున్న విద్యుత్తు లైన్లకు స్తంభాలు వెయ్యాలని గ్రామస్తులు కోరుతున్నారు.







సంక్షిప్త వార్తలు............

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని రాపల్లికోట గ్రామానికి చెందిన కల్ల మల్లయ్యకు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంజూరైన రూ.27,000 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును గురువారం అందచేశారు. ఈ కార్యక్రమంలో రాపల్లికోట గ్రామ కమిటీ అధ్యక్షులు కల్ల గట్టయ్య, ఉపాధ్యక్షులు బొగ్గుల చంద్రయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొగ్గుల తిరుపతి, కాటవేని రాజయ్య, బట్టి శ్రీను, గుండాల నీలయ్య, జాగరి రాజయ్య, అనుముల రవి, గంట రాజయ్య, కాంగ్రెస్ యూత్ నాయకులు బట్టి చిన్న కత్తరశాల, పర్శవేని రవి తదితరులు పాల్గొన్నారు.

అలాగే మహాదేవపూర్ మండల కేంద్రంలోని సయ్యద్ షఫీక్ కు మంజూరైన రూ.30,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందచేయడం జరిగింది. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, ఎంపిటీసీ ఆకుతోట సుధాకర్, కాంగ్రెస్ నాయకులు వామన్ రావు, కడార్ల నాగరాజు, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండల కేంద్రమైన తాడిచెర్ల, మల్లారం గ్రామాలకు చెందిన వారు ఇటీవల అనారోగ్యంతో ప్రయివేటు ఆసుపత్రిలో చేరి ఖర్చులపాలయ్యారు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎంపిపి చింతలపల్లి మల్హల్ రావు, వైస్ ఎంపిపి బడితల స్వరూప రాజయ్య గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య, సర్పంచ్ లు శనిగరం రమేష్,జనగామ స్వరూప బాపు, ఎంపిటిసి సభ్యులు ఏనుగు నాగరాణి లక్ష్మినారాయణ, అవిర్నేని ప్రకాష్ రావు, పిఎసిఎస్ డైరెక్టర్ సంగెం రమేష్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలం మాధవరావుపల్లి గ్రామానికి చెందిన దూడబోయిన చిన్న లక్ష్మీ అనారోగ్యంతో గతంలో ఆసుపత్రి పాలై సిఎం సహాయ నిధిని ఆశ్రయించగా సహాయ నిధి నుండి వచ్చిన 1,25,000 రూపాయల చెక్ ను ఆమెకు జడ్పీ చైర్మన్ జగదీష్ తన కార్యాలయంలో చెక్కు రూపంలో అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు సిఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సకినాల భవాని,ఎంపిపి గంద్రకోట శ్రీదేవి సుదీర్,మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్,జిల్లా,మండల నాయకులు,ఎంపిటిసిలు,సర్పంచులు పాల్గొన్నారు.

సిఎన్నార్ చేయూత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన అబ్బనవేన ఓదెలు గత కొన్ని రోజులుగా పక్షవాతం వచ్చి బాధ పడుతుండగా గురువారం ఓదేలు సోదరుడు ఐలయ్య ఫిజియోథెరపీ చికిత్స కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూరు జిల్లాలో తీసుకు వెళుతుండగా వారికి వైద్య ఖర్చుల నిమిత్తం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పీఏసిఎస్ చైర్మన్ నారాయణరెడ్డి ఆర్థిక సహాయం అందజేసి చేయూతనిచ్చారు.

ఐకెపి వివోఎల సమ్మె @4వ రోజు

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఐకెపి వివోఎలు చేపట్టిన సమ్మె గురువారం 4వ రోజు కొనసాగింది. సమస్యలు పరిష్కరిం చేంత వరకు సమ్మె కొనసాగిస్తాము వారు తెలిపారు. వీఓఏ యూనియన్ నాయకులు అవినాష్, సజన్, చంద్రశేఖర్, ప్రమీల, జిల్లా విఓలు పాల్గొనడం జరిగింది.

'ఈద్గా' మైదానాల్లో పరిశుభ్రత పనులు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో ముస్లిం సోదరుల పండుగ 'ఈదుల్ ఫితర్' సామూ హిక ప్రార్థనలకు గురువారం "ఈద్గా" మైదానాలు శుభ్రం చేసే పనులు జోరుగా కొనసాగాయి. సదర్ మైమూద్ ఖాన్ ప్రత్యక్ష పర్యవేక్షణలో కొనసాగుతున్న పనులను, ఈద్గా ప్రార్థన ప్రదేశాలను సర్పంచ్ శ్రీపతిబాపు పరిశీలించారు.

మే 1 నుంచి వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు

- జిల్లా యువజన క్రీడా అభివద్ధి అధికారి పివిఆర్ చారి

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లాలో మే 1వ తేదీ నుంచి నెలరోజుల పాటు వేసవి క్రీడా శిక్షణ శిభిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడా అభివృద్ధిశాఖ అధికారి పి వెంకటరమణ చారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.14 ఏళ్ళ లోపు బాల బాలికలకు వివిధ క్రీడల్లో శిక్షణ ఇస్తామన్నారు. శిభిరాల్లో విద్యార్థులకు శిక్షణ ఇవ్వ డానికి జిల్లాలోని ఆసక్తి గల సీనియర్ క్రీడాకారులు, జాతీయస్థాయి క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. శిక్షకులకు రూ.4 వేల గౌరవ వేతనంతో పాటు క్రీడా సామగ్రి అందజేస్తామన్నారు.ఆలాగే శిక్షణ పొందిన బాల బాలికలకు గుర్తింపు పత్రాలు ఇస్తామని, ఆసక్తి గల వారు ఈనెల 20న సాయంత్రం 5 గంటలలోగా జిల్లా యువజన, క్రీడల కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. పూర్తి వివరాలకు 8919274960, 7330326241లో సంప్రదించాలని ఆయన సూచించారు.

జిఎస్ఆర్ పరామర్శ

నవతెలంగాణ-గణపురం

రోడ్డు ప్రమాదంలో మతి చెందిన కమురుద్దీన్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు గురువారం పరామర్శించారు. ఎంజీఎం ఆసుపత్రికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

నవతెలంగాణ -మహాముత్తారం

మహా ముత్తారం మండలంలోని పోలారం గ్రామపంచాయతీలో కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక సర్పంచ్ వేల్పుల సరిత -తిరుపతి గురువారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దృష్టి లోపాన్ని నివారించేందుకు ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ప్రజలు సద్విని యెగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ లింగమల్ల శారదదుర్గయ్య, గ్రామస్థులు, అధికారులు పాల్గొన్నారు.

ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని మసీదు వద్ద గురువారం దాదాపు 360 ముస్లిం మైనార్టీ కుటుంబాలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం సహకార బ్యాంకు చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి-సుజాతమ్మ చీరలు పంపిణీ చేశారు. కెసిఆర్ భారత ప్రధాని కావాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్ర భుత్వం వచ్చిన తర్వాత కేసీఆర్ నేతృత్వంలో అన్ని మతాలను గౌరవిస్తూ, అన్ని పండుగలను ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు. అలాగే షాదీ ముబారక్ పథకంతో పేద ముస్లిం కుటుంబాలు అండగా నిలుస్తున్నారని అన్నారు. ఇవే కాక అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు.

అగ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్‌తో రైతుల సమస్యలకు పరిష్కారం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీవీపీ లలిత శివజ్యోతి



నవతెలంగాణ-గోవిందరావుపేట

అది లీగల్ ఎయిడ్ క్లినిక్ లతో రైతుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ పీవీపీ లలిత శివజ్యోతి అన్నారు. గురువారం మండలంలోని చల్వాయి గ్రామ రైతు సేవ కేంద్రంలో రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల సూచన మేరకు అగ్రి లీగల్ ఎయిట్ క్లినిక్‌ను ప్రారంభించి ఆమె మాట్లాడారు. రైతుల సమస్యలను ఈ క్లినిక్ ద్వారా పరిష్కరిస్తామని చెప్పారు. నిత్యం ఎన్నో సమస్యలతో రైతులు సతమతమవుతున్నారని, వ్యవసాయానికి సంబంధించి ఎన్నో చట్టాలు ఉన్నా వాటిపై అవగాహన ఉండటం లేదన్నారు. మోసం జరిగినప్పుడు సమస్యలు వచ్చినప్పుడు న్యాయ సలహా ఇచ్చేందుకు అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ఉపయోగపడుతుందన్నారు. అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ కోసం పారా లీగల్ వాలంటీర్లను ఏర్పాటు చేస్తామన్నారు. సమస్యను దరఖాస్తు రూపంలో అందజేసి సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లో టీ.మాధవి (కార్యదర్శి కమ్ సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ), ఎన్.శ్రీధర్ (అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చరల్ ఏటూరునాగారం), ఎమ్ జితేందేరరెడ్డి (మండల అగ్రికల్చర్ ఆఫీసర్), సిహెచ్ వేణుగోపాలచారి (ప్రెసిడెంట్ బార్ అసోసియేషన్ ములుగు), మేకల మహేందర్(ప్రధాన కార్యదర్శి బార్ అసోసియేషన్ ములుగు), న్యాయవాదులు ఓ. రాజేందర్,ఎమ్ విజయ్ కుమార్, కే ప్రణయ్ ప్రసాద్. ఎస్. శ్రీనివాస్ రెడ్డి ఎంపీపీ గోవిందరావు పేట్. ఎంపీటీసీలు సిహెచ్. ఉమాదేవి, జి. నాగమణి, ఉపసర్పంచ్ టి. హరి ప్రసాద్ సుమారు 100 మంది రైతులు పాల్గొన్నారు.

జనాభా ఆధారంగా ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ బట్టు మురళీకష్ణ



నవతెలంగాణ - ములుగు

జనాభా ఆధారంగా ఓ-బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ బట్టు మురళి కృష్ణ డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశం గురువారం నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ సంఘం యూత్ ప్రెసిడెంట్‌గా శ్రీకాంత్ ను నియమించడం జరిగిందని అన్నారు. ఐక్యంగా ఉండి కుల గణన కోసం పోరాడాలని అన్నారు. జనాభా ఆధారంగా ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ ఓబిసి జనాభా లెక్కలను కేంద్రం తేల్చాలని అన్నారు. కులఘనన చేయాలన్న కాంగ్రెస్ పార్టీ విధానాన్ని మరోసారి పునరుద్ఘాటించడం హర్షణీయం అన్నారు. పార్లమెంటులో బీసి బిల్లు పెట్టి చట్ట సభలలో బిసిలకు 50 శాతం రిజవేషన్లు కల్పించాలని, పంచాయతీరాజ్ సంస్థలో బిసి రిజర్వేషన్లను 34 శాతం నుండి 52 శాతంకు పెంచాలని,ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలన్నారు. బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని అన్నారు. అసెంబ్లీ-పార్లమెంట్ సీట్లను 100 శాతం పెంచాలన్నారు. పెంచిన సీట్లను ఇంతవరకు అసెంబ్లీ-పార్లమెంట్ గడప తొక్కని బిసిలకు నామినేటెడ్ పద్ధతి మీద ఆంగ్లో-ఇండియన్లకు ఇచ్చిన మాదిరిగా నామినేట్ చేయాలని అన్నారు. కేంద్రంలో బిసి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, బిసి ల అభివద్ధికి విద్యా అభివద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలన్నారు. ప్రత్యకంగా కేంద్ర స్థాయిలో స్కాలర్ షిప్‌లు, ఫీజుల రియంబర్స్ మెంట్, ఉపాధి రంగంలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డిపల్లి రఘుపతి, జిల్లా జాతీయ సంక్షేమ సంఘం నాయకులు మంచర్ల నాగేశ్వరరావు, జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్, బీసీ నాయకులు రఘు, శ్రీహరి,శంకర్, రవి గౌడ్, బట్ట నరేష్, శ్రీహరి,అహ్మద్ పాషా, మహిళా నాయకురాలు విజయ, సరస్వతి, రాధిక,తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలు





నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలకేంద్రంలో రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గురువారం బీఆర్ఎస్ మంథని నియో జకవర్గ ఇన్‌చార్జ్, పెద్దపల్లి జిల్లా చైర్మన్ పుట్ట మధూకర్, భూపాలపల్లి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్ ఆదేశాల మేరకు మండలశాఖ అధ్యక్షులు కల్వ చర్ల రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ మందాల రాజిరెడ్డి, పీఏసిఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్, వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీపతి సురేష్, కాళే శ్వరం దేవస్థానం డైరెక్టర్ మెండా వెంకటస్వామీ, మహిళ అధ్యక్షురాలు, లింగమల్ల రమాదేవి, మండల యూత్ అధ్యక్షుడు జాటోత్ జైపాల్ నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు లక్ష్మయ్య, బీసీ సెల్ అధ్యక్షులు చీకట్ల లింగయ్య, సోషల్ మీడియా ఇంచార్జి కొర్రల్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి మేడిపల్లి సతీష్, పిఏసిఎస్ డైరెక్టర్లు లింగమల్ల రజయ్య తదితరులు పాల్గొన్నారు.

కాటారం : కాటారం మండల కేంద్రంలోని గారెపెల్లి ప్రధాన కూడలిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తోట జనార్ధన్ ఆధ్వర్యంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. సబ్ డివిజన్ యూత్ అధ్యక్షుడు ఉప సర్పంచ్ నాయనీ శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షులు రామిల్ల కిరణ్,మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సడవలి, మార్కెట్ డైరెక్టర్ కొండగొర్ల వెంకటస్వామి, సోషల్ మీడియా ఇంచార్జి వంగల రాజేంద్ర చారి, ఎస్సీ సెల్ నియోజక వర్గ అధ్యక్షుడు పంతకాని సడవలి, శ్రీలక్ష్మి, ఉప్పు సంతోష్, నరివెద్ది శ్రీనివాస్, దుర్గం రాజేష్ బొడ్డు రాజ బాపు, రజ్మహ్మద్ , తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మండల కేంద్రంలో బీఆర్ఎస్ మంథని నియోజక వర్గ ఇంచార్జి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, భూపాలపల్లి జెడ్పీచైర్‌పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్ ఆదేశాల మేరకు పార్టీ మండల అధ్యక్షులు, కాలేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో గురువారం మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ బి రాణి బాయి రామరావు, సర్పంచ్ శ్రీపతి బాపు, పిఏసిఎస్ చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డి, నియోజక వర్గం మహిళ అధ్యక్షురాలు కేదారి గీత, మండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య, మహిళ అధ్యక్షురాలు ఓడెటి స్వప్న, నియోజక వర్గం సీనియర్ నాయకులు అన్కరి ప్రకాష్ కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ లు కలికొట దేవేందర్, కుంభం పద్మ జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లీ మహేష్, మండల యూత్ అధ్యక్షులు అలిం ఖాన్, ఎస్ సి సెల్ అధ్యక్షులు వెమునురి జక్కయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు కరెంగుల బాపు రావు, పట్టణ అధ్యక్షులు కురతోట రాకేష్, పట్టణ అధ్యక్షురాలు చిలుక సునీత, మందరగిరి దేవస్థానం చైర్మన్ శ్రీనివాస్ రావు, మాజీ కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ పోత వెంకటస్వామి, సూరారం ఉప సర్పంచ్ రమేష్ రెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షులు రేవెల్లీ రాజశేఖర్, పాల్గొన్నారు.

మలహర్‌రావు : మండల కేంద్రమైన తాడిచెర్లలో గురువారం మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదినం పురస్కరించుకుని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు,ఎంపిటిసి సభ్యులు రావుల కల్పన మొగిలి,మండల అధికార ప్రతినిధి, కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ బండి రాజయ్య మండల ప్రధాన కార్యదర్శి భుడిద మల్లేష్ ,మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవర్నెని రాజేశ్వర్ రావు, డైరెక్టర్ మల్కా రాజేశ్వర్ రావు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రశ్నించేది ఎవరు?

- నేడు మండల సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-గోవిందరావుపేట

నేటి మండల సర్వసభ్య సమావేశంలో ప్రజా సమస్యలపై ప్రశ్నించేది ఎవరు ? అనే విషయం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ ఉత్కంఠ పెరుగుతున్న నేపథ్యంలో ఆయా రాజకీయ పార్టీలు ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలపై ఏమాత్రం మాట్లాడతారో ఈ సమావేశం సాక్షిగా ప్రజానీకం ఎదురుచూస్తున్నారు.

ప్రధానంగా మండలంలో ఎండాకాలం త్రాగునీటి సమస్య ప్రధాన చర్చా నియాఅంశం కానుంది. మిషన్ భగీరథ త్రాగునీటిపై ఎలా మాట్లాడతారు అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ త్రాగునీరు అందుతుందా లేదా ఇప్పటికీ ఇంకా కొన్ని ప్రాంతాల్లో మిషన్ భగీరథ పైప్ లైన్ల నిర్మాణం పూర్తి కాలేదు. కొన్ని ప్రాంతాల్లో ఇంకా మురికి నీరు వస్తానే ఉంది. దీనిపై ఎంపీటీసీలు సర్పంచులు ఎలా మాట్లా డతారో వేచి చూడనున్నారు. ఈ మధ్యకాలంలో అనేక గ్రామాల్లో సిసి రోడ్ల నాణ్యత లోపంతో పగుళ్ల పట్టి ఉన్నాయి. మరికొన్ని చోట్ల అవసరంలేని ప్రాంతాలలో కూడా సిసి రోడ్లు వేసుకోవడం జరిగింది దీనిపై ఎలా స్పందిస్తారు ప్రజలు వేచి చూడనున్నారు. నీటిపారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం కాలువల లీకేజీలు లక్నవరం గుండ్ల వాగు ప్రాజెక్టుల పరిస్థితి ప్రధాన కాలువలపై ఎవరు మాట్లాడతారు అన్న అంశంగా సమావేశం జరగ నుంది. అసలు సమావేశానికి ప్రజా ప్రతినిధులు పూర్తి స్థాయిలో హాజరవుతారా కారా గతంలో కొన్ని పర్యా యాలు కోరం లేక మండల సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. నిరుపేదలకు ఇండ్లు ఎన్నో స్థలాలు డబల్ బెడ్ రూమ్ గృహాలు తదితర అంశాలపై ఏ ప్రజా ప్రతినిధి తమ గొంతు విప్పుతాడునని పేద ప్రజానీకం ఎదురుచూ డనున్నారు. అకాల వర్షాలతో పంట నష్టం సంభవించిన జరిగిన సర్వే తదితర అంశాలపై ప్రజా ప్రతినిధులు ఏం మాట్లాడితారోనని మండల రైతాంగం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. తాజాగా మండల సభలో బీఆర్ఎస్‌కు ఐదుగురు, కాంగ్రెస్‌కు నలుగురు ఎంపీటీసీలు ఉండగా ఎవరు ప్రజా సమస్యలను ప్రశ్నిస్తారో అన్న ఆసక్తి నెలకొంది. అధికార పార్టీ తమకతోకలను మండల సర్వ సభ్య సమావేశం సాక్షిగా కాంగ్రెస్ ఎంపీటీసీలు సర్పం చులు ప్రశ్నించనున్నారా ! లేరా అని ఆ పార్టీ వర్గాలు ఇప్పటికే చర్చించుకుంటున్నాయి. ఇప్పటికే పగుళ్ల పట్టిన సీసీ నిర్మాణాలపై ప్రశ్నిస్తారా ? లేదా గతంలో నిర్మించిన సీసీ నిర్మాణాలు ఇప్పటికే పగుళ్ల పట్టిపోగా వాటిపై ఏం మాట్లాడతారోనని జనం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈసారి సమావేశం ఉత్కంఠంగానే జరిగే అవకాశాలు ఉన్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా నేడు మండల పరిషత్ కార్యాలయంలో జరిగే మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరుగుతుందా ? వాడీవేడీగా జరుగుతుందా వేచ చూడాలి.



రంజాన్ పవిత్ర పండుగ : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ - ములుగు

వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని తయ్యబా మసీదులో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య , గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్ తో కలసి గురువారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా కలెక్టర్ రంజాన్ ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. అల్లా ఆశీస్సులతో అందరూ బాగుండాలని ప్రార్థించారు. రంజాన్ మాసం ఉపవాసాలు చాలా నిష్టతో పవిత్రంగా చేస్తారని రంజాన్ పండుగ నాకెంతో ఇష్టమైన చాలా గొప్ప పండుగని జిల్లా కలెక్టర్ అన్నారు నా చిన్నతనంలో నాకు ముస్లిం స్నేహితులు ఉండేవారు ఒక మిత్రుడు వారి ఇంటిలో రంజాన్ పండుగ వేళ ఆహ్వానించే వాడిని హలీం నాకు ఎంతో ఇష్టమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.రంజాన్ పండుగ చాలా గొప్ప పండుగని పండుగ రోజు ప్రభుత్వం తరపున అన్ని విధాలా ఏర్పాటు చేస్తామని వారు హామీ ఇచ్చారు.అనంతరం జిల్లా కలెక్టర్ కి ముస్లిం మత గురువులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జల్లా వ్యవసాయ శాఖ అధికారి గౌస్ హైదర్, మత గురువులు మౌలానా సరఫరాజ్ అలం, కమిటీ మెంబర్లు సయ్యద్ మాశుఖ్, సాదిక్, నిజాముద్దీన్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



కూలీలకు మౌలిక వసతులు కల్పించాలి

- డిఆర్డీఓ పురుషోత్తం

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఉపాది కూలీలకు పని ప్రదేశాల్లో మౌలిక వసతులైన మంచినీరు, ప్రథమ చికిత్స, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందించాలని భూపాలపల్లి డిఆర్డీఓ పురుషోత్తం ఉపాది,పంచాయతీ అధికారులను ఆదేశించారు.గురువారం మండలంలోని రుద్రారం గ్రామంలో జరుగుతున్న ఉపాది హామీ పనులు పరిశీలించారు. కూలీలకు రోజు ఎంత వస్తుంది, కొలతలు ప్రకారం పనులు చేయాలని, పెండింగ్ వేతనాలు, వసతులపై అరా తీశారు.అనంతరం గ్రామంలోని నర్సరీ, బహత్ పల్లె ప్రకతి వనం, తెలంగాణ క్రీడా ప్రాంగణం పరిశీలించారు.కూలీల సమస్యలను తెలుసుకొని తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ హరీష్, టి ఏ, పంచాయతీ కార్యదర్శి చరణ్,ఎఫ్ ఎ, వన సేవక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ఎస్పీ కార్యాలయంలో నేర సమీక్ష సమావేశం

నవతెలంగాణ - ములుగు

నెలవారి నేర సమీక్ష సమావేశంలో భాగంగా ఎస్పీ కార్యాలయంలో గురువారం జిల్లా ఎస్పీ గౌస్ ఆలం సమీక్షా సమావేశం నిర్వహణ,కీలక అంశాలను జిల్లాలోని పోలీస్ అధికారులతో సమీక్షించారు. వాడి వేడిగా జరిగిన ఈ సమావేశంలో ఎస్పీ కీలక సూచనలు నిర్ణయాలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా అధికారులు తీసుకోవాల్సిన చర్యలు, రోడ్డు భద్రతా చర్యలు, రహదారి ప్రయాణ నియమాలు ఇట్టి అంశాలపై అధికారులు తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. రోడ్డు భద్రతా చర్యలు ప్రజలు పాటించవలసిన నియమాలు ఎన్డిపిఎస్ (నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ పదార్థాలలో అక్రమ రవాణా నిరోధక చట్టం) గంజాయి వంటి కేసులలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన నియమాల గురించి చర్చించారు. పర్యవేక్షణ అధికారి స్థాయి వ్యక్తులు కింది సిబ్బందిని ఎఫ్ఐఆర్ చార్జ్ షీట్ వంటి అంశాలలో వారికి అవగాహన కల్పించారు. అండర్ ట్రయల్ లాంగ్ పెండింగ్ కేసులలో త్వరగా విచారణ పూర్తి చేయడం,కోర్టు డ్యూటీ అధికారులు నేర నిరూపణ అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవడం,పోలీస్ స్టేషన్ రైటర్స్ చార్జిషీట్ నమోదు చేయడంలో రూల్స్ పాటించడం, తదితర అంశాలపై చర్చించారు. నూతన పోలీస్ స్టేషన్‌ల నిర్మాణం నిర్వహణ వంటి అంశాలను చర్చించారు.ఈ కార్యక్రమంలో ఓఎస్డి అశోక్ కుమార్, ఏఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అదనపు ఎస్పీ ఏఆర్ సదానందం, సిఐ ములుగు రంజిత్ కుమార్, సిఐ పస్రా శంకర్, సిఐ ఏటూరునాగారం రాజు, సిఐ వెంకటాపురం శివప్రసాద్, సిఐ స్పెషల్ బ్రాంచ్ శ్రీనివాస్, ఎస్సైములుగు పవన్ కుమార్, ఎస్సై వెంకటాపూర్ తాజుద్దీన్,ఎస్సై పస్రా కర్ణాకర్ రావు, ఎస్ఐ తాడ్వాయి వెంకటేశ్వర్లు, ఎస్ఐ ఎటుర్నాగారం రమేష్, ఎస్సై వెంకటాపురం తిరుపతి రావు, ఎస్సై పేరూరు హరీష్, ఎస్సై కన్నాయిగూడెం సురేష్ పాల్గొన్నారు.



సీఈఐఆర్ అప్లికేషన్‌పై అవగాహన ఉండాలి

సిఈఐఆర్ నూతన అప్లికేషన్ ద్వారా పోగొట్టుకున్న, దొంగలించబడిన మొబైల్ ఫోనును తిరిగి పొందు దరఖాస్తులపై జిల్లా ఎస్పీ గౌస్ ఆలం గురువారం జిల్లా అధికారులకు అవగాహన కల్పించారు. పడిపోయిన, దొంగలించబడిన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సిఈఐఆర్ వెబ్ సైట్‌లో సంబంధిత వివరాలను నమోదు చేస్తే తిరిగి మొబైల్ సమాచారం కనుక్కునే ఆస్కారం ఉందని పేర్కొన్నారు. ఏఎస్పీ ఏటూరునాగారం సిరిశెట్టి సంకీర్త్, సిఐ శివప్రసాద్,ఎస్బి సిఐ శ్రీనివాస్,ఎస్ఐ పేరూరు హరీష్, ఐటీ కోర్ టీం రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

జూనియర్ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రెగ్యులరైజ్ చేయాలని మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు గురువారం ఎంపిడిఓల జిల్లా అధ్యక్షుడు పెద్ది ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 2018లో నోటిఫికేషన్ ఇచ్చి, దానికి కనీస అర్హత డిగ్రీ ఉండాలని సివిల్స్ సర్వీసెస్ స్థాయిలో నెగిటివ్ మార్కింగ్ తో పరీక్ష నిర్వహించారన్నారు. ఉద్యోగానికి లేని మూడు సంవత్సరాల పురబిషన్ పీరియడ్ నిర్ణయించారని, ఆ మూడు సంవత్సరాల ప్రొబిషన్ పీరియడ్ గత సంవత్సరం 2022 ఏప్రిల్ 11న ముగిసిందనిబ అన్నారు. సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా జూనియర్ పంచాయతీ సెక్రెటరీ ఉద్యోగం ప్రొహిబిషన్ కాలాన్ని మరొక సంవత్సరం పొడిగిస్తున్నట్టు ప్రకటించడంతో ప్రొబిషన్ పీరియడ్ నాలుగు సంవత్సరాలకు పెరిగిందన్నారు. నాలుగు సంవత్సరాల ప్రొహిబిషన్ పీరియడ్ ఈ నెల ఏప్రిల్ 11న ముగిసినా ఉద్యోగాలు రెగ్యులరైజేషన్ చేస్తామన్నట్టు ఆదేశాలు రాలేదన్నారు. రాష్ట్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా పనిచేస్తున్న 9500 కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందన్నారు. ఈ 15 రోజుల గడువు ముగిసిన వెంటనే సమ్మెకైన సిద్ధంగా ఉంటామని అన్నారు.